Pubilshed from Ananthapuramu
PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 Vol.No : 03 | సంచిక : 125 Issue No :125 | శనివారం Saturday | జనవరి 03, 2026 03 JANUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

### ఏపీ, తెలంగాణ మధ్య నీటీ పంచాయితీల కోసం

# ప్రత్యేక కమిటీ

- సీడబ్ల్యూసీ ఛైర్మన్ నేతృత్వంలో పనిచేయనున్న నిపుణుల బృందం
- గతేడాది జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో దీనిపై నిర్ణయం
- కృష్ణాజల వివాదాల ట్రైబ్యునల్-2 గడువును పొడిగించిన కేంద్రం
- పెండింగ్ ప్రాజెక్టులు, నీటి పంపిణీపై కమిటీ సమగ్ర అధ్యయనం

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య దశాబ్దకాలంగా కొనసాగుతున్న కృష్ణా గోదావరి నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఓ ఉన్నతస్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తూ కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) ఛైర్మన్ ఈ కమిటీకి అధ్యక్షత వహిస్తారు. కృష్ణా గోదావరి నదీ యాజమాన్య బోర్డుల (కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ) ఛైర్మన్లు, జాతీయ జల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) చీఫ్ ఇంజినీర్‌తో పాటు ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖల ఉన్నతాధికారులు ఇందులో సభ్యులుగా ఉంటారు.

2 లో





### నేడు కొండగట్టుకు డిప్యూటీ సీఎం పవన్

# కళ్యాణ్

#### టిటిడి నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం తెలంగాణ రాష్ట్రంలోని కొండ గట్టు ఆంజనేయ స్వామి క్షేత్రానికి కళ్యాణ్ వెళ్లనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ నిధులు మంజూరు చేసింది. టీటీడీ నుంచి రూ.35.19 కోట్ల నిధులతో సత్రం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలు చేయనున్నారు.

- మిగతా 2లో..

### వైద్య విద్యార్థుల్లో ఆత్మహత్యల నియంత్రణకు

# ప్రత్యేక శిక్షణ

#### క్యూపీఆర్ ఇండియా సంస్థతో ఎన్టీఆర్ ఆరోగ్య వర్శిటీ ఒప్పందం


- దేశంలోనే తొలిసారి ఏపీలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడిలి

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ : వైద్య విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి, ఆత్మహత్యలను తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం కీలక చర్యలకు ఉపక్రమించింది. అమెరికాకు చెందిన "క్వశ్చన్, పర్స్యూవేడ్ రిఫర్ ఇన్స్టిట్యూట్ ఇండియా (క్యూపీఆర్ ఐ) సంస్థతో డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం శుక్రవారం ఒప్పందాన్ని చేసుకుంది. దీని ప్రకారం.. ఎంబీబీఎస్ లో ప్రథమ సంవత్సరం (2025-26)లో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో చేరిన విద్యార్థుల్లో మానసిక వికాసం పెంపొందింపచేసేందుకు, ఒత్తిడిని పారదోలేందుకు, ఆత్మహత్య ఆలోచనల నుంచి బయటపడేలా కళాశాలల వారీగా ఎంపికచేసిన తేదీల్లో శిక్షణ ఇవ్వనున్నారు.



వైద్య విద్యార్థుల విషయంలో ఒప్పందం జరగడం దేశంలోనే తొలిసారి అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉంటుందోనని వివిధ అధ్యయనాల్లో తేలినట్లు చెప్పారు. అందుకు అనుగుణంగానే ప్రథమ సంవత్సరం విద్యార్థుల్లో మానసిక వికాసం కోసం చర్యలు చేపట్టామని తెలిపారు.

- మిగతా 2లో..



### ఆర్వోబి పనులపై

# అపోహలు వద్దు

- సకాలంలో పూర్తి చేయించే బాధ్యత నాది
- కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి, గుంటూరు :

శంకర్ విలాస్ ఆర్ఓబీ పనులను సకాలంలో పూర్తి చేస్తామని, ఎవరు కూడా అపోహలకు గురి కావద్దని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఆర్ఓబీ పనులపై ఎవరూ అపోహలకు గురి కావద్దని అన్నారు. సకాలంలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి అవుతుందని స్పష్టం చేశారు.శుక్రవారం గుంటూరు జిల్లాలో పెమ్మసాని పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. శంకర్ విలాస్ ఆర్ఓబీని చెప్పిన సమయానికే పూర్తి చేస్తామని క్లారిటీ ఇచ్చారు. 2027 జూలైలోపే ఈ ఆర్ఓబీని ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు.

2 - పేజీలో..

### చంద్రబాబు, లోకేష్‌ల

# ఆచూకీ తెలపండి

#### తమ విదేశీ పర్యటలపై తండ్రీకొడుకుల గోప్యత

- వీరి ఆచూకీపై ప్రజలు, సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చ
- ప్రభుత్వ అనుకూల ఎల్లో మీడియాకు రాని స్పష్టత
- సీఎస్, డీజీపీలే ప్రజలకు సమాచారం చెప్పాలి
- అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ.2.93 లక్షల కోట్ల అప్పు
- అయినా ప్రజలకిచ్చిన ఒక్క హామీని నెరవేర్చని బాబు ప్రభుత్వం
- తెచ్చిన అప్పంతా దోచుకుంటున్న సీఎం చంద్రబాబు
- తన బినామీల ద్వారా విదేశాలకు తరలింపు
- కార్యకర్తల నూతన సంవత్సర అభినందనలకు అందని చంద్రబాబు
- బాబు, లోకేష్‌ల కోసం వెదుకుతున్న టీడీపీ కార్యకర్తలు
- బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి రహస్య పర్యటనలేంటి?
- ప్రతి 3 నెలలకు చంద్రబాబు, 2 నెలలకు లోకేష్ విదేశీ పర్యటనలు
- ప్రత్యేక విమానాల్లో విదేశీయాత్రలు
- దోచుకున్నది దాచుకోవడానికే రహస్య పర్యటనలా?
- వైసీపీ అధికార ప్రతినిధి కారుమూరి వెంకటరెడ్డి

2 లో..




ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : రాష్ట్రంలో నాలుగు రోజులుగా సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్ ల ఆచూకీ లేకుండా పోవడంతో, సోషల్ మీడియా లోనూ ప్రజల్లో వీరి ఆచూకిపై విస్తృతంగా చర్చ జరుగు తోంది వైయస్సార్సీపీ అధికార ప్రతినిధి కారుమూరి వెంకటరెడ్డి నాష్టీకరించారు. తాడేపల్లి వైయస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... తమ విదేశీ పర్యటలపై తండ్రీకొడుకుల ఎందుకు గోప్యత పాటిస్తున్నారని నిలదీసిన ఆయన... సీఎస్, డీజీపీలే ప్రజలకు సమాచారం చెప్పాలని డిమాండ్ చేశారు.

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి పాలన
- అధికారంలోకి రాగానే చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశాం
- పాస్ బుక్ లపై రాజముద్రతో రైతులకు ఎంతో మేలు
- జగన్ ప్రచార యావతో రైతులు, భూ యజమానులు ఇబ్బందుల పాలు
- జగన్ అంటేనే కుంభకోణాలు
- రెవెన్యూ సమస్యలకు తక్షణ పరిష్కారాలే లక్ష్యం : మంత్రి సవిత
- నాగినాయన చెరువులో నూతన పాస్ బుక్ లు పంపిణీ చేసిన మంత్రి సవిత

### 'రాజముద్ర'తో రైతుల హక్కుల

# పరిరక్షణ

ప్రజాభూమి ప్రతినిధి,శ్రీసత్యసాయి : పట్టాదారు పాస్ బుక్ లపై రాజముద్ర వేసి రైతుల హక్కులు పరిరక్షించామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే జగన్ తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేశామన్నారు.ప్రచార యావతో పాస్ బుక్ లపైనా, సర్వే రాళ్లపైనా జగన్ రెడ్డి తన బొమ్మను వేసుకుని రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. కుంభకోణాలంటేనే జగన్ అని తీవ్రంగా మండిపడ్డారు. సోమందేపల్లి మండలం నాగినాయన చెరువు గ్రామంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు భూమి పట్టాదారు.

2 - పేజీలో..





### ఏడాదిలో మచిలీపట్నం

# పోర్టు పూర్తి

- పోర్టు కనెక్టివిటీ కోసం రోడ్ల నిర్మాణం చేయాలి
- ఎంపి బాలశౌరితో కలసి పర్యటించిన మంత్రి కొల్లు

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం :

మచిలీపట్నం పోర్టు ఒక సంవత్సరంలో పూర్తి అవుతుందని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. పోర్టు కనెక్టివిటీ కోసం రోడ్ల నిర్మాణం చేయాల్సి ఉందని పేర్కొన్నారు. శుక్రవారం కృష్ణా జిల్లాలో మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించారు. పలు కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడారు. దాదాపు రూ.400 కోట్లతో పోర్టు కనెక్టివిటీ రోడ్డుకు శ్రీకారం చుట్టాలని అనుకుంటున్నామని తెలిపారు మంత్రి కొల్లు రవీంద్ర. పోర్టు కనెక్టివిటీ రోడ్డుకు ఎక్కడ ఫ్లైఓవర్, అండర్ పాసులు ఉండాలో అధికారులు ప్రణాళికలు వేస్తున్నారని చెప్పుకొచ్చారు.

2 పేజీలో..

మచిలీపట్నం, విజయవాడ జాతీయ రహదారిని 6 లైన్లుగా విస్తరించాలని తమ ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. ఇందు కోసం రూ. 2 వేల కోట్లు ఖర్చవు తాయని వివరించారు. అవుటర్ రింగ్ రోడ్డుకు ప్రతిపాదన చేశామని తెలిపారు.

### వల్లభనేని వంశీకి

# ఏపీ హైకోర్టులో ఊరట

ప్రజాభూమిప్రతినిధి, అమరావతి : వైసీపీ కీలక నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. నూతక్కి సునీల్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో వంశీ పై బెజవాడ మాచవరం పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని వంశీ దాఖలు చేసిన పిటిషన్ పై ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. వంశీని అరెస్టు చేయవద్దని కోర్టు మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ వెకేషన్ బెంచ్ చేపడుతుందని వాయిదా వేసింది.



# ప్రజాభూమి

శనివారం, జనవరి 03, 2026 2


## సంపాదకీయం

### విప్లవాత్మక నిర్ణయాలకు

# ఇదే సమయం !

క్యాలెండర్లు మారుతూ ఉంటాయి. అయితే ప్రజల జీవితాలు ఏ మేరకు మారాయి.. ఎంతమేరకు మనం చేసిన పాలన ప్రజల ఇతోధిక అభివృద్ధికి దోహదపడిందో అన్నది పాలకులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఏటేటా ప్రజల జీవనం చిద్రం అవుతున్నా, సరైన నిర్ణయాలు తీసుకోక పోవడం వల్ల దేశం నానాటికీ దిగజారి పోతోంది. అన్ని రంగాలు కుదేలవుతున్నాయి. ప్రధానంగా విద్య,వైద్యరంగాల్లో పెనుమార్పులు ఏవీ కానరావడం లేదు. ఇదంతా కేవలం పాలకలు లోపభూయిష్ట నిర్ణయాల కారణంగానే చూడాలి. ప్రభుత్వాలు వస్తున్న ఆదయాలను అభివృద్ధి వైపు కాకుండా ఓటు బ్యాంక్‌కు ఉయోగపడే పథకాలకు మళ్లించడం వల్ల అప్పుల్లో కూరుకు పోతున్నాం. దేశం యావత్తూ ఇదే పరిస్థితి ఉంది. సంక్షేమం పేరుతో చేస్తున్న విన్యా సాల కారణంగా పురోగమనం తగ్గింది. కనీసం రోడ్లు వేయలేని దురవస్థలు చూస్తు న్నాం.తెలుగు రాష్ట్రాల్లోనూ పరిస్థితులు ఆందోళనకరంగానే ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటుకానీ, ఉపాధి కల్పన కానీ ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగాలేవు. దీంతో ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం పెరగడం లేదు. మరోవైపు పరిశ్రమల పేరు చెప్పి, కార్పొరేట్లకు భూ సంతర్పణ కొనసాగు తోంది. గిట్టుబాటు ధరలు లేక రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రభుత్వ వైద్య రంగాన్ని కార్పొరేట్లకు అప్పచెప్పడానికి పాలకులు పరుగులు తీస్తున్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించే కుట్రలు ఆగలేదు. 2025లో జరిగిని తీరును చూస్తూ 2026లో ఏదో అద్భుతం జరుగుతుందని అనుకోవడానికి లేదు. నూతన సంవత్సరం 2026లోకి అడుగుపెట్టాం. గత కాలపు అనుభవాలు పాఠాలుగా మార్చుకోవడానికి, గుణపాఠాలు నేర్చుకుని ముందుకు అడుగు వేయడానికి ఇది సరైన సమయం! 2025వ సంవత్సరం మన ముందుంచిన కఠోర వాస్తవాలు నూతన సంవత్సరానికి స్పష్టమైన హెచ్చరికగా నిలుస్తున్నాయి. అసమానతలు ప్రమాదకర స్థాయికి చేరడం, నిరుద్యోగం తీవ్రమవ్వడం, కార్పొరేట్ దురాశలతో ప్రజల జీవనాధారాలు కుదేలవడం, పాలకుల రాజకీయాలు కార్పొరేట్ల లాభాల ఆశలతో జత కలవడం ఇవన్నీ గత ఏడాది సాధారణ ప్రజల జీవితాన్ని నేరుగా ప్రభావితం చేసిన అంశాలు. దేశ సంపదలో నలభై శాతం కేవలం ఒక్క శాతం మంది వద్ద కేంద్రీకృత మవ్వడం, మరోవైపు కోట్లాది మంది కూడు,గూడు,గుడ్డ,విద్య-వైద్యం వంటి మౌలిక అవసరాలు కూడా తీరని దుస్థితి నెలకొంది. ఈ సమస్యలను పరిష్కరిం చాల్సిన పాలకులు దానికి భిన్నంగా తమ పాలన సాగిస్తున్నారు. విద్య, ఉపాధి రంగాలు అత్యంత దయనీయ స్థితికి చేరాయి. ఇప్పటివరకు అంతో, ఇంతో విశ్వాసం పొందిన న్యాయ వ్యవస్థ గత కాలపు ఖ్యాతి మసకబారుతుండటం ఆందోళనకర పరిణామం. నూతన విద్యావిధానం పేరుతో మూతబడిన బడులు మళ్లీ తెరుచుకోవాలని, చరిత్ర, విజ్ఞానశాస్త్రాలను పెంపొందించాలని, విద్యారంగం శాస్త్రీయ భావనలతో కొత్త పుంతలు తొక్కాలని, వేయి ఆలోచనలు వికసించి భావి తరాల ప్రగతికి బాటలు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజల జీవనోపాధికి గ్యారంటీ ఇచ్చే ఉద్యోగ, ఉపాధి రంగాలు కొత్త సంవత్సరంలోనైనా పూర్తిస్థాయిలో విరాజిల్లాలన్నది ప్రజల ఆకాంక్ష! గణాంకాల మాయాజాలం కాకుండా, తమ గౌరవాన్ని కాపాడే నిజమైన అభివృద్ధి జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆర్థిక సంస్కరణలతో ఇప్పటికే అరకొరగా మారిన కార్మిక హక్కులను లేబర్‌కోడ్‌లతో పూర్తిగా దిగమింగడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఎపి రాజధాని అమరావతి నగర నిర్మాణం ఇంకా భూమి చుట్టే తిరుగోతంది. రెండేళ్లు కావస్తున్నా ఉన్న భూమితో సరిపెట్టుకోకుండా రియల్ వ్యాపారం వైపు చంద్రబాబు పరుగులు తీస్తున్నారు. వెనుకబడిన ప్రాంతాలకు నిధులు, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం వంటివి జవాబులేని ప్రశ్నలుగానే మిగిలాయి. ఈ వైఫల్యాలను ప్రశ్నించి, ప్రజలకు న్యాయం కోసం గళమిప్పే శక్తుల గొంతు నొక్కడానికి ప్రభుత్వం బరితెగించడం చూస్తున్నాం. ఇకపోతే దేశంలో దళితులు, ఆదివాసులు, మహిళలు ఎదుర్కొంటున్న దాడులకు ముగింపు పలికి, సమానత్వం నిజంగా అమలుకావాలన్నది ప్రజల ఆకాంక్ష. జల్, జంగల్, జమీన్‌పై కార్పొరేట్ ఆక్రమణలు ఆగాలి. అటవీ భూముల రక్షణ, గిరిజనుల హక్కుల పరిరక్షణ జరగాలి. పట్టణాల్లో కాలుష్యం, కొండల విధ్వంసం, ప్రక తి వనరుల దోపిడీ వంటివి కేవలం పర్యావరణ సమస్యలు కావు. ఇవి జీవన, సామాజిక న్యాయ సమస్యలు. సామాన్యులను పట్టం కట్టే పర్యావరణ న్యాయంవైపు దేశం మళ్లాల్సింది. దేశ ఎన్నికల పక్రియ నూతన ఏడాదిలోనైనా నిజమైన, నిష్పక్షపాతపు ప్రజాస్వామ్యంగా మార్చాలి. దొంగ ఓట్లను, చోరబాటుదారుల ఓట్లను తొలగిం చాల్సిందే. అలాగే ఉచిత పథకాలను తగ్గించి, అభివృద్ధికి నిధులు వెచ్చించాలి. అదేపనిగా లెక్కుకు మించి పెన్షన్లు, తెల్ల రేషన్ కార్డులను తొలగించాలి. కొత్త సంవత్సరం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఆశావహ మలుపు తీసుకునేలా కార్యాక్రమాలను విస్తరించాలి. కేవలం పేదలకు మాత్రమే నేరుగా పథకాలు అందించాలి. దుబారా పథకాలను తగ్గించాలి. అప్పడే దేశం బాబుపడగలదు.

### ఏడాదిలో మచిలీపట్నం

# పోర్టు పూర్తి

విజయవాడ నుంచి గోశాల వరకు రోడ్డు విస్తరణ చేయాలని ఆలోచన చేస్తున్నామని చెప్పుకొచ్చారు మంత్రి కొల్లు రవీంద్ర. పెడన, గుడివాడ ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో హైవేకు సంబంధించి కొన్ని ప్రతిపాదనలు చెప్పారని ప్రస్తావించారు. కత్తిపూడి, ఒంగోలు జాతీయ రహదారి 350 కిలోమీటర్లు ఉంటుందని వెల్లడించారు. ఈ రహదారికి తీర ప్రాంత గ్రామాలు తాళ్లపాలెం, గిలకలదిండి, కోడూరు ప్రాంతాలను కలపాలని ఎమ్మెల్యేలు చెప్పారని అన్నారు. తీర ప్రాంతాలను కలుపుతూ హైవే నిర్మాణం చేస్తే ఆయా గ్రామాల్లో కూడా అభివృద్ధి జరుగుతుందని మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు. పామర్రు నుంచి చల్లపల్లి వరకు ఉన్న రహదారిని పీఎం గతి శక్తి ద్వారా అభివృద్ధి చేస్తామని తెలిపారు. 4 లైన్ల నుంచి 6 లైన్ల రహదారిని అభివృద్ధి చేసే క్రమంలో ఇప్పుడు ఉన్న సమస్యలు పరిష్కారం చేసేలా డీపీఆర్‌లో పెట్టాలని ఎమ్మెల్యేలు కోరుతున్నారని అన్నారు. కంకిపాడు నుంచి గుడివాడ వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదన చేశామని వెల్లడించారు. ఆయా ప్రాజెక్టులు ఆలస్యం అవుతున్నాయంటే దానికి అనేక కారణాలు ఉన్నాయని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

### సంక్రాంతి ప్రయాణికుల

# కోసం అదనపు బస్సులు

#### సిద్ధం చేసిన ఎపిఎస్‌ఆర్టీసి

విజయవాడ : సంక్రాంతి పండుగ సందరరేగా ప్రయాణికుల కోసం ఏపీఎస్‌ఆర్టీసీ భారీ ఏర్పాట్లు చేస్తోంది. ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా ప్రయాణికుల రద్దీ విపరీతంగా ఉండటంతో.. ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను నడిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇప్పటికే పండుగ సీజన్‌కు సంబంధించిన ఆన్‌లైన్ రిజర్వేషన్లు దాదాపుగా నిండిపోయిన నేపథ్యంలో, అదనపు సర్వీసుల ద్వారా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చాలని ఆర్టీసీ నిర్ణయించింది. ముఖ్యంగా ప్రయాణికుల తాకిడి ఎక్కువగా ఉండే గోదావరి జిల్లాలైన రాజమండ్రి, రావులపాలెం, భీమవరం, నరసాపురం వంటి ప్రాంతాలకు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ ప్రాంతాలకు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో నిరంతరం బస్సులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. కేవలం రాష్ట్రంలోని జిల్లాలకే పరిమితం కాకుండా, పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు నుంచి వచ్చే వారి కోసం కూడా ప్రత్యేక ఏర్పాట్లు జరిగాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాల నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు వేల సంఖ్యలో ప్రయాణికులు వస్తుంటారు. వీరి కోసం సుదూర ప్రాంతపు సర్వీసులను పెంచడమే కాకుండా, రద్దీని బట్టి ఎప్పటికప్పుడు అదనపు బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. సంక్రాంతి ప్రయాణం సురక్షితంగా, సుఖవంతంగా సాగేలా ఆర్టీసీ యంత్రాంగం అన్ని రకాల చర్యలు చేపట్టింది.

### వైద్య విద్యార్థుల్లో ఆత్మహత్యల

# నియంత్రణకు ప్రత్యేక శిక్షణ

మొదటి పేజీ తరువాయి

**వైద్యారోగ్య కార్యదర్శి సమక్షంలో ఒప్పందం**

విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ సమక్షంలో విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాల నిర్వహణపై...అమెరికాలోని 'అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిషియన్స్ ఆఫ్ ఇండి యన్ ఆరిజన్ సంస్థకు చెందిన ప్రవాస భారతీయురాలు,

చిన్నపిల్లల మానసిక వైద్య నిపుణులు డాక్టర్ అపర్ణ ఉప్పల 'ఈజ్' (ఎమోషనల్ అసెస్మెంటు ఆఫ్ స్టూడెంట్స్ బై ఎడ్యుకేటర్స్)కు డైరెక్టర్ గా ఉన్నారు. ఈమె సమన్వ యకర్తగా కూపీఆర్ ఇండియా సంస్థ ద్వారా విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు జరగనున్నాయి. ఒప్పంద కార్యక్రమంలో కార్యదర్శి సౌరభ్ గౌర్ మాట్లాడుతూ ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరంలో చేరే విద్యార్థులకు 2025-26 నుండి ఐదేళ్ల పాటు శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని వెల్లడించారు. ప్రైవేట్ వైద్య కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఇచ్చే శిక్షణ నిమిత్తం అయ్యే వ్యయాన్ని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య వర్శిటీ భరిస్తుందని చెప్పారు.

**వైద్య విద్యార్తుల్లో మానసిక ఒత్తిడి ఉన్నట్లు అధ్యయనాల్లో వెల్లడి**

జాతీయ వైద్య కమిషన్ 2024లో నిర్వహించిన అధ్యయనంలో ఎంబీబీఎస్ విద్యార్థుల్లో 16.2%, పీజీ విద్యార్థుల్లో 31.2% మందిలో ఆత్మహత్యలు చేసుకోవాలన్న ఆలోచన ఉందని గుర్తించారు. అలాగే.. 19% యూజీ విద్యార్థులు, 41% పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు ఇతరుల సహాయాన్ని తీసుకోవడానికి కూడా ఇష్టపడడం లేదని వెల్లడైంది.

మానసిక రుగ్మతలు కలిగిన వారు యూజీలో 27.8%, పీజీలో 15% మంది చొప్పున ఉన్నట్లు ఎన్ఎంసీకి చెందిన నేషనల్ టాస్క్ ఫోర్స్ ఆన్ మెంటల్ హెల్త్ అండ్ వెల్-బీయింగ్ ఆఫ్ మెడికల్ స్టూడెంట్స్ నివేదిక (2024) పేర్కొంది.

**కళాశాలల వారీగా శిక్షణ**

"అమెరికాకు చెందిన డాక్టర్ అపర్ణ గత మూడేళ్ల నుంచి తన సేవలను రాష్ట్రంలో కొనసాగిస్తున్నారని వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ అన్నారు. ఇంటర్ విద్యార్థులకు కూడా గతంలో శిక్షణ ఇప్పించామన్నారు. "అడపాదడపా ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కూడా మానసిక ఒత్తిడి తగ్గించే కార్యక్రమాలు జరిగాయి. ఇకమీదట అధికారికంగా ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో శిక్షణ కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. విద్యార్థులతో నేరుగా మానసిక వైద్య నిపుణులు సమావేశమై వారిలో సందేహాల్ని నివ ృత్తి చేస్తారు. ప్రశ్నావళి ద్వారా విద్యార్థుల మానసిక స్థితిపై అంచనా వేసి, తదనుగుణంగా వారికి కౌన్సెలింగ్ ఇస్తారు. ప్రతి వైద్య కళాశాలలో ఎంపికచేసే ఒక సమన్వయకర్త ద్వారా శిక్షణ కార్యక్రమాలు విద్యార్థులకు మేలుచేకూర్చేలా నిర్వహిస్తాం" అని డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ రాధికారెడ్డి తెలిపారు. ఒప్పంద కార్యక్రమంలో కూపీఆర్ ఇండియా ముఖ్య ప్రతినిధి మార్ఫ్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# చంద్రబాబు, లోకేష్‌ల ఆచూకీ తెలపండి





అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ.2.93 లక్షల కోట్ల అప్పు చేసిన చంద్రబాబు ప్రభుత్వం... ప్రజలకిచ్చిన ఒక్క హామీని నెరవేర్చకుండా.... తెచ్చిన అప్పంతా దోచుకుం టోందని మండిపడ్డారు. చివరకు టీడీపీ కార్యకర్తల నూతన సంవత్సర అభినందనలకు కూడా అందకుండా తిరుగుతున్న చంద్రబాబు, లోకేష్ ల కోసం టీడీపీ కార్యకర్తలు వెదుకుతున్నారని... బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి రహస్య పర్యటనలేంటని వెంకటరెడ్డి ఆక్షేపించారు. ప్రతి 3 నెలలకు చంద్రబాబు, 2 నెలలకు లోకేష్ ప్రత్యేక విమానాల్లో దోచుకున్నది దాచుకోవడానికే రహస్య పర్యటనలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. "నాలుగు రోజులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆచూకీ తెలియడం లేదు. ఆయన ఏమైపోయాడోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. సోషల్ మీడియాలో సీఎం చంద్రబాబు కనబడుట లేదు. ఆచూకీ ఎక్కడ అనే పోస్టులు వైరల్ అవుతున్నాయి. ముఖ్యమంత్రి ఆచూకీ గురించి రాష్ట్ర డీజీపీ, సీఎస్‌ల వద్ద సమాచారం ఉంటే వెంటనే ప్రజలకు చెప్పాలి. లేదంటే కేంద్ర ప్రభుత్వానికైనా ఆచూకీ కనుగోనమని కోరాలి. సీఎం చంద్రబాబుతో పాటు సకల శాఖల విధ్వంస మంత్రి నారా లోకేష్ సైతం గడిచిన వారం రోజులుగా కనిపించకుండా పోయాడు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆయన ఆచూకీ కోసం వెతుకుతున్నారు. చంద్రబాబు ఆచూకీ గురించి ఎల్లో మీడియా సైతం పలు దేశాల పేర్లు ప్రస్తావిస్తున్నారు. ఎవరూ క్లారిటీగా ఫలానా దేశం వెళ్లాడని కూడా చెప్పడం లేదు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న చంద్రబాబు, ఇలా రహస్యంగా ఎందుకు తిరుగుతున్నారో అర్థం కావడం లేదు.

రాష్ట్రమంతా వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని కన్నుల పండుగగా నిర్వహించుకుంటుంటే సీఎం చంద్రబాబు మాత్రం అదే రోజు (30.12.2025)న శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఉదయం 10.28 గంటలకు వీజేటీ 101 అనే స్పెషల్ ఫ్లైట్‌లో బాలి వెళ్లాడని తెలుస్తోంది. కానీ ఎల్లో మీడియా మాత్రం లండన్ వెళ్లాడని ప్రచారం చేస్తోంది. మంత్రి నారా లోకేష్ కూడా కేబినెట్ మీటింగ్ కూడా వదిలేసి 28-12-2025న శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి కేథ్ వే పసిఫిక్ ఎయిర్‌లైన్స్‌లో హాంకాంగ్ వెళ్లాడని తెలుస్తోంది. ప్రజా ప్రతినిధులుగా కీలకస్థానాల్లో ఉండి ఇలా రహస్య పర్యటనలు చేయడంలో ఆంతర్యం ఏమిటి? కనీసం ప్రభుత్వం వద్ద కూడా సమాచారం లేకుండా కేబినెట్ మీటింగ్‌లు కూడా వదిలేసి ప్రత్యేక విమానాల్లో ఎందుకు వెళ్లారు? వారి పర్యటన వివరాలు ఎందుకంత గోప్యంగా ఉంచుతున్నారు? కనీసం వారు తిరిగి ఎప్పుడొస్తారో కూడా చెప్పకపోవడానికి ఏవైనా కారణాలున్నాయా? ఇవన్నీ ప్రజల నుంచి ఎదురవుతున్న ప్రశ్నలు.

చంద్రబాబు సీఎం బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రతి మూడు నెలలకోసారి విదేశీ పర్యటనలకు వెళ్తున్నాడు. ఇప్పటికే ఆరుసార్లు విదేశీ పర్యటనలు చేస్తే, అందులో రెండుసార్లు కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి చేసిన రహస్య పర్యటనలే ఉన్నాయి. ఇప్పటికే దుబాయ్, అబుదాబి, లండన్, దావోస్, యూరప్, సింగపూర్ పర్యటనలకు వెళ్లాడు. ప్రస్తుతం బాలి వెళ్లినట్టు తెలుస్తోంది. సకల శాఖల విధ్వంస మంత్రి నారా లోకేష్ ఇప్పటికే 9 సార్లు విదేశీ పర్యటనలు చేశాడు. ప్రతి రెండు నెలలకోసారి ప్రత్యేక విమానాల్లో ఆయన విదేశాల్లో విహరించి వస్తున్నాడు. యూరప్, అమెరికా, దావోస్, దుబాయ్, ఆస్ట్రేలియా, సింగపూర్, లండన్, డల్లాస్, కెనడా వెళ్లి వచ్చాడు. ఇప్పుడు ఏ దేశ పర్యటనలో ఉన్నాడో తెలుగుదేశం పార్టీ నాయకులకే క్లారిటీ లేదు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే రూ. 2.93 లక్షల కోట్లు అప్పులు చేశారు. చంద్రబాబు ప్రభుత్వ సంపదను తన బినామీలకు అప్పనంగా దోచిపెడుతున్నాడు. ఆ డబ్బును విదేశాల్లో దాచుకోవడానికి పెట్టుబడులు పెట్టడానికే తండ్రీకొడుకులు చంద్రబాబు, లోకేష్ విదేశీ పర్యటనలు చేస్తున్నారని స్పష్టంగా అర్థమైపోతుంది. ఏపీ ప్రజల సంపదను దోచుకుని విదేశాల్లో దాచుకోవడానికే తండ్రీకొడుకులు రహస్యంగా విదేశీ పర్యటనలు చేస్తున్నారు.రాష్ట్రంలో 164 మంది కూటమి ఎమ్మెల్యేల బాగోతాలు చూస్తే ఒళ్లు గగ్గురుపొడిచేలా ఉన్నాయి. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, హత్యలు, అత్యాచారాలు, అఘాయిత్యాలు లాంటి దారుణాలన్నీ కూటమి ఎమ్మెల్యేల కేంద్రంగానే జరుగుతున్నాయి. మహిళలను వేధిస్తూ ఇప్పటికే కొంతమంది ఎమ్మెల్యేలు వీడియోల సాక్షిగా దొరికిపోయారు. మరికొందరి బాగోతాలు బాధితుల ఫిర్యాదుతో వెలుగుచూశాయి. ఇప్పుడు శ్రీకాళహస్తి జనసేన నాయకురాలు కోట వినుత డ్రైవర్ రాయుడు హత్య కేసులో టీడీపీ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హస్తం ఉన్నట్టు తెలుస్తోంది. తమిళనాడు పోలీసులు ఆయనతోపాటు అతడి అనుచరుడు సుజిత్ రెడ్డి, జనసేన కార్యకర్త పేట చంద్రశేఖర్‌లకు కూడా పోలీసులు నోటీసులు జారీ చేశారు. జనసేన, టీడీపీ నాయకుల ఆధిపత్య పోరులో ఒక అమాయకుడు బలైపోయాడు. డ్రైవర్ రాయుడి హత్యలో శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్, జనసేన నాయకుడు కొట్టే సాయి హస్తం కూడా ఉన్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. కోట వినుత ప్రైవేట్ వీడియోలు తీయించడానికి టీడీపీ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పూనుకున్నాడని అభియోగాలున్నాయి. ఆ కుట్రలో పావుగా మారిన డ్రైవర్ రాయుడు హత్యకు గురైనట్టు తెలుస్తోందని వెంకటరెడ్డి తెలిపారు. రాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి వీరాభిమాని అయినా.. పవన్ కళ్యాణ్ ఇంతవరకు స్పందించకపోవడం దారుణమని కారుమూరి వెంకటరెడ్డి ఆక్షేపించారు.

# 'రాజముద్ర'తో రైతుల హక్కుల పరిరక్షణ



పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేత ృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగన్ తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల్లో హామీల్లో భాగంగా పట్టాదారు పాస్ బుక్ లపై జగన్ ఫొటో తొలగించి, రైతుల హక్కుల పరిరక్షణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజముద్రను ముద్రించి, నూతన పాస్ బుక్ లు అందజేస్తున్నామన్నారు. పాస్ బుక్ లపై జగన్ ఫొటో ఉండడంతో రైతులు, భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఇపుడా ఇబ్బందులన్నీ తొలగిపోయాయన్నారు. జిల్లాలో 31,368 మంది రైతులకు నూతన పాస్ బుక్ లు అందజేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

**జగన్ అంటేనే కుంభకోణాలు :**

జగన్ అయిదేళ్ల అసమర్థ, ప్రచార యావ పాలనలో ప్రజాధనం దుర్వినియోగమైందని మంత్రి సవిత మండిపడ్డారు. పట్టాదారు పాస్ బుక్ లపైనా, సర్వే రాళ్లపైనా తన బొమ్మలు, ప్రభుత్వ కార్యాలయాలపైనా వైసీపీ రంగులు వేసుకుని ప్రజల సొమ్మును ఇష్టారాజ్యంగా దుర్వినియోగం చేసిన ఘనుడు జగన్ అని అన్నారు. జగన్, ఆయన పార్టీ నాయకులు యథేఛగా భూ ఆక్రమణలకు పాల్పడ్డారన్నారు. జగన్ అంటేనే కుంభకోణాలని విమర్శించారు. ఇష్టారాజ్యంగా రీ సర్వేలు చేయడం వల్ల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారన్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివ ృద్ధిని చూసి జగన్ ఓర్వలేకపోతున్నాడన్నారు. రాష్ట్రాభివ ృద్ధిని అడ్డుకోవడానికి జగన్ శతవిధాలా ప్రయత్నిస్తున్నారని, ఆయన, వైసీపీ నాయకులు బెదిరింపులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అభివ ృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, జగన్ బెదిరింపుకు భయపడే ప్రసక్తే లేదని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**రెవెన్యూ సమస్యలకు తక్షణ పరిష్కారాలు**

అంతకుముందు నూతన పాస్ బుక్ ల పంపిణీ సందరరేగా మంత్రి సవిత మాట్లాడుతూ, రెవెన్యూ సమస్యలకు తక్షణ పరిష్కారాలు చూపాలన్నదే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. గత ప్రభుత్వ అసమర్థ పాలన, రీ సర్వే తప్పుల తడకగా సాగడం వల్ల భూ సమస్యలపై అర్జీలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. దీన్ని ద ృష్టిలో పెట్టుకుని రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ క్లినిక్ ల పేరుతో భూ సమస్యలకు పరిష్కారాలు చూపుతున్నామన్నారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి కావడం వల్ల జిల్లాకు ఎంతో మేలు కలుగుతోందన్నారు. జిల్లాలో భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక ద ృష్టి సారించామన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో కలెక్టర్, జేసీలు విశేష క ృషి చేస్తున్నారని కొనియాడుతూ, వారితో పాటు కింది స్థాయి సిబ్బంది కూడా చిత్తశుద్ధితో పనిచేయాలని మంత్రి సవిత తెలిపారు. ప్రజలకు మంచి చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఇందుకు అధికారులు కూడా సహకరించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, రెవెన్యూ అధికారులు, నగర కార్పొరేషన్ చైర్మన్ వెంకట రమణ, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, భారీ సంఖ్యలో రైతులు, స్థానికులు పాల్గొన్నారు.



## ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంచాయితీల కోసం ప్రత్యేక కమిటీ

గతేడాది జులైలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈ కమిటీ ఏర్పాటుకు నిర్ణం తీసుకున్నారు. ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని చర్చించారు. ఇటీవల డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం తమ ప్రతినిధులను నామినేట్ చేయడంతో కమిటీ ఏర్పాటు ప్రక్రియ వేగవంతమైంది. ఇరు రాష్ట్రాల మధ్య నీటిని సమానంగా పంచడం, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, కొత్త ప్రతిపాదనలు వంటి కీలక అంశాలపై ఈ కమిటీ సమగ్రంగా అధ్యయనం చేసి, పరిష్కార మార్గాలను సూచిస్తుంది. ఇదే సమయంలో, కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 (కేడబ్ల్యూడీటీ-2) గడువును కూడా కేంద్రం 2026 జులై వరకు పొడిగించింది.


## నేడు కొండగట్టుకు డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



ఈ క్రమంలోపవన్ కళ్యాణ్ కొండగట్టుకు వెళ్లి.. ఈ నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. శనివారం ఉదయం 10గం.30ని. నుంచి 11 గం.30ని. మధ్య డిప్యూటీ సీఎం పవన్ కొండగట్టు క్షేత్రంలో పర్యటించనున్నారు. గతంలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పవన్.. ముక్కులు చెల్లించుకున్నారు. ఆ సమయంలో అక్కడ నిర్మాణాలకు సంబంధించిన అంశాలను అర్చకులు పవన్ కు వివరించారు. కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలపై సీఎం చంద్రబాబుతో పవన్ సమావేశమయ్యారు. టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీఎం చంద్రబాబును కోరారు. చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ చైర్మన్ తో పవన్ చర్చించారు. అనంతరం రూ.35.19 కోట్లు మంజూరుకు టీటీడీ బోర్డు అంగీకారం తెలిపింది. నిధులతో కొండగట్టు ఆలయంలో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపట్టనున్నారు. ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపాన్ని నిర్మించనున్నారు. శనివారం పవన్ తో కలిసి టీటీడీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు, ఎమ్మెల్సీ హరిప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, ఇతర నేతలు పాల్గొనున్నారు. ఆలయం అభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, శ్రేణులతో పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఇటీవలి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన వారితో భేటీ అవనున్నారు. ఈ భేటీలు, సమావేశాలు కొడిమ్యాల సమీపంలోని బృందావనం రిసార్టులో జరగనున్నాయి.

## ఆర్వోబి పనులపై అపోహలు వద్దు

జీజీహెచ్ వైపు 11 పిల్లర్లకుగాను 9 పూర్తి అవుతున్నాయని వెల్లడించారు. తాలూకా వైపు 5 ఫిల్లర్లు నిర్మించామని పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఒక సైడు పనులు పూర్తి చేసి రెండో వైపు నిర్మాణం చేస్తామని అన్నారు. ఈ పనుల దృష్ట్యా కార్మికుల సంఖ్యను పెంచి పనులు వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఆయా షాపుల యజమానులతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. హైలెవెల్ క్రేన్లతో త్వరలో రైల్వేట్రాకుపై ఉన్న బ్రిడ్జిని తొలగిస్తామని అన్నారు. ల్యాండ్ ఎక్విజేషన్ కోసం కార్పొరేషన్ డబ్బు ఖర్చు చేస్తున్నామని పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.



# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా 3

శనివారం, జనవరి 03, 2026


# భూ యాజమాన్య వ్యవస్థలో సరికొత్త మైలురాయి

**- ఆధునిక సాంకేతికత, రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు**

**- కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ**

**- రైతుల తరపున గౌరవ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

దేశానికే ఆదర్శంగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం భూ యాజమాన్య వ్యవస్థను మరింత పారదర్శకంగా, రైతుల శ్రేయస్సు లక్ష్యంగా తీర్చిదిద్దుతోందని.. ఆధునిక సాంకేతికత అనుసంధానంతో భూమి యాజమాన్య హక్కు పత్రం, పట్టాదారు పుస్తకాలను రాజముద్రతో అందిస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.శుక్రవారం కంచికచెర్ల మండలం, పెండ్యాలలో జరిగిన రెవెన్యూ గ్రామసభలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. భూ యజమానులకు హక్కు పత్రం, పట్టాదారు పుస్తకాలను ఈ-కేవైసీతో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భూ రికార్డుల డిజిటలైజేషన్, సాంకేతిక ఆధునికీకరణ డేటా ద్వారా భూ సంబంధిత వివాదాలకు చెక్‌పెట్టడంతో పాటు రైతులకు వేగవంతమైన సేవలు అందనున్నాయని వివరించారు.రీసర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు సరికొత్త పట్టాదారు పుస్తకాలు అందజేస్తున్నట్లు వెల్లడించారు. రోవర్లు వంటి ఆధునిక సాంకేతిక పరికరాలతో సర్వే జరగ్గా.. శాటిలైట్ టెక్నాలజీ, జియో కోడ్స్ అనుసంధానంతో రాజముద్రతో సరికొత్త పట్టాదారు పాసుపుస్తకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి, ప్రభుత్వానికి భూ యజమానుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. భూ సంబంధ మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు, గ్రామాలను భూ వివాద రహితంగా మార్చేందుకు ఈ పాసుపుస్తకాలు దోహదం చేస్తాయని.. హద్దులను మార్చేయడం వంటి మోసాలు కుదరవని స్పష్టం చేశారు. వరదలు వంటి విపత్తులు వచ్చినా అత్యంత కచ్చితత్వంతో మన భూములు, మన హద్దులు భద్రంగా ఉంటాయని వివరించారు. కొత్త ఏడాదిలో ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందం కలిగిస్తోందన్నారు. భూ సమాచారం డేటా సెంటర్‌లో భద్రంగా ఉంటుందని.. ఈ డేటాతో రైతులు సత్వర సేవలు పొందేందుకు వీలుంటుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.గ్రామాన్ని ప్రగతి దిశగా నడిపించాలి:మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న పెండ్యాల గ్రామాన్ని మరింత ప్రగతి దిశగా నడిపించేందుకు సమష్టిగా కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. జిల్లా స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయాలను పెంచేందుకు చేస్తున్న కృషిలో భాగస్వాములు కావాలన్నారు. అదేవిధంగా గ్రామంలో 33 శాతానికి పైగా హరిత విస్తీర్ణం పెంపునకు కూడా కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి వై.మోహన్‌రావు, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, గ్రామ సర్పంచ్ షబ్బీర్ పాషా, తహశీల్దార్ నరసింహారావు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, గ్రామ పెద్ద అలీ పాషా, రైతులు పాల్గొన్నారు.

## చదువుల సిరితో కుటుంబానికి కొత్త వెలుగు



**- బాగా చదువుకొని తల్లిదండ్రుల కష్టానికి తగిన ఫలితాలివ్వండి**

**- మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నతంగా ఎదగండి**

**- బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలి**

**- పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగడం ద్వారా కుటుంబంలో కొత్త వెలుగులు నింపొచ్చని.. డా. బీఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాం, కల్పనాచావ్లా వంటి గొప్ప వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విద్యార్థులతో అన్నారు.కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇల క్కియతో కలిసి శుక్రవారం కంచికచర్ల మండలం, పెండ్యాల జెడ్పీ ఉన్నతపాఠశా లను సంద ర్శిం చారు. పదో తరగతి విద్యా ర్థు లతో మాట్లాడి పరీక్షల సన్నద్ధత స్థితిగ తులను పరిశీలించారు. మార్చి 16 నుంచి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు తీరుతె న్నులను సమీక్షించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివి స్తున్నారని.. వారి శ్రమకు తగిన ఫలితాన్ని ఇచ్చేం దుకు కష్టపడి, ఇష్టపడి చదవాలన్నారు. బాగా చదువుకొని ఎదిగితే కుటుంబంతో పాటు గ్రామానికి మంచి పేరు వస్తుందన్నారు. పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఆ సర్టిఫికెట్‌ను తల్లిదండ్రుల చేతిలో పెట్టాల న్నారు. క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలనతో చదువుపై దృష్టి సారించాలని, పదో తరగతి పరీక్షలు జీవితంలో కీలక మలుపన్న విషయాన్ని విద్యార్థులు గుర్తుంచుకోవాలన్నారు. విద్యార్థుల ఉన్నతి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిన వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రత్యేక తరగతులు, స్లిప్ టెస్టులు, ఇంటరాక్టివ్ సెషన్స్ వంటి వాటిని ఉపయోగించుకొని షైనింగ్ స్టార్స్‌గా ఎదగాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## బాల్యవివాహాలు జరగకుండా చూడాలి

**-కలెక్టర్ డీకే బాలాజీ**

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యకలాపాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం . నిర్వహించి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాల్య వివాహ ముక్తా భారత్ గోడపత్రాన్ని ఆవిష్కరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బాల్య వివాహా రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో పిడి ఐ సి డి ఎస్ పి డి ఎం ఎన్.రాణి, నోడల్ అధికారి సుధారాణి, ఈవో విజయ లక్ష్మి జిల్లాలోనీ 8 ప్రాజెక్ట్ ల సిడిపిఓలు , శిశు సంరక్షణ అధికారి B. కిషోర్ , సంరక్షణ అధికారులు మధుబాబు,ప్రశాంతి, శైలజ, సమన్వయకర్త నాగరాజు తదితర ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల వేగవంత పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్

**- ఫిర్యాదులను వేగంగా, నాణ్యతతో పరిష్కరించేందుకు వీలు**

**- సమస్య పరిష్కారానికి సానుభూతితో పాటు స్పష్టత, పారదర్శకత ముఖ్యం**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రెవెన్యూ ఫిర్యాదులను వేగంగా, నాణ్యతతో పరిష్కరించేందుకు రెవెన్యూ క్లినిక్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలకు ఈ క్లినిక్‌లు అందుబాటులో ఉంటాయన్నారు. తహశీల్దార్లు, ఆర్‌డీవోలు, రెవెన్యూ అధికారులు గ్రామాలకు సంబంధించిన అన్ని రికార్డులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రిసెప్షన్, రిజిస్ట్రేషన్ కౌంటర్‌లో సరైన విధంగా అర్జీల నమోదు, రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. అర్జీదారులు సమర్పించిన ధ్రువపత్రాలను పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన పత్రాలను ఇవ్వాల్సిందిగా పిటిషనర్‌కు మార్గనిర్దేశం చేయాలన్నారు. తర్వాత విచారణ సిబ్బంది టేబుల్ వద్దకు వెళ్లాల్సిందిగా అర్జీదారునికి సూచించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి సానుభూతితో పాటు స్పష్టత, పారదర్శకత అధికారులకు అవసరమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

రెవెన్యూ క్లినిక్‌లో పరిష్కారమయ్యే సమస్యలు:-

అడంగల్‌లో తప్పుల సవరణ (భూ వ్యత్యాసాలు, భూ వర్గీకరణ, 0 విస్తీర్ణ సవరణ, సర్వే నంబరు తప్పులు మొదలైనవి)- ఎఫ్ లైన్ అర్జీలు, రీసర్వే సమస్యలు, జాయింట్ ఎల్‌పీఎం సమస్యలు- ఆర్‌వోఆర్ అప్పీలు చేసుకునేందుకు- 22ఏ నిషేధిత భూముల రిజిస్టర్ నుంచి పట్టా భూములను తొలగించుట.- ఆక్రమణల తొలగింపు, ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టా, డీ పట్టా సమస్యలు, ఇళ్ల స్థలాల పట్టాలు- భూ సేకరణ సమస్యలు- ఇతర రెవెన్యూ సంబంధిత సమస్యలు.

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ

ప్రజాభూమి, ఎన్ పీ కుంట



కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన భాను ఎంపీడీవో పార్థసారథి తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల ఆవరణం పరిసరాలు పరిశుభ్రత బాలికల సౌక ర్యాలను విద్యార్థినులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు బాలికల చదువు కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థినులకు తెలియజేశారు ఆడపిల్లల భవిష్యత్తుకు అనేక పథకాలు ప్రభుత్వ ప్రవేశ పెట్టిందని కావున ప్రతి ఆడబిడ్డ మంచి చదువులు చదివి కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రిహానా పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థులు మెచ్చిన ఉత్తమ ఉపాధ్యాయునికి ఆత్మీయ వీడుకోలు

**లెక్కల కొండారెడ్డి ఘనంగా పదవి పదవీ విరమణ కార్యక్రమం**

**భారీగా హాజరైన పూర్వ విద్యార్థులు**

**ఉపాధ్యాయునిగా లెక్కల కొండారెడ్డి సేవలు అభినందనీయం**





ప్రజాభూమి ప్రతినిధి,బ్రహ్మంగారిమఠం:

స్థానిక గోవిందమాంబ బాలికల ఉన్నత పాఠశాల నందు తెలుగు ఉపాధ్యాయునిగా సుదీర్ఘ కాలం పాటు విద్యార్థులకు సేవలు అందించిన లెక్కల కొండారెడ్డి తన 36 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తికి వీడ్కోలు పలికారు ఆత్మీయుల బంధువుల స్నేహితుల పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక నందు ఘనంగా పదవీ విరమణ కార్యక్రమాన్ని చేపట్టారు ఈయన మైదుకూరు మండలం లెక్కలవారిపల్లె గ్రామంలో కొండారెడ్డి లక్ష్మమ్మ మూడో సంతానంగా జన్మించి గ్రామీణ ప్రాంతంలో విద్యారంగంలో అంకితభావంతో పనిచేసే ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నో ఉత్తమ పురస్కారాలను అందుకుని 36 సంవత్సరాల పాటు ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్ది వారి జీవితాల్లో వెలుగులు నింపి తన ఉపాధ్యాయ వృత్తికి నేడు ముగింపు పలికారు ఈ కార్యక్రమంలో వందలాదిమందిక తమ పూర్వపు విద్యార్థులు ఆత్మీయంగా తమ గురువు పదవీ విరమణ కార్యక్రమాన్ని తాము స్వయంగా దగ్గరుండి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంపీపీ వీరనారాయణరెడ్డి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సొసైటీ చైర్మన్ సాంబశివా రెడ్డి ఎంఈఓ పుల్లయ్య వెంకటేశ్వర్లు హాజరై లెక్కల కొండారెడ్డి విద్యారంగంలో విద్యార్థులకు చేసిన ఎనలేని కృషిని గుర్తు చేశారు ఈ సందర్భంగా ఎంపీపీ వీరనారెడ్డి మాట్లాడుతూ లెక్కల కొండా రెడ్డి గ్రామీణ ప్రాంతంలో జన్మించినప్పటికీ ఉన్నత ఆశయంతో శ్రమించి ఉపాధ్యాయ వృత్తిని పొంది ఉపాధ్యాయుడిగా ఎంతో మంది విద్యార్థులకు మార్గదర్శకులుగా వారి జీవితాల్లో వెలుగులు నింపారని కొని ఆడారు ఎంఈఓ పుల్లయ్య మాట్లాడుతూ లెక్కల కొండారెడ్డి తనకు ఎంతో సన్నిహితుడని తాను వచ్చిన అనతి కాలంలోనే ఆయన ఈ పాఠశాలకు ఎనలేని కృషిని చేస్తూ విద్యార్థులకు పోటీ పరీక్షల్లో ప్రత్యేకమైన శ్రద్ధ వహించి విద్యార్థుల విజయా లకు తాను ముందుండి నడిపించాడని మండలంలో గోవిందమాంబ పాఠశాల విద్యార్థులు ముందంజలో ఉండ డా నికి లెక్కల కొండారెడ్డి కృషి వెలకట్టలేనిదని ఆయన అన్నారు పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ తాము ఇంతటి విజయాలు సాధించడానికి మా తెలుగు ఉపాధ్యా యులు లెక్కల కొండా రెడ్డి ప్రధాన కారకులని వారు గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఓ లక్ష్మణ స్వామి రెడ్డి ఉపాధ్యాయ బృందం పలువురు విశ్రాంతి ఉద్యోగులు ఉపాధ్యాయులు పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.



2013-24 విద్యార్థిని జి సుస్మిత మాట్లాడుతూ "వేదిక మీద ఆశీస్సులు అయిన పెద్దలకు మరియు ఇతర ఉపాధ్యాయులందరికీ నా పాదాభివందనాలు. నా పేరు సుస్మిత నేనిక్కడ 6 నుండి 10వ తరగతి వరకు ఈ పాఠశాలలో చదివినాను.ఈరోజు ఈ కార్యక్రమానికి ప్రధాన కారకు లేనటువంటి లెక్కల కొండారెడ్డి సార్ గారికి నా హృదయపూర్వక నమస్సులు ఏ ఉద్యోగి కైనా తాను ఉద్యోగంలో చేరిన రోజే పదవీ విరమణ తేదీ నిర్ణయించబడుతుంది ఈరోజు మా సార్ గారు పదవి విరమణ చేయడం మాకు బాధాకరమైన విషయం ఎందుకనగా ఇటువంటి అంజిత భావం పిల్లలపై ప్రేమ ఇంకా ఎంతో చెప్పాలని తపన ఇలాంటి మరెన్నో ఉత్తమ ఉత్తమ గుణాలు కలిగినటువంటి ఉపాధ్యాయుడు బోధన పిల్లలకు ఇకపై అందదు కాబట్టి నా విషయానికొస్తే నేను ఎంఎంఎస్ రాయడంలో చాలా కీలకపాత్ర వహించారు అలాగే అల్లూరి సీతారామరాజు నాటకంలో నాకు అల్లూరి సీతారామరాజుగా పాదరన్ ఇచ్చి దానిని దిగ్విజయంగా పూర్తి చేయడంలో ఎంతగానో సహకరించారు ఏదేమైనా మా గురువుగారు పదవీ విరమణ పొందడం పాఠశాలకు తీరనిలోటు అందరికీ తెలుగు భాషను బోధిస్తూ జీవితంలో గణిత పాత్ర ఎంత ముఖ్యమైనదో బాగా తెలియజేశారు ఈ సందర్భంగా గురువుగారి పదవి విరమణ అనంతర జీవితం అనంతర జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఈ ఆకాశం ఇచ్చిన గురువులందరికి పెద్దలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా"ని ఆ విద్యార్థిని పేర్కొంది.



నా పేరు జెస్సి, పదవ తరగతి విద్యార్థిని. మా ప్రియమైన తెలుగు సార్ డిసెంబర్ 31వ తేదీన పదవీ విరమణ పొందారు. ఆయన మా పాఠశాలకు ఒక గొప్ప ఆదర్శం, మార్గదర్శకుడు. తెలుగు ఉపాధ్యాయకుడిగా ఉంటూ, లెక్కలు (గణితం) విషయంలో అసాధారణ ప్రతిభ కలిగిన వారు. చాలా సులభంగా, ఉదాహరణలతో, అర్థమయ్యేలా బోధించేవారు. విద్యార్థుల సందేహాలను ఓపికగా వివరిస్తూ, ప్రతి ఒక్కరినీ ముందుకు నడిపేవారు.విద్యార్థుల విజయాలలో సార్ కృషినాకు 8వ తరగతిలో NMMS పరీక్ష ప్రిపేరేషన్ సమయంలో ఆయన సహాయం ఎప్పటికీ మర్చిపోలేను. మా పాఠశాలలో చాలామంది విద్యార్థులకు NMMS స్కాలర్‌షిప్ వచ్చేలా కష్టపడి ప్రిపేర్ చేశారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించి, వ్యక్తిగతంగా మార్గదర్శనం చేసేవారు. ఆయన కారణంగానే మా స్కూల్‌లో NMMS రేటు ఎక్కువగా ఉంది.క్రీడల్లో నా ప్రయాణంలో సార్ సహాయంగేమ్స్‌లో జంపింగ్‌లో నేషనల్ సెలెక్ట్ అయి, ఇంటర్నేషనల్ పోటీకి వెళ్లాల్సి వచ్చినప్పుడు మా కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయింది. సార్ తన స్వంత డబ్బు ఇచ్చి నన్ను పంపారు. అక్కడ సెలెక్ట్ అయ్యాము. చాంపియన్ జపాన్‌తో పోటీ పోటీకి వెళ్లాల్సి వచ్చింది. సార్ ముందుండి, "నేను ఉన్నాను, భయపడకు" అని ధైర్యం చెప్పి, దాతలను సంప్రదించి, స్పాన్సర్‌షిప్ సాధించి జపాన్ ప్రయాణం సాధ్యం చేశారు. ఆయన లేకుండా ఈ విజయం సాధ్యం కాదు. బోధనా పద్ధతి మరియు వ్యక్తిత్వంతెలుగులో కూడా అర్థమయ్యేలా, కథలు చెప్పి, ఉదాహరణలు ఇచ్చి బోధించేవారు. విద్యార్థులను ప్రోత్సహించడం, బలహీనులను బలోపేతం చేయడం ఆయన మక్కువ. పాఠశాలలో ఎలాంటి కార్యక్రమం ఉన్నా ముందుండేవారు. ఆయన గొప్ప మనిషి, మా జీవితాల్లో శాశ్వత గుర్తు.ఈరోజు ఆయన పదవీ విరమణ మా పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు చాలా బాధాకరం. ఇలాంటి గొప్ప ఉపాధ్యాయకులు ఎప్పుడూ అవసరం. సార్‌కు హృదయపూర్వక అభినందనలు, ఆరోగ్యంగా, సుఖంగా ఉండి మా మధ్యలోనే ఉండాలని కోరుకుంటున్నామని విద్యార్థిని తెలిపింది.

నాకు తల్లి తండ్రి గురువు మా నాన్న మా అమ్మ నేను ఇంత పైకి రావడానికి మా నాన్న మొదటి ఉపాధ్యాయుడు నాకు ప్రాథమిక స్థాయి వరకు నాన్న దగ్గరనే చదువుకున్నాను. నన్ను ఒక ఉన్నత స్థాయికి ఎంతో కష్టపడ్డాడు. కల్పనా రెడ్డి చెప్పారు. నేను డాక్టర్ కావడానికి ఎంతో కృషి చేశారు.



నా పేరు శ్రావణి నేను పాలిటెక్నిక్ లెక్చరర్గా పనిచేయుచున్నాను. నా యొక్క ప్రాథమిక స్థాయి మా నాన్న దగ్గరనే జరిగింది. ఆయన కష్టంతోనే నేను ఇంతవరకు ఎదిగి దానికి రావడం జరిగింది ఎటువంటి తల్లిదండ్రులను ప్రతి ఒక్కరికి ఉంటే మనం ఏ స్థాయికి అనేది మా తల్లిదండ్రులు ద్వారా నాకు తెలియ వచ్చింది.





నా పేరు సుస్మిత మా నాన్న మొదటి గురువు. నేను ఇంత ఎదగడానికి మా నాన్న కృషి ఎంతో ఉంది. నేను చిన్న వయసులో ఈ పాఠశాల మొదటి పాఠశా ల మా నాన్న ఇదే పాఠశాలలో చదువు చెప్పేవాడు. అప్పుడు నేను మా నాన్న ఎమ్మటి వచ్చి పాఠశాలలో చదువుకు నేది. నేను సాక్షి మీడియాలో హైదరాబాదు లో రిపోర్టుగా పనిచేస్తున్నాను.

# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

శనివారం 3, జనవరి 2026


# రైతులు ఆర్థికంగా బలపడటానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది

## పోలవరం శాసనసభ్యులు బాలరాజు



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

రైతులు ఆర్థికంగా బలపడతానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు పోలవరం శాసనసభ్యులు బాలరాజు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జీలుగుమిల్లి మండలం పి. అంకంపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన సదస్సులో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, రైతులు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. భూమి హక్కులకు సంబంధించిన పూర్తి స్పష్టత కల్పించడంలో పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు ఎంతో ఉపయోగకరమని, వీటి ద్వారా బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు సులభంగా అందుతాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో వ్యక్తిగత ప్రయోజనాల కోసం రైతుల పాసుపుస్తకాల్లో రాజకీయ ప్రచారాన్ని ప్రవేశ పెట్టి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అటువంటి విధానాలకు స్వస్తి పలికి, రాజముద్రతో అధికారికంగా ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందించే చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తెలిపారు. రైతులు, రైతు కూలీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతుల అభివ ృద్ధే ప్రభుత్వ ధ్యేయమని, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, సొసైటీ ప్రెసిడెంట్ సరిపల్లి సత్యనారాయణ రాజు, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, సర్పంచ్ బుద్దా జగ్గారావు, జనసేన అధ్యక్షులు సంకుల రామకృష్ణ, తహసిల్దార్ ఉదయ్ కుమార్, వీఆర్వో జగదీశ్వరి, పంచాయతీ అధికారులు, కూటమి నాయకులు గూడెల్లి లక్ష్మీనారాయణ, సాంబ, తోట బాలు, కోలా మధు, బండారు అనిల్, సిరిబత్తుల మధు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం శాసనసభ్యులు బాలరాజును

## పూలమాలలతో ముంచెత్తిన అభిమానులు

-ఈ ఏడాది అంతా అందరికి శుభం జరగాలి



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

పోలవరం శాసనసభ్యులు బాలరాజును పూలమాలలతో అభిమానులు ముంచెత్తారు. నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహణ జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు లోని పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం 2026 వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఏడు మండలాల నుండి ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు భారీ సంఖ్యలో హాజరై పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని శాలువాలతో సత్కరించి, పూల మొక్కలు అందజేసి ఆత్మీయంగా అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఈ ఏడాది ఎంత అందరికీ శుభం జరగాలని కోరుకున్నారు. నూతన సంవత్సర వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించబడినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ కార్యక్రమానికి విచ్చేసిన కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రానున్న సంవత్సరంలో ప్రజల ఆశయాలకు అనుగుణంగా మరింత అభివ ృద్ధి దిశగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కి హాజరైన రావికంపాడు విద్యార్థులు



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

రావికంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు చెప్పారు. రావికంపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు శౌంఠి చందు, మాన్యం మోహన పవన్, కుమార్ 9వ తరగతి నుంచి తయారుచేసిన ప్రాజెక్టు ఏదైతే ఉందో అది పాఠశాల స్థాయి నుంచి మండల స్థాయిలో ఎంపికై అక్కడ నుంచి జిల్లా స్థాయికి మరియు జిల్లాస్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి కూడా ఎంపిక ఇవ్వడం జరిగిందని చెప్పారు. రాష్ట్రస్థాయిలో పిల్లలు పాల్గొన్నారు. ఈ సందరరేగా విద్యార్థులను మరియు ఉపాధ్యాయులు బి లక్ష్మణ్, కే సిహెచ్ పల్లాలు, వి సునీత లను ముఖ్యంగా గైడ్ టీచర్ అయిన టి రవిచంద్రిక లను ప్రధానోపాధ్యాయులు మరియు ఎస్ఎంసి చైర్మన్ బేతిన శ్రీను అభినందించారు.

## 108 సేవలపై సమ్మె ప్రచారం అవాస్తవం.

-రాష్ట్రవ్యాప్తంగా వాహనాలు యథావిధిగా సేవలు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఆంధ్రప్రదేశ్ వైద్య విభాగానికి అత్యంత కీలకమైన 108 అత్యవసర సేవలకు సంబంధించి ఇటీవల కొన్ని పత్రికల్లో 108 వాహనాలు, సిబ్బంది సమ్మె సైరన్ మోగిస్తున్నట్టు ప్రచురితమవుతున్న వార్తలపై 108 ఉద్యోగ సంఘాల ప్రతినిధులు స్పష్టత ఇచ్చారు. 108 విభాగంలో ఉన్నటువంటి ఒక యూనియన్‌కు చెందిన కొద్ది మంది సభ్యులు మాత్రమే సమ్మెకు పిలుపునిస్తున్నారని, అయితే మిగతా యూనియన్లకు చెందిన ఉద్యోగులు ఎట్టి పరిస్థితుల్లోనూ అత్యవసర సేవలకు ఆటంకం కలగనివ్వమని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 108 వాహనాలు యథావిధిగా తిరుగుతున్నాయని, భవిష్యత్తులో కూడా సేవలు నిలిచిపోయే పరిస్థితి లేదని వారు తెలిపారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన భవ్య కంపెనీ సర్వీస్ ప్రొవైడర్ యాజమాన్యానికి, అలాగే కంపెనీ సీఓఓ స్వరూప్ కి, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి వచ్చిన ఉద్యోగ ప్రతినిధులు వినతి పత్రాలు సమర్పించారు. ఇందులో గత నిర్వహణ సంస్థ అయిన అరవింద కంపెనీ కాలంలో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయిన అంశాన్ని వివరించారు.

అరవింద కంపెనీ నుంచి ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను చెల్లించకుండా, అప్పటి యూనియన్ సభ్యుల ద్వారా ఉద్యోగులతో "నో డ్యూ సర్టిఫికెట్లు" పై సంతకాలు చేయించి సంస్థ నుంచి వెళ్లిపోయిన తీరుపై తీవ్ర అసంత ృప్తిని వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఉద్యోగ ప్రతినిధులు పేర్కొన్నారు. అలాగే జీవో నెంబర్ 49 ప్రకారం ఉద్యోగులకు రావాల్సిన రూ.4,000ను ప్రస్తుతం కేవలం రూ.2,000 మాత్రమే చెల్లిస్తున్నారని, ఈ విషయంలో న్యాయం చేయాలని భవ్య కంపెనీ యాజమాన్యాన్ని కోరారు. ఈ సమస్యలపై స్పందన రాకపోతే శాంతియుతంగా వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తెలిపారు. అయితే, ఈ అన్ని పరిణామాల మధ్య రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా కూడా 108 అత్యవసర సేవలు నిలిచిపోవని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని 108 విభాగానికి చెందిన కీలక రాష్ట్రస్థాయి సభ్యులు స్పష్టం చేశారు. అన్ని వాహనాలు ఇంతకుముందు ఎలా తిరిగాయో అలాగే తిరుగుతాయని వారు భరోసా ఇచ్చారు. ఈ విషయంపై స్పందించిన రాష్ట్ర సభ్యులు మరియు ఏలూరు జిల్లా కీలక ప్రతినిధులు నాగరాజు, యుగంధర్ రత్నం, అమిలేష్, సుంకర శీను తో పాటు అనేక జిల్లాల ప్రతినిధులు, ప్రజల ప్రాణాలకు సంబంధించిన అత్యవసర సేవల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టంగా తెలియజేశారు.

## రాబోయే ఎన్నికల్లో 50 డివిజన్లలోను పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలి

### రెడ్డి అప్పల నాయుడు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

రాబోయే స్థానిక ఎన్నికల్లో ఏలూరు నియోజకవర్గం లో ఉన్న 50 డివిజన్ ల నుండి అభ్యర్థులు పోటీకి సిద్ధంగా ఉండాలని జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు,వీర మహిళలకు ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు పిలుపునిచ్చారు. విజయవాడ ఆర్టీసీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2026 కొత్త సంవత్సరంలో ఏలూరులో జనసేన పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తూ, 50 డివిజన్లోను మన పార్టీని బలంగా, నిర్మాణాత్మకంగా బలపరుస్తూ ఈ సంవత్సరం లో జరిగేటువంటి కార్పోరేషన్ ఎన్నికల్లో 50 డివిజన్లోను జనసేన అభ్యర్థులను పెట్టుకుని పోటీ చేసే స్థాయి వరకు, ప్రతి డివిజన్లో అభ్యర్థులు ఉండే విధంగా ఆ వైపుగా మన పార్టీని బలోపేతం చేయాలని రెడ్డి అప్పల నాయుడు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఏలూరు జనసేన టౌన్ కమిటీ ఆధ్వర్యంలో, వారి సూచనలతో,ప్రతి డివిజన్లోను కూడా జనసేన పార్టీ కార్యకర్తలని,జనసైనికులను, వీర మహిళలను కోరారు. ఈ కొత్త సంవత్సరంలో అందరం కూడా క్రమశిక్షణతో కార్యాచరణ తీసుకురావాల్సిందిగా ఈ వీడియో ద్వారా మీరందరికి తెలియజేస్తున్నామన్నారు. అందరూ కలిసి ఈ 2026 వ సంవత్సరంలో జనసేన పార్టీని ఏలూరు నియోజకవర్గం లో అతి పెద్ద శక్తిగా ఎదగడం కోసం మనం ప్రయత్నం చేయాలని, రేపు జరగబోయేటు వంటి కార్పొరేషన్ ఎలక్షన్ లో అన్ని డివిజన్స్ లో కూడా నిలబడే శక్తిని, మన బలాన్ని, మనం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో కూటమి యొక్క నిబద్ధతకు లోబడి మనంమందరం కూడా పనిచేసి రానున్నటువంటి కార్పొరేషన్ ఎలక్షన్ లో గణనీయమైన విజయాన్ని సాధిస్తామని, పవన్ కళ్యాణ్ ఆశయాలను,శ్రద్ధతో ప్రజల్లోకి తీసుకువెళ్లి పని చేసేయాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

సమాచార హక్కు చట్టము అమలులోకి వచ్చి 20 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా ఈ చట్టం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సమాచారహక్కు చట్టము అప్పీలేట్ అథారిటీ, జిల్లా అటవీ శాఖాధికారి, ఏలూరు జిల్లా, ఏలూరు పి.వి. సందీప్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారి కార్యాలయ పరిధిలో ఉన్న పౌర సమాచార అధికారులతో, సిబ్బందితో సమావేశమై సమాచార హక్కుచట్టం గురించి వివరించి పలు సూచనలు చేశారు. సమాచార హక్కుచట్టం వార్షికోత్సవములో భాగంగా ప్రజలకు మరియు సిబ్బందికి అవగాహన కార్యక్రమము సమాచారహక్కు చట్టం అనంతరం అవగాహన ర్యాలి అమీనాపేట, ఏలూరు పరిధిలో నిర్వహించినారు. ఈ కార్యక్రమమునకు ప్రజలు మరియు సిబ్బంది పౌరసమాచార అధికారులు, సిబ్బంది పాల్గోని విజయవంతము చేశారు.

### కూర్మ నాధునిగా లక్ష్మి నారాయణ స్వామి



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు దివ్యనగరంలో వేంచేసియున్న శ్రీఅష్టభుజలక్ష్మీనారాయణస్వామివారి సన్నిధిలో శ్రీధనుర్మాసవ్రతమహోత్సవముల లో భాగంగా పద్దెనిమిదవ రోజున ఆలయ అర్చకులు శ్రీ కరి పవన్ స్వామి శ్రీ స్వామివారిని కూర్మ నాధునిగా అలంకరించి ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు. శ్రీమాన్ రంగనాధ స్వామి తిరుప్పావై ప్రవచనం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బిరుదుకోట శంకర్ మరియు ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ రేపాక ప్రవీణ్ భాను, ట్రస్టు బోర్డు సభ్యులు మైగాపుల పద్మజ మరియు ధనుర్మాస కమిటీ సభ్యులు నున్న కోటి, మాజెటి రాంబాబు, మద్దుల లక్ష్మి, మామిడి బాబు ఏర్పాట్లు చేశారు.

## ఏలూరు ఆర్టీసీ డిపో నుండి 37వ రోడ్డు భద్రత మాసోత్సవాలు




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏలూరు డిపో నందు 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ఏలూరు డిపో గ్యారేజీ నందు అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఆర్టీఓ ఎస్ బి శేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ ప్రతినిత్యం రాష్ట్రవ్యాప్తంగా 55 వాహన ప్రమాదాలు బారిన పడుతున్నాయని, 23 మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. రోడ్డుమీద ప్రయాణించేటప్పుడు పూర్తి ఏకాగ్రతతో ఉండాలని సూచించారు. ఎదర వాహనాలను దాటేటప్పుడు అన్ని విధాలా చూసుకుని ముందుకు వెళ్లాలని అన్నారు. ఆర్టీసీలో మాత్రమే తక్కువ ప్రమాదాలు జరుగుతాయని ఇదే ఒరవడిని ముందు ముందు పాటించాలని తెలియజేశారు. జిల్లా ప్రజా రవాణా అధికారి ఎస్.కె షబ్నం మాటాడుతూ 2025 సంవత్సరంలో కొన్ని ప్రమాదాలు జరిగిన కొంతమందికి ప్రాణ ప్రమాదం జరిగిందని ఈ రోడ్డు భద్రత మసోత్సవాలు జనవరి నెలలోనే సంవత్సరమంతా ప్రమాదాల నివారణతో జాగ్రత్తగా ఉంటారని నిర్వహిస్తామన్నారు. దేశమంతా ఈ నెలరోజుల పాటు ఈ భద్రత మాస ఉత్సవం జరుగుతుందని ఆర్టీసీలోని కార్మికులందరికీ ఈ నెల రోజుల పాటు ఫ్యామిలీ కౌన్సిలింగ్ మెడికల్ చెకింగ్,రక్త దాన శిబిరం,ట్రైనింగ్ క్లాసులు నిర్వహించబడతాయన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతతో మెలగాలని డ్రైవింగ్ చాలా జాగ్రత్తగా చేయాలని తెలియజేశారు. ఈకార్యక్ర మంలో ఏ. ఎం . వి. ఐ. ఎస్.జగదీష్ , ఏలూరు డిపో మేనేజర్ బి. వాణి, ఎ.ఎం.టి. రజిని , పి.ఆర్ ఒ. నరసింహం, డ్రైవర్లు, మెకానికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

పోలవరం నియోజకవర్గం పోలవరం ఆర్ ఆర్‌పునరావాస గ్రామం చీడూరులో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి ఆటల పోటీలు ప్రారంభించారు. ఈ సందరరేగా కొంతసేపు క్రీడాకారులతో మైదానంలో క్రికెట్ ఆడిన కొవ్వాసు జగదీశ్వరి టీం ప్లేయర్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలుపే లక్ష్యంగా ప్రతి టీము గెలుపు కోసం క ృషి చేయాలని సూచించారు. అనంతరం శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ ఏజెన్సీ గిరిజన గ్రామాలలో యువత 20 టీం లు ఈ మెగా టోర్నమెంట్ లో పాల్గొంటున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల ప్రోత్సాహానికి ఎంతగానో క ృషి చేస్తుందని అటువంటి అవకాశాలను ప్రతి క్రీడాకారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శాప్ చైర్మన్ ఆదేశాలతో త్వరలో క్రీడా వికాస కేంద్రాలను క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకువచ్చి మంచి శిక్షణ అందించి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు క ృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. విజయ్ నాయక్, కొండ్రుకోట సర్పంచ్ పైదా. నాగరాజు, క్రీడాకారులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో మాతా, శిశు మరణాలు జీరో శాతం నమోదులో

## వైద్యులు, సిబ్బంది అత్యంత అప్రమత్తతో వైద్యసేవలు అందించాలి.

- డెలివరీ సమయంలో తల్లి గాని శిశువు గాని మరణిస్తే ఆ కుటుంబం ఎంత కలత చెందుతారో ఆలోచన చెయ్యాలి.
- జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.



ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా

జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో మాత ృ,శిశు మరణాలుపై సంబంధిత కమిటీ సభ్యులు, బాధిత కుటుంబాలు సమక్షంలో వైద్యాధికారులులు, సిబ్బందితో కలసి జిలాలో జూలై టు సెప్టెంబరు మూడు నెలలు కాలంలో మాత ృమరణాలు 1, శిశు మరణాలు 47 కేసులు వారీగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సుదీరంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో మాతృ,శిశు మరణాలు జరగకూడదనే లక్ష్యంతో పనిచెయ్యాలని ఆదేశించినను, ప్రతినెల మరణాలు నమోదు కావడంపై ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి మహిళ మూల స్తంభం అని, ఆమె చనిపోతే కుటుంబం మొత్తం చిన్నాభిన్నం అవుతుందని అన్నారు. పిల్లలకు విద్యకు దూరం కావడం తదితర ఎన్నో సమస్యలు తలెత్తుతాయని అన్నారు. జిల్లాలో మాతృ, శిశు మరణాలు జీరోశాతం ఉండేలాగా కృషిచెయ్యాలని అన్నారు. బాధిత కుటుంబ సభ్యులతో కూడా స్వయంగా మాట్లాడి వివరాలను తెలుసుకున్నామని అన్నారు. కొన్ని కేసులలో ప్రైవేటు హాస్పిటల్స్ గర్భిణికి ప్రసూతి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలలో నిర్లక్ష్యం చేయవద్దని, ప్రతి కేసును చాలెంజీగా తీసుకుని తల్లి,బిడ్డ క్షేమంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సాధారణ ప్రెగ్నెన్సీ కేసును ఎలా ట్రీటు చెయ్యాలి, హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసును ఏ విధంగా ట్రీటు చెయ్యాలి అనే వ్యత్యాసాన్ని పూర్తిగా కేసును స్టడీ చేసుకున్న తర్వాతనే వైద్యాన్ని అందించాలని సూచించారు. వారికి అనుకూలంగా లేని కేసులను వేరే హాస్పిటల్స్ కు సకాలంలో రిఫర్ చెయ్యాలని సూచించారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసుల్లో చివరివరకు వేచి చూడకుండా గర్భం దాల్చిన నాటి నుండే ఎక్కువ జాగ్రత్త తీసుకోవాలని, ఒకవేళ గర్భవతి అయితే ఇబ్బంది ఉన్నప్పుడు వారికి ముందుగానే అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఏ తల్లి కూడా బిడ్డకు జన్మనిచ్చి చనిపోకూడదని, జన్మించిన ప్రతి బిడ్డ ఆరోగ్య వంతంగా పెరిగేందుకు వైద్యులు క ృషి ఎంతో అవసరమన్నారు. గర్భిణీ స్త్రీలకు, రోగులకు సేవాభావంతో ఉన్నతమైన వైద్యసేవలు అందించాలని అన్నారు. నెలలు నిండని పిల్లలు ముందుగా డెలివరీలు ఎందుకు అవుతున్నాయని వైద్యనిపుణులు, వైద్యులు అధ్యయనం చెయ్యాలని అన్నారు. స్కానింగు చేసినప్పుడు శిశువుకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే ముందుగానే తగు వైద్యసేవలు అందించాలన్నారు. పిల్లలు పుట్టినప్పుడు తల్లి పాలు ఇచ్చేవిధానం, ఆరోగ్య గుణాలుపై తదితర విషయాలను బాలింతలకు అవగాహన కల్పించాలని జిల్లా ఐసిడియస్ పిడిని జిల్లా కలెక్టరు ఆదేశించారు. జిల్లా ప్రధాన హాస్పిటల్ లో పుట్టిన శిశువులకు తగు జాగ్రత్తలు, వైద్యసేవలు అందించుటకు కావలసిన అధునాతన పూర్తిస్థాయిలో ఎక్యూప్మెంటు కావలసినవి నివేదిక ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.పి.జె. అమ ృతం, డిసిహెచ్ ఎస్ డా. బి.పాల్ సతీష్ కుమార్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.యు.శోభ, ఐసిడిఎస్ పిడి పి.శారద, వైద్య నిపుణులు డా.లావణ్య, డా.సుజాత, డా.కళ్యాణ్, డా.అచ్యుతరామయ్య, డా.సుధాకర్, ప్రభుత్వ, ప్రవేటు వైద్యులు, కమిటీ సభ్యులు, డిపిహెచ్ యన్ వో బి.జ్యోతి, ఏయన్ యంలు, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, ఆయా కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణదేవరాయల విషయంలో అపచారం

- మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి క్షమాపణ చెప్పాలి
- రావులపాలెం ఘటనపై తీవ్ర ఆగ్రహం
- కుల విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నమంటూ విమర్శలు.
- తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

రావులపాలెం – కాపు కులస్తులు దైవంగా ఆరాధించే శ్రీకృష్ణదేవరాయల చిత్రపటాన్ని కింద పడేసి, కాలితో తన్నిన ఘటన పట్ల కొత్తపేట మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి తక్షణమే విచారం వ్యక్తం చేసి క్షమాపణ చెప్పాలని పలువురు నాయకులు, సంఘ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ముత్యాల బాబ్జి మాట్లాడుతూ, రావులపాలెంలో శ్రీకృష్ణదేవ రాయల విగ్రహ ఏర్పాటు అంశంపై ఎప్పటి నుంచో ప్రజల్లో డిమాండ్ ఉన్నప్పటికీ, గత వైసీపీ ప్రభుత్వం దీనిపై సానుకూలంగా స్పందించలేదనే విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలిస్తున్న దశలో ఉండగానే, విగ్రహ ఏర్పాటు కోసం నిర్ణయించిన స్థలంలో జగ్గిరెడ్డి అభ్యంతరకరంగా వ్యవహరించి రాయలవారి చిత్రపటాన్ని కిందికి లాగివేసినట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఘటన ఆయన రాజకీయ వ్యవహార శైలికి అద్దం పడుతోందని విమర్శకులు పేర్కొన్నారు. రాజకీయ ప్రత్యర్థి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కావచ్చుని, కానీ ఆయన కులాన్ని లక్ష్యంగా చేసుకుని వ్యవహరిస్తున్నారా అనే అనుమానాలకు జగ్గిరెడ్డి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, జరిగిన ఘటనపై విచారం వ్యక్తం చేయకపోగా, మధ్యలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం, భగవాన్ హనుమాన్ విగ్రహాన్ని తీసుకువచ్చి కులాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. విగ్రహాల ఏర్పాటు విషయంలో జగ్గిరెడ్డి వైఖరి ఏమిటో స్పష్టంగా చెప్పాలని, కూడళ్లలో విగ్రహాల ఏర్పాటుకు పూర్తిగా వ్యతిరేకమా? లేక శ్రీకృష్ణదేవరాయల విగ్రహం విషయంలోనే అభ్యంతరమా? అనే విషయాలపై ప్రజలకు సమాధానం ఇవ్వాలని వారు ప్రశ్నించారు. అధికారంలో ఉన్న సమయంలో రావులపాలెం గ్రామాన్ని తన అడ్డాగా మార్చుకుని ఇష్టానుసారం వ్యవహరించారని, అసెంబ్లీ ఎన్నికల్లో రావులపాలెంలో టీడీపీకి వచ్చిన భారీ మెజార్టీని జీర్ణించుకోలేక గత 18 నెలలుగా ప్రతి అంశాన్ని సమస్యగా మార్చి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఇదే తరహాలో గతంలో ఆయన తండ్రి చిర్ల సోమసుందర రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కాపు ఉద్యమాన్ని అణిచివేయాలనే దృక్పథంతో జరిగిన పోలీస్ చర్యలు ఉద్యమంగా మారి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి దారితీసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అదే తరహా వైఖరితో కాపు కులం పట్ల వ్యవహరిస్తే, అది వైసీపీ రాజకీయ భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. వైసీపీలో తన స్థానాన్ని నిలబెట్టుకోవడానికి చేస్తున్న ఈ చర్యలు సమాజానికి హానికరమని పేర్కొంటూ, కొత్తపేట నియోజకవర్గ ప్రజలు మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి వ్యవహార శైలిపై ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సరిహద్దులో పోలవరం జిల్లా బోర్డు ఏర్పాటు




ప్రజాభూమి ప్రతినిధి–ఎటపాక

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజన చేపట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా రంపచోడవరం జిల్లా కేంద్రంగా పోలవరం జిల్లాను ఏర్పాటు పనులు వేగవంతం చేశారు. దీంతో ఎటపాక మండల సరిహద్దులోని తెలంగాణ – ఆంధ్రా సరిహద్దులో 30వ జాతీయ రహదారి వద్ద ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు అల్లూరి సీతారామరాజు జిల్లాగా ఉన్న చింతూరు డివిజన్ ప్రస్తుతం ఈ బోర్డు ఏర్పాటు చేయడం వల్ల జిల్లా మార్పు జరిగినట్టు వాహనదారులతో పాటు స్థానికులు తెలుసుకుంటున్నారు. ఎటపాక మీదుగా ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర ఒడిశా రాష్ట్రాల తో పాటు తెలంగాణ వెళ్లేందుకు వాహన రాకపోకలు సాగిస్తుంటారు. సరిహద్దులో బోర్డు ఏర్పాటుచేయడం వల్ల అవగాహన పెరుగుతోందని పలువురు చెబుతున్నారు.

# రెవెన్యూ పరంగా వైసీపీ పాలనలో జరిగిన తప్పులను సరిచేస్తున్నాం

## పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్, ఎమ్మెల్యే బండారు

ప్రజా భూమి ప్రతినిధి–ఆత్రేయపురం

ఆత్రేయపురం – రెవెన్యూ పరంగా వైసీపీ పాలనలో జరిగిన తప్పులను సరిదిద్దుతూ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం మండలం ఆత్రేయపురం గ్రామంలో శుక్రవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ గ్రామ సభలు, పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, కొత్తపేట ఆర్డీఓ పి. శ్రీకర్, దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆకుల రామకృష్ణలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, వైసీపీ పాలనలో చేసిన అవకతవకల వల్ల రెవెన్యూ పరంగా లక్షలాది సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. గత ప్రభుత్వం పాస్ పుస్తకాల పంపిణీ, సర్వేలు పేరుతో ప్రజల రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి సామాన్యులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని విమర్శించారు. రైతుల హక్కులను కాలరాసేలా, పట్టాదారు పాస్ పుస్తకాలపై తన ఫోటోలు ముద్రించి ఇచ్చిన తీరు అన్యాయమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. గత పాలనలో సంక్లిష్టంగా మారిన రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ మంత్రి నేతృత్వంలో గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా, గత ఏడాది ఆత్రేయపురంలో నిర్వహించిన పడవల పోటీలు మంచి పేరు తెచ్చాయని గుర్తు చేస్తూ, ఈ ఏడాది జిల్లా కలెక్టర్, టూరిజం శాఖ సహకారంతో రూ.1 కోటి నిధులు, దాతల సహకారంతో మరింత ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మం లో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాజ ముద్రలతో పాస్ బుక్‌లు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

ప్రభుత్వ రాజ ముద్రల తో భూముల పాస్ బుక్ లను రైతులకు అందించే చర్యలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంక టేశ్వరరావు పేర్కొన్నారు. తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామం లో శుక్రవారం కొత్త పాస్ బుక్ ల పంపిణీకి రెవెన్యూ అధికారులు శ్రీకారం చుట్టారు. ఈ సందరరేలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుష్మిత మాట్లాడుతూ రీ – సర్వ్ పూర్తి చేసిన భూములకు గతంలో ఇచ్చిన పాస్ బుక్ లు స్థానే కొత్త పాస్ బుక్ లు ఇస్తున్నట్లు తెలిపారు. సొసైటీలలో, బ్యాంక్ ల్లో కొదువ పెట్టిన పాస్ బుక్ లు నిమిత్తం వేలి ముద్రలు తీసు కోవటం ద్వారా అందిస్తామన్నారు. ఎమ్మెల్యే ముప్పిడి మాట్లాడుతూ గతం లో జగన్ ప్రభుత్వం జారీ చేసే బుక్స్, పత్రాలు పై నిబంధనలకు వ్యతిరేకంగా తన ఫోటోలు వేసుకున్నారని గుర్తు చేశారు. తాళ్లపూడి తహసీల్దార్ లక్ష్మీ.లావణ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 9 వ తేదీ వరకు ప్రతి గ్రామం లో షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు ద్వారా అందిస్తామని పేర్కొన్నారు. ముందుగా ఎమ్మెల్యే ముప్పిడి, ఏ.ఎం.సి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, ఆర్డీవో రాణి సుష్మిత లు స్థానిక సొసైటీ అధ్యక్షులు టీడీపీ నాయకులు నామా కొండ బాబు లు సమక్షం లో న్యూ ఇయర్ కెకు కట్ చేశారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు సిద్దా దుర్గారావు, నామం పరమేశ్వరరావు ఇందుగుల రామకృష తదితరులు హాజరయ్యారు.




## పెనుయెల్ చర్చి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ ఊర్మిళా దేవి దంపతులు



ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం మండలం విలసవిల్లి గ్రామం భీమ్ నగర్ పెనుయెల్ ప్రేయర్ హౌస్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ సలాది ఊర్మిళ దేవి వైఎస్సార్ సిపి గ్రామ కమిటి అధ్యక్షులు సలాది సతీష్ స్థానిక సంఘ కాపరి టి కే వి ప్రసాద్ సంఘ సభ్యులు పెట్టా బాలాజి . వజ్రపు లారెన్స్ ' తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

మండలం.లోని అన్నదేవరపేట హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న 80 మంది విద్యార్థులకు అదనపు క్లాసులు సందర్భంగా స్నాక్స్ గా అరటి పళ్ళు, కర్ర పెండలం దుంపలును ప్రక్కిలంక కు చెందిన కూన రామ్ చరణ్ అనే ఈశ్వర్ మెడికల్ ప్రతినిధి అందించారని మానవతా అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా స్నాక్స్ అందజేసే వారు ఎవరైనా ఉంటే స్కూల్ హెచ్ఎం రాధిక సంప్రదించ వలసిందిగా తెలియజేశారు.

# ఆలయాల అభివృద్ధికి సహకరిద్దాం ఎమ్మెల్యే ముప్పిడి

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

రానున్న పుష్కర సమయంలో దేవాలయాల అభివృద్ధికి సహకారం అందిస్తానని, ప్రతిపాదన రూపంలో యివ్వాలని, పలువురు తాళ్లపూడి గ్రామస్థులు ఆలయాల అబివృద్ధి, గీతా భవనం ఆభివ ృద్ధి చేయాలని కోరిన సందర్భంగా కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు హామీ ఇచ్చారు. తాళ్లపూడి గ్రామంలో స్థానిక శివాలయం లో ఆర్చక ప్రముఖులు జంధ్యాల గంగాధర శాస్త్రీ చేపట్టిన ద్వాదశ జ్యోతిర్లింగ రుద్రయాగం మహెూత్సవం ప్రారంభానికి జ్యోతిప్రజ్వలన లో ఎమ్మెల్యే ముప్పిడి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాళ్లపూడి వచ్చిన ఎమ్మెల్యేకు పూర కుంభం తో ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎమ్మెల్యే ను మంత్రిగా చూడాలని, కొవ్వూరు ఎమ్మెల్యేకు ఆ సంప్రదాయం ఉందని కె. రామచంద్ర మూర్తి అభిప్రాయం వ్యక్తం చేశారు. గంగాధర శర్మ, అశ్వని, రమేష్ లు అతిధులు ను సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఏ.ఎం.సి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి నామన పరమేస్, మండల టీడీపీ అధ్యక్షులు సిద్దా దుర్గా ప్రసాద్, నాయకులు ఉడతా వీరేంద్ర, ఆర్యవైశ్య ప్రముఖులు జనార్దన్, తాళ్లపూడి ఆర్యవైశ్య మహిళ అధ్యక్షురాలు కొందూరి లక్ష్మీ, బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు కుచిభట్ల ప్రసాద్, ఇండోమెంట్ ఈ.ఓ వెంకటేశ్వర రావు, రైస్మిల్లర్లు జి.సూరిబాబు, కె.రామచంద్ర మూర్తి, కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## పోలవరం జిల్లా ఏర్పాటు పట్ల హర్షం

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.



రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేయ టం పట్ల కూటమి ప్రభుత్వానికి అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, నియోజకవర్గ ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవికి తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు మామిడి రాజు, మండల ప్రజల తరఫున అభినందనలు తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మన్యం ప్రజల సమస్యలను అనేక సార్లు ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ఇక్కడ నాయకత్వం ప్రజా ప్రతినిధులు పలుమార్లు అడగడం ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు స్పందించటం ఇచ్చిన హామీని నిలబెట్టుకొని రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.

## పలువురు నేతలకు శుభాకాంక్షలు తెలిపిన సొసైటీ అధ్యక్షులు: బొండా

ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు



కాజులూరు మండలం కోలంక సొసైటీ చైర్ పర్సన్ బొండ వెంకట నరసింహ నాయుడు పలువురు కూటమి శ్రేణులతో కలిసి పలువురు ప్రజాప్రతినిధులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ మేరకు వీరుఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకుని జనసేన పార్టీ కాజులూరు మండల అధ్యక్షుడు బొండా వెంకన్న , కోలంక సొసైటీ చైర్పర్సన్ బొండా వెంకట నరసింహ నాయుడు లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వసంశెట్టి సుభాష్ , రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ,గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్టు చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ , వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ తదితర కూటమి నేతలను కలిసి శాలువా కప్పి, బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

## ప్రతి ఉద్యోగి చేతిలో యూటీయఫ్ డైరీ ఉండాలి




ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.

ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యలు పరిస్కారం కావాలంటే ప్రతి ఉద్యోగి చేతిలో యూటీ యఫ్ డైరీ ఉండాలనీ, ఉద్యోగుల దైనందిన సమస్యల పరిస్కారానికి డైరీ ఎంతో తోడ్పాటునిస్తుందనీ, యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు యస్ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల యూటీఎఫ్ నాయకులు స్తానిక మండల తహసీల్దార్ వై సరస్వతి నీ మర్యాద పూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసీ యూటీఎఫ్ డైరీ మరియు క్యాలెండర్ను ఆమెకు అందించారు. ఈ సందరరేగా జిల్లా సహాధ్యక్షుడు మాట్లాడుతూ యూటీఎఫ్ డైరీలో సమాజానికి ఉపయోగపడే అతి ముఖ్యమైన సమాచారం పొందుపర్చడం జరిగిందనీ, అందుకు ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు కె వెంకట్, ప్రధాన కార్యదర్శి ఎన్ జగదీష్. మండల ఆడిటర్ ఎన్ రామకృష్ణ, యూటీఎఫ్ ఐక్య ఉపాధ్యాయ పత్రిక మండల కార్యదర్శి ఏ రాము, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు ప్రమాదం జరిగిందన్న ప్రచారం అవాస్తవం
## కయాకింగ్‌లో జరిగిన స్వల్ప ఘటనపై దుష్ప్రచారాలు వద్దు
## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ప్రజాభూమి ప్రతినిధి–ఆత్రేయపురం

ఆత్రేయపురం – డ్రాగన్ పడవల పోటీల ప్రచారంలో భాగంగా నిర్వహించిన కయాకింగ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్‌కు ప్రమాదం సంభవించిందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఖండించారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో ఆత్రేయపురంలో జరగనున్న డ్రాగన్ పడవల పోటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఆర్డీఓ పి. శ్రీకర్, డీఎస్పీ మురళీమోహన్, తాను కలిసి పులిదిండి నుంచి తాడిపూడి వంతెన వరకు పడవ ప్రయాణం నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ సందరరేగా గతంలో కయాకింగ్‌లో శిక్షణ పొందిన జిల్లా కలెక్టర్ స్వయంగా పడవను నడిపారని చెప్పారు. ప్రయాణ సమయంలో పడవ కొద్దిగా స్కిడ్ కావడం జరిగిందని, వెంటనే కలెక్టర్ స్వయంగా తిరిగి పడవను అధిరోహించి కయాకింగ్ కొనసాగించారని వివరించారు. ఇలాంటి ఘటనలు కయాకింగ్‌లో సహజమని స్పష్టం చేశారు. డ్రాగన్ పడవల పోటీలకు ప్రచారం కల్పించాలనే ఉత్సాహంతో కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలను ఉత్తేజపరిచారని, అనంతరం రెవెన్యూ సదస్సు, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కావున ఈ అంశంపై అనవసర దుష్ప్రచారాలకు తావివ్వవద్దని ఆయన ప్రజలను కోరారు.

## క్యూ ఆర్ కోడ్ రాజ ముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం

రాజ ముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఉప్పలగుప్తం గ్రామంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. శుక్రవారం ఉప్పలగుప్తం గ్రామం అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నందు జరిగిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ భూమి తాలూకు సర్వే నెంబరు మరియు భూమి కొలతలుతో కూడిన వివరాలు ఈ పాస్ బుక్ లో ఉంటాయని, తన భూమి ఎంత ఉన్నది ఏ కొలతలతో ఉన్నది ఎక్కడ ఉన్నది క్యూ ఆర్ కోడ్ తో సహా ఈ పాస్ బుక్ లో ముద్రించడం జరిగిందని తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరిగేలా నానాజీ, మాజీ జడ్పిటిసి దేశంశెట్టి లక్ష్మినారాయణ, చిక్కం ఉమేష్, చిక్కం భీముడు, చిక్కం సూర్యమోహన్, చిక్కం కాసు పెద్దబాబు ఎంపీటీసీ వంగా గిరిజ కుమారి ఆకుల సూర్యనారాయణమూర్తి మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## నామా కొండబాబు ఆధ్వర్యంలో తాడిపూడి అభివృద్ధికి కృషి

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి



గత ప్రభుత్వం అభివృద్ధికి అసలు దృష్టి పెట్టలేదని, దశలవారీగా తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో అభివ ృద్ధికి తను పూర్తి స్థాయి క ృషి చేస్తున్నట్లు, దీని లో భాగంగానే ఉపాధి హామీ నిధుల నుండి 8 లక్షలతో గ్రామం లో రెండు చోట్ల సి.సి. వేస్తున్నట్లు తెలిపారు. దీనికి గాను ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. సొసైటీ అధ్యక్షులు నామ కొండబాబు తాడిపూడి గ్రామ అభివ ృద్ధికి చేస్తున్న క ృషి ఈ సందరరేగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమం లో కొవ్వూరు ఆర్డీఓ రాణి సుస్మిత, తాళ్లపూడి తహసీల్దార్ లక్ష్మీలావణ్య, ఆర్ ఐ, ఏ.పి.ఓ, నాయకులు ఏ.ఎం.సి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, నామన పరమేష్, మండల టీడీపీ నాయకులు సిద్ద దుర్గాప్రసాద్, సొసైటీ అధ్యక్షులు నామన కొండబాబు, చెన్నా సత్యనారాయణ, మండల బిజెపి ఇందుగుల రామక ృష, ఉడత వీరేంద్ర, అన్నమరెడ్డి రమణ, కూచిపూడి గణపతి, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

శనివారం 03 జనవరి 2025


## ఉపాధ్యాయ సంక్షేమమే ఎస్ టి యు లక్ష్యం



ప్రజాభూమి, ఎన్ పీ కుంట

ఎస్ టి యు డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ రాష్ట్రోపాధ్యాయ సంఘం రూపొందించిన డైరీ, జీవో పుస్తకం మరియు క్యాలెండర్ ను స్థానిక మండల వనరుల కేంద్రం నందు ఎంఈఓ లు గోపాల్ నాయక్, సుబ్బిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రకాల జీవోలు, ఉపాధ్యాయ సంబంధ సమాచారంతో కూడిన ఎస్టియు డైరీ ఉపాధ్యాయ లోకానికి బాగా ఉపయోగపడుతుందని అన్నారు. డైరీలో పొందుపరిచిన అనుబంధ సమాచారం ఉపాధ్యాయులకే కాకుండా మిగిలిన ఉద్యోగులకు కూడా ఉపయోగపడే సమాచారం పొందుపరచడం శుభ పరిణామమన్నారు. అంతేకాక ఉపాధ్యాయ, విద్యారంగ సంక్షేమం కోసం ఎస్టియు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అందరం కలిసి కృషి చేద్దామన్నారు. సమస్యల పట్ల,జీవోల పట్ల పూర్తి అవగాహన కలిగిన నాయకులు ఎస్టీయులో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ జవహర్, జిల్లా ఉపాధ్యక్షులు రామాంజినేయులు, వెంకటేశ్వర్లు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ధనంజయ రెడ్డి, రమేష్, మురళి, శివయ్య, సందీప్, శ్రీనివాసులు రెడ్డి, శంకర్ రెడ్డి , రమణయ్య, నాగేంద్ర, కుల్లాయప్ప,పూర్ణానంద రెడ్డి, హబీబుల్లా, మోహన, శివకుమార్,రున, జ్యోతి, లక్ష్మి పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం- రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రైతులను అన్ని విధాలా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పేర్కొన్నారు. శుక్రవారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని కిరికెరలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులను ఆదుకోవడానికి అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా పంటల సాగు కోసం అవసరమైన విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులను సబ్సిడీ ధరలపై అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే పంటల సాగు కోసం ఉపయోగించే అత్యాధునిక వ్యవసాయ పనిముట్లను రాయితీ ధరపై అందజేస్తున్నట్లు తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధర అందించాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను అర్హత కలిగిన వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మండలం టీడీపీ కన్వీనర్ హెచ్.ఎన్.రాము, మాజీ ఎంపీటీసీలు అంజి, ఆంజనేయులు, ప్రకాష్, మదన్ గోపాల్ రెడ్డి, ముస్తఫా, మూర్తి, సుధాకర్ రెడ్డి, బసప్ప తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు

### రహదారి నిర్మాణానికి భూమిపూజ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ పేర్కొన్నారు. నిపట్టణంలోని 19వ వార్డులో నూతన రహదారి నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. ఇటీవల విడుదలైన రూ.92.50 కోట్ల నిధుల్లో రూ.20 లక్షలతో ఈ రహదారిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చాలా సంవత్సరాల నుండి రహదారి గుంతలు పడి పాదాచారులకు, వాహనదారులకు రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా మారిందని, వర్షాలు పడినప్పుడు రహదారి మొత్తం బురదమయం అవుతుందని, ఇకపై అలాంటి ఇబ్బంది లేకుండా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నేతృత్వంలో త్వరలోనే నూతన రహదారులు, కాలువలు తదితర పనుల నిర్మాణం చేపట్టి హిందూపురం అభివృద్ధి పురంగా మారుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, వార్డు ఇంచార్జి హనుమంతు, టీడీపీ నాయకులు మోదా శివ, అమరనాథ్, వాసు, దుర్గా నవీన్, ఇందాద్, ప్రసాద్, నరేంద్ర, మారుతి, అశ్వర్త, రామకృష్ణ, వెంకట రామప్ప, బాలాజీ కాలేజ్ ప్రిన్సిపాల్ వీరభద్రప్ప, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని బెంగుళూరు రోడ్డులో వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం న్యాయవాదులు ఇందాద్, వన్నేరువప్ప, శివశంకర్ ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించారు. తొలుత దేవాలయంలో మూలవిరాట్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా మంగళహారతి అనంతరం తీర్థ ప్రసాద వినియోగం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, అయ్యప్ప మాలలో ఉన్న భక్తులకు అన్నదానం చేయడం పుణ్యకార్యంగా పేర్కొన్నారు. ఇందులో భాగంగా న్యాయవాదులను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జేవి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాతా, శిశు అసుపత్రిలో తప్పని కాన్పు కష్టాలు..!!

- నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిన ప్రభుత్వ వైద్యం
- 5మంది వైద్యులు ఉండాల్సిన చోట ఇద్దరే
- పీడిస్తున్న గైనకాలజిస్టుల కొరని-కాన్పు కోసం వస్తే రెఫర్ చేస్తున్నారు...
- విధిలేని పరిస్థితిలో ప్రైవేట్ అస్పత్రులకు పరుగులు







ప్రజాభూమి, హిందూపురం టౌన్

కాన్పు అనేది ప్రతి తల్లికి ఆనంద ఘట్టం కావాలి. అయితే హిందూపురంలో అది బాధగా మారుతోంది. తల్లి, శిశు భద్రతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత. ఈ దిశగా తక్షణ చర్యలు చేపట్టకపోతే పరిస్థితులు మరింత దిగజారే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం మాతా, శిశు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని చెబుతున్నా, హిందూపురం మాతా శిశు అసుపత్రిలో పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. క్షేత్రస్థాయిలో సదుపాయాల అభివృద్ధి, సిబ్బంది నియామకాల్లో తీవ్ర నిర్లక్ష్యం కొనసాగుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తక్షణమే అదనపు వైద్యులు, నర్సులను నియమించాలి. మౌలిక వసతులను మెరుగుపరచాలి. మందులు, పరికరాల సరఫరాను నిరంతరం కొనసాగించాలన్న డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి.నిప్రభుత్వాసుపత్రుల్లో కాన్పు సురక్షితం. ఒక్క పైసా ఖర్చు లేకుండా పేదలు ప్రభుత్వాసుపత్రుల్లోనే కాన్పులు చేయించుకోవాలని ప్రభుత్వం ప్రకటనలు చేస్తుంటే అందుకు భిన్నంగా హిందూపురం జిల్లా ఆస్పత్రిలో పరిస్థితులు నెలకున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో పురుటి నొప్పులతో గర్భిణులు కాన్పు కోసం జిల్లా ఆస్పత్రికి వస్తే, గైనకాలజిస్టులు కొరత వెంటాడుతోంది. 5 మంది గైనకాలజిస్టులు అవసరం ఉంటే కేవలం ఒక్కరు మాత్రమే ఉన్నారు. వీరు అందరికి న్యా యం చేయలేక కొంత మందిని వేరే ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నారు. దీంతో విధిలేని పరిస్థితుల్లో ప్రైవేట్ ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. అక్కడ కాన్పు కోసం వేలకు వేలు ఖర్చు చేస్తున్నారు. దీనికి కారణం గైనకాలజిస్టుల కొరతే. హిందూపురం జిల్లా ఆస్పత్రిలో స్థాయికి ఇక్కడి కాన్పుల విభాగంలో 5 మంది క్ష్మ సం బంధిత వైద్య నిపుణులు ఉండాలి. అయితే ప్రస్తుతం ఇద్దరే కాన్పుల విభాగంలో వైద్యసేవలు అందిస్తున్నారు. ఈ విభాగంలో సివిల్ సర్జన్ ఒకరు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లు ముగ్గురుతో క్ష్మల ప్రత్యేక వైద్య నిపుణులు ఉండాల్సి ఉంది. మాతా,శిశు ఆసుపత్రి జాతీయ అరోగ్య మిషన్ నడుస్తోంది. దీని కోసం జాతీయ ఆరోగ్య మిషన్ తరపున 5 మంది గైనకాలజిస్టుల పోస్టులు భర్తీ చేస్తే, రాష్ట్ర వైద్య ఆరోగ్య విధాన పరిషత్ తరపున మరో ముగ్గురు మొత్తం 8 మంది ఉంటారు. అయితే ప్రస్తుతం జాతీయ ఆరోగ్య మిషన్ తరపున ఒక్కరు కూడా లేరు. ఉన్న ఇద్దరు ఒకరు నైట్ డ్యూటీ ఓపి చూసి వెళతారు. దీంతో పని భారం ఇద్దరిపై ఎక్కువగా పడుతోంది. పని భారంతో ఉన్న ఇద్దరు వైద్యులు దీర్ఘకాలిక సెలవులో వెళ్ళడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇందులో ఎవరు సెలవులో వెళ్లినా మాతా, శిశు ఆసుపత్రిలో అందే అరకొర సేవలు సైతం అందక గర్భిణీలు ఇబ్బందులు పడుతు కాన్పు కోసం ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి ఉంటుంది. జిల్లా కలెక్టర్ తో పాటు వైద్య విధాన పరిషత్ అధికారులు ప్రస్తుతం హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలస్టుల పోస్టులను భర్తీ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో ఏరియా ఆసుపత్రుల్లో గైనకాలస్టులు ఉంటే వారిని డిప్యూటేషన్ విధానంలో ఇక్కడికి బదిలీ చేస్తే మాతా, శిశు ఆసుపత్రిలో గర్భిణీలకు నాణ్యమైన వైద్య సేవలు అందే అవకాశాలు ఉన్నాయి.నినికాన్పుల కన్నా రెఫర్ల సంఖ్య ఎక్కువ..నిహిందూపురం జిల్లా ఆస్పత్రిలోని మహిళా విభాగం ఓపీకి సరాసరి రోజుకు వంద మందికి పైగా రోగులు వస్తుంటారు. అదే విధంగా గతంలో కాన్పుల విభాగంలో నెలకు 250కి పైగానే కాన్పులు జరిగేవి. అందులో సుమారు 60 దాకా శస్త్రచికిత్సల కాన్పులు జరిగేవి. అయితే గైనకాలజిస్టుల కొరత కారణంగా కాన్పుల సంఖ్య తగ్గే అవకాశాలు ఉన్నాయి. ఈ సంవత్సరం జనవరి నెల నుంచి జరిగిన కాన్పుల గణాంకాలను పరిశీలిస్తే జనవరిలో 516 మందిని కాన్పు కోసం అసుపత్రిలో అడ్మిషన్ కాగా 118 మంది సాధారణ కాన్పులు, 69 సిజేరియన్ మొత్తం 187 కాన్పులు జరిగాయి. మిగిలిన వారిని రెఫర్ చేశారు. అదే విధంగా ఫిబ్రవరి 470 మందికి గాను 126 సాధరణ కాన్పులు, 78 సిజేరియన్ మొత్తం 204 కాన్పులు జరిగాయి. మార్చిలో 457 మందికి గాను 122 సాధారణ కాన్పులు, 51 సిజేరియన్ మొత్తం 173 కాన్పులు జరిగాయి. ఏప్రిల్ లో 423 మందికి గాను 128 సాధారణ కాన్పులు, 31 సిజేరియన్ మొత్తం 160 కాన్పులు జరిగాయి. మే లో 377 మందికి గాను 109 సాధారణ కాన్పులు చేశారు. సిజేరియన్ 19 మొత్తం 128 కాన్పులు జరిగాయి. జూన్ లో 404 మందికి గాను 149 సాధారణ కాన్పులు, సిజేరియన్ కాన్పులు 32 మొత్తం 181 కాన్పులు జరిగాయి. జూలైలో 345 మందికి గాను 105 సాధారణ కాన్పులు, సిజేరియన్ కాన్పులు, 30 మొత్తం 136 కాన్పులు జరిగాయి. ఆగస్టులో 271 మందికి గాను 130 సాధారణ కాన్బులు, సిజేరియన్ కాన్పులు 28 మొత్తం 159 కాన్పులు జరిగాయి. సెప్టెంబర్ లో 346 మందికి గాను 142 సాధారణ కాన్పులు, సిజేరియన్ కాన్పులు 51 మొత్తం 194 కాన్పులు జరిగాయి. అక్టోబర్ లో 319 మందికి గాను 140 సాధారణ కాన్పులు, సిజేరియన్ కాన్పులు 39 మొత్తం 179 కాన్పులు జరిగాయి. నవంబర్ లో 289 మందికి గాను 138 సాధారణ కాన్పులు, సిజేరియన్ కాన్పులు 47 మొత్తం 185 కాన్పులు జరిగాయి. దీనిని బట్టి చూస్తే ప్రభుత్వాసుపత్రిలో జరిగిన కాన్పుల కన్నా రెఫర్ చేసిన సంఖ్య ఎక్కువగా ఉంది. వీటితో పాటు ఆసుపత్రికి వచ్చిన రోగులను వచ్చినట్లే రెఫర్ చేసిన సంఖ్య చూస్తే ఇక్కడ నమోదు చేయరు దానిని బట్టి చేస్తే మాతా,శిశు ఆసుపత్రి కేవలం టోల్ గేట్ తరహా ఉన్నట్లు తెలుస్తోంది. వైద్యులు కొరత ఉండడంతో రాత్రివేళ వైద్యులు అందుబాటులో లేకపోవడంతో కాన్పుల కోసం రాత్రి వేళల్లో జిల్లా ఆస్పత్రికి వస్తే రెఫర్ చేయడం పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాన్పు నొప్పులు ఎప్పుడు వస్తాయో తెలియదు, రాత్రివేళల్లో నొప్పు లతో జిల్లా ఆస్పత్రికి వస్తే కనీసం చూసేవార ఉండరని, ఏదో ఒకటి చెప్పి వేరే అస్పత్రులకు రెఫర్ చేస్తున్నారని వారి సంబంధీకులు చెబుతున్నారు. బీపీ ఎక్కువగా ఉంటే తగ్గించేందుకు ఇంజెక్షన్లు కూడా లేవని వాపోతున్నారు. ఏవేవో సాకులు చెప్పి వేరే ఆస్పత్రులకు పంపుతున్నారని అరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత ఉన్నతాధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గైనకాలజిస్టులను నియమించాలని కోరుతున్నారు.నినిసమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం- డాక్టర్ రాజగోపాల్, జిల్లా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్నిజిల్లా ఆస్పత్రిలో గైనకాలజిస్టు ఇద్దరు ఉన్నారు. నిబంధనల మేరకు ఇంకా 6 మంది అవసరం ఉంది. గైనకాలజిస్టులు లేకనే కాన్పుల సంఖ్య తగ్గింది. ఉన్న ఇద్దరు వైద్యులతోనే కాన్పులు చేస్తున్నాం. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాను. గైనకాలజిస్టులను ఏర్పాటు చేస్తామని చెబుతున్నారు. త్వ రలోనే సమస్య పరిష్కారం అవుతుంది.నినిజిల్లా కలెక్టర్ దృష్టి సారించాలి-జెడ్పి శ్రీనివాసులు, సిపియం జిల్లా నాయకులునిహిందూపురం ఆసుపత్రికి జిల్లా స్థాయి హెదా ఉన్నప్పటికి జిల్లా స్థాయి సౌకర్యాలు లేవు. ముఖ్యంగా మాతా,శిశు విభాగంలో గైనకాలజిస్టుల కొరత తీవ్రంగా ఉండడంతో కాన్పుల కోసం వచ్చే గర్భిణీలు ఇబ్బంది పడుతున్నారు. పూర్తి స్థాయిలో వైద్యులు లేక పోవడంతో ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. వెంటనే గైనకాలజిస్టులను నియమించే దిశగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో సిపియం తరపున పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమాల చేపడుతామన్నారు.

## ఆత్మవిశ్వాసంతో క్రీడల్లో రాణించాలి ని-రాష్ట్రస్థాయి అంధుల క్రికెట్ పోటీలు ప్రారంభం





ప్రజాభూమి, హిందూపురం టౌన్

విభిన్న ప్రతిభావంతులు తమ అంగవైకల్యంతో నిరుత్సాహానికి గురికాకుండా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. నిలూయిా బ్రెయిలీ 217 వ జయంతి సందర్భంగా రాష్ట్రస్థాయి అంధుల క్రికెట్ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. తొలుత లూయిబ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రెండు రోజులపాటు ఈ క్రికెట్ పోటీలను మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం, ఎన్.డి.జి.ఎన్. క్రీడా మైదానంలో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రం నలుమూలల నుండి 7 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. అంధులు పరస్పరం ప్రోత్సహించుకునే తత్వం క్రీడల ద్వారా సాధ్యమని, దాని ద్వారా అంధులు సమాజంలో ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని తెలియజేశారు. విభిన్న ప్రతిభావంతులు ప్రతి ఒక్కరిలోనూ ప్రతిభ ఉంటుందని, ఆ ప్రతిభను గుర్తించేందుకు ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అంగవైకల్యం చదువు, క్రీడలు, ఉద్యోగానికి అడ్డు కాదన్న విషయాన్ని లూయి బ్రెయిలీ తన ప్రతిభ ద్వారా చూపారని, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో అంధ ఉద్యోగ సంఘ రాష్ట్ర అధ్యక్షులు రవీంద్ర బాబు, భారత అంధుల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అర్జున పురస్కార గ్రహీత అజయ్ రెడ్డి, సత్యసాయి జిల్లా శాఖ అంధ ఉద్యోగ సంఘ అధ్యక్షులు విశ్వనాథ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం ప్రజాదర్బార్

### ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన మంత్రి కేశవ్, ఎంపీ లక్ష్మీనారాయణ





ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధిని

ఉరవకొండ నియోజకవర్గ పరిధిలోని బెలుగుప్ప మండలం గుండ్లపల్లి గ్రామంలోని మంజునాథ కల్యాణ మండపంలో మంత్రి పయ్యావుల కేశవ్, పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల సమస్యలపై అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనా రాయణ తో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమకూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేసిందన్నారు. తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని పేర్కొన్నారు. ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ నలుమూలల నుంచి వచ్చిన బాధితులు, నాయకులు, ప్రజలు సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించడం జరిగిందని, ఎలాంటి ఆలస్యం కాకుండా ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, నాయకులు, వెంకటేశ్వర్ రెడ్డి, మంజునాథ, బంధువుకు రాజా, రవికుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఆశా వర్కర్లకు నియామక ఉత్తర్వుల పంపిణీ

- ఎన్డీఏ కూటమి పాలనలో ఆరోగ్య సంస్కరణలు ఫలిస్తున్నాయి -హరీష్ బాబు
- ప్రజారోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం - హరీష్ బాబు
- గ్రామస్థాయిలో ఆరోగ్య సేవలకు ఆశా వర్కర్లు వారధులు - హరీష్ బాబు





ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం నియోజకవర్గంలోని పలు గ్రామాలకు ప్రైమరీ హెల్త్ సెంటర్ల పరిధిలో పనిచేయుటకు నియమితులైన ఆశా వర్కర్లకు శుక్రవారం ఎన్డీఏ కార్యాలయంలో శుక్రవారం నియామక ఉత్తర్వులు అందజేశారు. బత్తలపల్లి మండలం మాల్యవంతం, ఓబులాపురం, ధర్మవరం రూరల్ మలినేనిపల్లి, ధర్మవరం టౌన్ నేసే పేట లాంటి పలు ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ఆశా వర్కర్లుగా ఎంపికైన మహిళలకు మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు చేతుల మీదుగా జాయినింగ్ ఆర్డర్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ స్థాయిలో ఆరోగ్య సేవలు పటిష్టంగా ఉండాలని కృషి చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రైమరీ హెల్త్ సెంటర్లు, అర్బన్ హెల్త్ సెంటర్లు, విలేజ్ హెల్త్ క్లినిక్స్ బలోపేతం అవుతున్నాయి. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత చేరువ కావాలనే సంకల్పంతో ఆశా వర్కర్ల నియామక ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేశారన్నారు. అదేవిధంగా ఆశా వర్కర్లు గ్రామస్థాయిలో ఆరోగ్య వ్యవస్థకు ప్రాణంగా మారుతున్నారు. గర్భిణీ మహిళల సంరక్షణ, మాతృ శిశు ఆరోగ్యం, టీకాల కార్యక్రమాలు, పోషణ అవగాహన వంటి అంశాల్లో ఆశా వర్కర్ల సేవలు అమూల్యమైనవని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఆరోగ్య సంస్కరణలు ప్రజలకు మరింత చేరువ అవుతున్నాయని పేర్కొంటూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి దృష్టి, సంకల్పం వల్లనే నేడు గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలు ఇంటి దగ్గరే అందుతున్నాయని హరీష్ బాబు తెలిపారు.

# రంపాడ్ రోడ్డు నుండి రెడ్డి కొట్టాల మీదుగా బసనపల్లి వరకు రోడ్డు విస్తరణ చేయాలి : సిపిఐ డిమాండ్

## రోడ్డు ఆనుకొని ఉన్న బావులను పూడ్చి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త తీసుకోవాలి సిపిఐ

ప్రజా భూమి పోరుమామిళ్ల



పోరుమామిళ్ల, రంపాడు రోడ్డు నుండి, రెడ్డికొట్టాల మలుపు వరకు ఉన్న మలుపులు, బావులను పూడ్చి ప్రమాదాలు జరగకుండా అధికారులు జాగ్రత్త వహించాలని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ వారి బృందంతో శుక్రవారం రోడ్డు పరిశీలన చేయడం జరిగింది నిఈ సందర్భంగా సిపిఐ నాయకులు మస్తాన్,కేశవలు మాట్లాడుతూ పోరుమామిళ్ల రంపాడు రోడ్డు నుండి ప్రతిరోజు. అధిక లోడుతో వెళుతున్న వాహనాలు వందల కొద్ది వెళ్లడం, అలాగే వర్షాలు బాగా కురిసి ,రెడ్డి కొట్టాల చెరువు నిండి కట్టంతా కృంగిపోతూ ,ఒకసారి తూము వద్ద రంధ్రం కూడా పడడం జరిగింది దానికి తోడు రెండు కిలోమీటర్ల దూరంలోపు ఆరు బావులు రోడ్డు ఆనుకొని ఉండడం వలన రోడ్డు కృంగిపోతూ ఉన్నది



అలాగే నెర్రెలు భారీ రోడ్డు వెంపటి ఉన్న కంపచెట్లను, రోడ్డు పనులు చేసేవారు మామా అన్న రీతిలో డోజర్ తో వారాలంపటి గీకించి రోడ్డంతా శుభ్రం చేశాము అన్న రీతిలో బిల్లులు చేసుకోవాలని చూడడం చాలా బాధాకరం. ఒకపక్క ఈ రోడ్డు వెంబడి ప్రతిరోజు స్కూల్ వాహనాలు 20 వాహనాలు వస్తూ ఉంటాయి తరువాత ఆటోలల్లో, వందలాదిమంది కూలీ పనులకు వెళ్లే రైతులు వెళుతూ ఉంటారు, మరియు పై భాగంలో బసనపల్లె ,నల్లేరు కొట్టాల, సావిశెట్టి పల్లె ప్రాంతాల ఉన్న పొలాలలో అరటి, బొప్పాయి, జామ, శీని, దానిమ్మ, వర్రీ, మొక్కజొన్న, పొద్దు తిరుగుడు లాంటి పంటలు కొనుగోలు చేసేందుకు ప్రతిరోజు వందల పైబడి ఆటో మినీ లారీ, పెద్ద లారీలు వెళ్లాల్సిన పరిస్థితి, కానీ రోడ్డు చూస్తే పది అడుగుల వెడల్పు కూడా లేకపోవడం ఎదురుగా వాహనం వస్తే పక్కకు సైడ్ కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొన్నది కనుక ఆర్ అండ్ బి అధికారులు, జిల్లా కలెక్టర్ చొరవ చేసి వెంటనే రంపాడు నుంచి బసనపల్లె వరకు వెళ్ళు రోడ్డును విస్తరణ చేసి ప్రమాదాలు జరగకుండా ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏరియా సమితి పన అధికారులకు తెలియజేయడమైనది లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు కోడూరు కేశవ, ఎర్రబల్లె ప్రసాద్, శ్రీనివాసులు, హసన్ వల్లి, జైపాల్, వెంకటసుబ్బయ్య, యాకోబ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# పుట్టగొడుగుల్లా గ్రామీణ వైద్య కేంద్రాలు-మామూళ్ల మత్తులో అధికారులు

ప్రజా భూమి తొండూరు



పల్లెల్లో ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ముందుగా గుర్తొచ్చేది ఆర్ఎంపీ డాక్టర్లే.దేవుళ్లను ఎంతగా నమ్ముతారో అంతకన్నా ఎక్కువగా గ్రామాల్లో ఆర్ఎంపీలను నమ్ముతారు. కుటుంబంలో ఎవరికీ ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ఆర్ఎంపిల దగ్గరకు పరుగెత్తుకుని వెళ్తారు.అయితే ఆ గుడ్డి నమ్మకమే ఆర్ఎంపీ డాక్టర్లకు కాసుల వర్షం కురిపిస్తుండగా కొన్నిసార్లు రోగుల ప్రాణాల మీదకు తెచ్చిపెడుతుంది. పల్లెల్లో ఆర్ఎంపిల క్లినిక్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుండగా ఓ తెలుగు సినిమాలో చూసినట్లు అర్హత లేని శంకర్ దాదా ఎంబీబీఎస్ డాక్టర్లు ఇంజక్షన్ల దగ్గర నుండి మొదలుకొని సున్తి వంటి చిన్నపాటి ఆపరేషన్లు వరకు ఎంచక్కా చేసేస్తున్నారు.మరికొందరు అదే క్లినిక్ కు అనుబంధంగా మెడికల్ షాప్స్,పాథాలజి లాబ్స్ నిర్వహిస్తూ రోగ నిర్ధారణ పరీక్షలు చేసేస్తున్నారు అందువల్ల కార్పొరేట్ ఆస్పత్రులు మొదలు ఆర్ఎంపీ క్లినిక్‌ల వరకు ప్రతి ఒక్కరూ తమకు అనుసంధానంగా ప్రైవేటు ల్యాబులు ఏర్పాటు చేసుకున్నారు.ఇక్కడే కొందరు చేతివాటం చూపుతున్నారు. ప్రైవేటు ల్యాబులపై వైద్య ఆరోగ్యశాఖ అధికారుల తనిఖీలు అంతంత మాత్రంగా ఉండటంతో అందినకాడికి రోగులను దోచేస్తున్నారు.ఊళ్లలో ఆర్ఎంపీల వద్ద వైద్యం చేయించుకొని రోగం ముదిరిపోయాక డాక్టర్ల దగ్గరికి పరిగెత్తేవారు చాలా మందే ఉన్నారు. అసలు ఆర్ఎంపీల వైద్యంతోనే ప్రాణం మీదికి తెచ్చుకొనే వాళ్లు కూడా ఉన్నారు.దీనికి కారణం జిల్లాలో జనాభాకు తగ్గట్టు వైద్యులు లేకపోవడమే. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గరి నుంచి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి దాకా అన్ని స్థాయిల్లో సరైన వైద్యం అందుబాటులో లేదు.ఇది కడప జిల్లాలో ఆర్ఎంపీలకు కలిసి వచ్చింది. జబ్బు చేశాక దూర ప్రయాణం చేయడానికి ఓపిక లేక కొందరు,ప్రైవేటు ఆస్పత్రులంటే బిల్లులకు జడిసి ఇంకొందరు ఊళ్లలో అందుబాటులో ఉండే ఆర్ఎంపీల దగ్గరే వైద్యం చేయించుకుంటున్నారు.ఇదే అదునుగా వారు రోగుల నుంచి డబ్బులు దండుకుంటున్నారు. పట్టణాల్లో ఉండే ప్రైవేటు,కార్పొరేటు ఆస్పత్రుల యాజమాన్యాలతో,వైద్యులతో కుమ్మక్కయి ఫలానా ఆస్పత్రికి వెళ్లండని రోగులను పంపిస్తున్నారు.ఆర్ఎంపీలు పంపిన రోగి వద్ద నుంచి ఆ ఆస్పత్రులు పరీక్షలు,స్కానింగ్‌లు అంటూ రూ.వేలకు వేలు గుంజుతున్నాయి.అందులో కొంతమొత్తం వీరికి కమీషన్‌గా చెల్లిస్తున్నాయి. ఆర్ఎంపీలు,ప్రైవేటు ఆస్పత్రుల వ్యాపారం మూడు పూవులు,ఆరుకాయలుగా సాగుతోంది.వర్షాకాలం వచ్చిందంటే సీజనల్ వ్యాధులతో పాటు, దోమల వల్ల సంక్రమించే డెంగ్యూ,మలేరియా వ్యాధుల వ్యాప్తి పెరిగి పల్లెలు మంచం పడుతున్నాయి. నేర్చుకున్న కొందరు ఆర్ఎంపీ,పిఎంపీ లు సైతం పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు.నిబంధనలు పాటించకుండా వైద్యాధికారులు కమీషన్లు తీసుకుని అనుమతులు ఇస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో సైతం వందల సంఖ్యలో ఆర్ఎంపీలు,పీఎంపీలు ఉన్నారు.పట్టణాల్లో ఆస్పత్రి యాజమాన్యాలు ఓ నలుగురు పీఆర్‌వోలను నియమించుకుని,ఊరూరా తిరిగి గ్రామాల్లో ఉండే ఆర్ఎంపీలను కలిసి సంబంధాలు పెట్టుకుంటున్నాయి. రోగులను తమ ఆస్పత్రులకు పంపేలా ఒప్పందం కుదుర్చుకుంటున్నాయి.వీటినే 'రెఫరల్' అంటారు. వీళ్లు పంపే రోగుల నుంచి వసూలు చేసే బిల్లుల్లో 30 నుంచి 40 శాతం ఆర్ఎంపీలకు రెఫరల్ చార్జీలుగా ఆస్పత్రి యాజమాన్యాలు ముట్టజెపుతున్నాయి.ఈ డబ్బుకు అలవాటుపడిన ఆర్ఎంపీలు అవసరం ఉన్నా లేకపోయినా తమ వద్దకు వచ్చే రోగులను పట్టణాల్లోని ఆస్పత్రులకు పంపించడం మామూలైంది. ఈ మెడికల్ దందాతో సామాన్యులు దగా పడుతున్నారు.ఇదంతా ఓపెన్ గా జరుగుతున్నా వీటికి అడ్డుకట్ట వేయాల్సిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# రైతుల ముఖాల్లో చిరునవ్వు

## రాజముద్రతో కూడిన పాస్ బుక్కులను పంపిణీ చేసిన తుంగభద్ర ప్రాజెక్ట్ హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, అధికారిక రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ బుక్కులను లింగాల మండలం లోని ఇప్పట్ల గ్రామంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి శుక్రవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వ తీరుపై జోగిరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమె త్తారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ మోహన్ రెడ్డి తన ప్రచార పిచ్చితో, అహంకారంతో ప్రభుత్వ పత్రాలను తన సొంత ఆస్తిలా వాడుకున్నారని మండిపడ్డారు. రైతుల భూములకు సంబంధించిన పాస్ బుక్కులపై తన ఫోటోను ముద్రించుకోవడం జగన్ నీచ రాజకీయాలకు పరాకాష్ట అని, అది రైతుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని . పట్టాదారు పాస్ బుక్ అంటే రైతుకు భూమిపై ఉండే ధీమా అని, కానీ గతంలో ఆ పుస్తకం తెరిస్తే రైతు వివరాల కంటే జగన్ ఫోటోనే ఎక్కువగా కనిపించేదని ఎద్దేవా చేశారు. ఆ ఫోటోల రాజకీ యం వల్ల రైతులకు ఎటువంటి ప్రయోజనం లేదని, కేవలం తన ముఖం చూపించుకోవడానికే జగన్ ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు. నేడు చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆ అరాచక పాలనకు చరమగీతం పాడిందని జోగిరెడ్డి స్పష్టం చేశారు. వ్యక్తుల ఫోటోలను తొలగించి, ప్రభుత్వ అధికారిక చిహ్నామై న రాజముద్రను పునరుద్ధరించడం ద్వారా వ్యవస్థ లకు మళ్ళీ గౌరవం తీసుకువచ్చారని కొనియాడా రు.ఫోటోలతో పబ్లిసిటీ చేసుకోవాల్సిన అవసరం చంద్రబాబు లేదని, రైతుల భూములకు రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నా రు. రాజముద్రతో కూడిన ఈ పాస్ బుక్కులు రైతులకు భూమిపై పూర్తి భరోసాను కల్పిస్తాయని, ఇలాంటి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ముఖ్య మంత్రి కి రైతుల పన కృతజ్ఞతలు తెలుపుతు న్నామని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ విశ్వనాథ్ రెడ్డి, లింగాల మండల సింగిల్ విండో సోసైటి అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, ఓబుల్ రెడ్డి మనోహర్ రెడ్డి,రెవిన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు

# ప్రజాభూమి వార్తకు స్పందన

## చిన్నారి వైద్య చికిత్స పై విచారణ చేపట్టిన వైద్య అధికారులు

ప్రజాభూమి పులివెందుల

పులివెందుల పట్టణంలో గత నెలలో ఒక చిన్నారికి జ్వరం వచ్చిందని ఆసుపత్రికి తీసుకెళితే విషమించిన చిన్నారి పరిస్థితి అని ప్రజాభూమి దినపత్రిక లో ప్రచురించడంతో వైద్య అధికారులు స్పందించారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణం లోని రజిని ఆసుపత్రి లో డిప్యూటీ డిఎంహెచ్ ఓ ఖాజా మొహిద్దిన్, సీనియర్ అసిస్టెం ట్ నరేష్, సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్యలు విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యుడు పవన్ ను విచారించారు.పాపకు అందించిన చికిత్స గురుంచి అడిగి తెలుసుకున్నా రు.అలాగే మరో ప్రవేట్ వైద్యుడిని విచారించారు. నివేదిక జిల్లా డీఎంహెచ్‌ఓ కు పంపుతామని ఖాజా మొహిద్దిన్ తెలిపారు.

# శ్రీనివాస హైస్కూల్ నందు నూతన సంవత్సరం, ముందస్తు సంక్రాంతి సంబరాలు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు నూతన సంవత్సరం మరియు ముందస్తు సంక్రాంతి సంబరాలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఆ పాఠశాల చైర్మన్ లక్ష్మి కాంతమ్మ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ లక్ష్మీకాంతమ్మ మాట్లాడుతు, నేటి పిల్లల అభిరుచులను బట్టి వారిని ముందుకు తీసుకెల్తున్నామన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ కేశవులు మాట్లాడుతు పాటశాలలో సంక్రాంతి పర్వదినాన్ని అనుసరించి రంగవల్లుల పోటీలు, గాలిపటాల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. శీమచి పాటలతో, కళ్ళు చెదిరే స్టెప్పులతో, ఆంధ్రులకు ఇష్టమైన కోలాటంతో అలరించబడిశీదని అన్నారు. అలాగే అకాడమిక్ డైరెక్టర్ బాబు మాట్లాడుతూ ఈ సమకాలీన మరియు పోటీ ప్రపంచంలో హైస్కూల్ విద్యార్థులు పోటీ పడేలా చేయడానికి మేము నీట్ మరియు ఐఐటి కోర్సులను మరియు పాఠశాల స్థాయిలోనే, భవిష్యత్తులో వారికి సహాయపడే డిఫరెన్షియేషన్ మరియు ఇంటిగ్రేషన్ వంటి అత్యంత క్లిష్టమైన అంశాలను కూడా మేము బోధిస్తున్నామని అన్నారు. పిల్లల ప్రదర్శనలు చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సమూహం, విద్యార్థిని, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.







# ప్రపంచ తెలుగు మహాసభలకు కడప జిల్లా కవులకు ఆహ్వానం

ప్రజాభూమి,పులివెందుల



కడప జిల్లా కవులు పులివెందుల కు చెందిన అల్లం రంగనాయకులు రాయల్, బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల కు చెందిన బొల్లు రామ మోహన్ లకు ఈనెల 3, 4, 5 వ తేదీలలో గుంటూరులో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు మహాసభలలో ప్రతినిధులుగా పాల్గొనేందుకు ఆహ్వానం లభించింది అని వారు చెప్పారు.ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో డా .గజల్ శ్రీనివాస్ నిర్వహణలో



జనవరి 3,4,5 తేదీలలో గుంటూరు లో జరుగనున్న మూడవ ప్రపంచ తెలుగు మహాస భలకు కడప జిల్లాకు చెందిన రాయల భువన విజయం వేదిక అధ్యక్షులు బొల్లు రామ్మోహన్, శ్రీకృష్ణదేవరాయ ఫౌండేషన్ చైర్మన్ అల్లం రంగనా యకులు రాయల్ లకు ఆహ్వానం లభించింది. ని3వ ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరు వద్ద గల శ్రీ సత్యసాయి స్పిరిచువల్ సిటీ సాయి బొమ్మి దాల నగర్ ఏటుకూరు జాతీయ రహదారి సమీపం లో నిర్వహిస్తున్నారని అందులో పాల్గొంటున్నట్లు వారు వివరించారు. ఈ ప్రపంచం మహాసభ లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు కేంద్ర,రాష్ట్ర మంత్రులు హాజరు కానున్నట్లు వారు పేర్కొన్నారు.

# ప్రభుత్వ రాజముద్ర తో కూడిన పట్టాదారు రైతు , పాస్ పుస్తకం పంపిణీ-తప్పులు సరి దిద్దుతిన్న కూటమి ప్రభుత్వం

ప్రజాభూమి,వేముల



గత ప్రభుత్వం లో జరిగిన తప్పులు సరి దిద్దుతూ రైతు పక్ష పాతి పార్టీ తెలుగుదేశం పార్టీ అని పేర్ల శేషా రెడ్డి పేర్కొన్నారు గత ప్రభుత్వం లో రి సర్వే పేరుతో జరిగిన అక్రమాల ను సరి దిద్దు తూ వాస్తవ రైతుల అభిప్రాయాల ను సేకరించి నిజం అయిన పట్టా దార్ రైతుకు న్యాయం చేసే విధము గా చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలియ చేస్తూ రైతులకు ఎలాంటి. సమస్యలు ఉన్న వెంటనే పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవడం లో మేము అండగా ఉన్నామని పేర్ల శేషా రెడ్డి తెలిపారు నిప్రభుత్వ రాజ ముద్ర తో కూడిన పట్టదారు రైతు పాసు పుస్తకాల లాల్పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న శేషా రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ లక్ష్మీ ప్రసన్న నివీఆర్వో, రమాదేవి నితెలుగుదేశం పార్టీ నాయకులు పేర్ల శేషా రెడ్డి , కల్లూరు. చంద్రవర్ధన్ రెడ్డి (మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్), చంద్రసేనా రెడ్డి, అవేంద్రా రెడ్డి, ఓబుళరెడ్డి, రామక్రిష్ణ రెడ్డి, చెన్నకేశవ రెడ్డి, మారుతి, సుగుణాకర్ రెడ్డి మరియు ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు. పాల్గొన్నారు .

# నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ నిలో పాల్గొన్న జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య జిల్లా





గుర్రంకొండ మండలం సంగసముద్రం గ్రామంలో జరిగిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూని రీ సర్వే జరిగిన గ్రామాలలో పట్టాదారు పాసుపుస్తకాలపై బొమ్మలను తీసివేసి రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని కలిగిన పట్టాదారు పాసు పుస్తకాలను రెవెన్యూ గ్రామసభలలో పంపిణీ చేయనున్నారని పేర్కొన్నారు. రీసర్వే ద్వారా పలు రెవిన్యూ, భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నాంది పలికిందన్నారు. నూతన పాసు పుస్తకాలలో తప్పులు దొర్లితే అర్జీ పెట్టుకొని వెంటనే సమస్యను పరిష్కరించుకోవచ్చని ప్రజలకు సూచించారు.నిఅనంతరం సంగసముద్రం గ్రామానికి చెందిన పలు రైతులకు... జిల్లా సంయుక్త కలెక్టర్ చేతుల మీదుగా నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అందించారు.

# దప్పేపల్లి మాజీ సర్పంచ్ మద్దుల రెడ్డెమ్మ(80)మృతి

## నివాలి అర్పించిన లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్ కుమార్ రెడ్డి

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా



లక్కిరెడ్డిపల్లి మండలంలోని దప్పేపల్లి గ్రామం వీరారెడ్డిగారిపల్లి చెందిన మాజీ సర్పంచ్ ముత్తుల రెడ్డెమ్మ (80) అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే హిందూపురం వైఎస్ఆర్సిపి పార్లమెంట్ పరిశీలకులు ఆర్. రమేష్ కుమార్ రెడ్డి మృతురాలి రెడ్డెమ్మ భౌతికకాయం వద్ద ఘన నివాళి అర్పించారు. మృతురాలు మాజీ సర్పంచ్ రెడ్డెమ్మ గ్రామాభివృద్ధికి చేసిన కృషిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలడి ప్రభాకర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు నెర్సుపల్లి ఎర్రంరెడ్డి , కాలడి వినయ్ కుమార్ రెడ్డి గ్రామ నాయకులు రవిరెడ్డి, నాగిరెడ్డి,సర్పంచ్ కేశవయ్య, బి సి నాయకులు బాబు స్టూడియో విజయభాస్కర్, మల్లికార్జున తదితరులు నివాళి అర్పించారు .

# రైతులకు రాజముద్ర పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి

ప్రజభూమి,పులివెందుల



పులివెందుల మండలంలోని రాగిమానుపల్లె గ్రామం లో రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపి ణీ కార్యక్రమం శుక్రవారం రెవిన్యూ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి ,పులివెందుల మండల వైస్ ఎంపిపి,ఆర్. తుమ్మలపల్లె ఎంపీటీసీ విశ్వనాథ రెడ్డి పాల్గొని, రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా లతా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల భూములకు భద్రత కల్పించేలా విప్లవాత్మక నిర్ణ యాలు తీసుకున్నారని ఆమెఅన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతుల భూములను లాక్కునే విధంగా ఉన్న వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను సీఎం చంద్రబాబు నాయుడు రద్దు చేసి రైతులకు కొండంత అండగా నిలిచారని తెలిపారు. నిగతంలో పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ మోహ న్ రెడ్డి ఫోటోలను ముద్రించి రైతులను ఆందోళనకు గురి చేశారని, ప్రభుత్వ అధికారిక పత్రాలపై రాజకీయ నాయకుల ఫోటోలు వేయడం ద్వారా రైతుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని ఆమె విమ ర్శించారు. నేడు సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఎటువంటి రాజ కీయ ప్రచారాలు లేకుండా, అత్యంత పారదర్శకంగా రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తున్నామని ఆమె అన్నారు.ఇది నిజమైన రైతు రాజ్యమని ఆమె పేర్కొన్నారు.రైతుల భూము లకు పూర్తి రక్షణ కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆమె అన్నారు .ఈ కార్యక్రమంలో టీడీపీ లీగల్ సెల్ గజేంద్రనాథ్ రెడ్డి, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# 37వ జాతీయ భద్రత మాసోత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాభూమి,పులివెందుల



పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో 37వ జాతీయ భద్రత మాస ఉత్సవాల పోస్టర్లను డిఎస్పి మురళి నాయక్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ లు ఆవిష్కరించారు. ఈ సందరర్భగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనాలు నడపా లన్నారు. అలాగే సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ఏదైనా ప్రమాదాలు సంభవిస్తే కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. కావున రోడ్డు భద్రతా నియమాలను తప్పకుండా పాటించాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రేమ్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ మాధవి, డి ఈఈ జగదీశ్వర్ రెడ్డి, ఆర్టీసీ అధికారులు కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవన నిర్మాణానికి కడియాల లక్ష్మీనారాయణ 20 వేలు విరాళం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని జగనన్న కాలనీ కి వెళ్లే 100 అడుగుల రోడ్డు మార్గ సమీపంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన సముదాయ నిర్మాణానికి పట్టణానికి చెందిన కడియాల లక్ష్మీనారాయణ 20 వేల రూపాయలు విరాళం మొత్తాన్ని శుక్రవారం సేవాసమితి అధ్య క్షులు రాజు కి అందజేశారు. ఈ సందర్భంగా కడియాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు గా స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో ప్రకృతి విపత్తు లు, కోవిడ్ లాంటి సేవలు మరువలేనివి అంతేకాకుండా విద్య, వైద్య రంగాలతో పాటు అన్ని సామాజిక సేవలు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమా లు మరింత విస్తృతి కొరకు భవన సముదాయం ఎంతైనా అవసరం ఉంది. సామాజిక సేవలో భాగంగా నావంతు బాధ్యత గా ఈ విరాళం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తమ సంస్థ తరపున నిర్మిస్తున్న నూతన భవన సముదాయ నిర్మాణం లో భాగస్వాములైన కడియాల లక్ష్మీనారాయణ కి స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సేవాసమితి సభ్యులు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 59701 పట్టాదారు పుస్తకాల పంపిణీ

## 2 వ తేది నుండి 9 వరకు గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించి పంపిణీ - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు



జనవరి 2 వ తేది నుండి 9 వరకు గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించి రైతులకు పుస్తకాలు పంపిణీ చేయుచున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు శుక్రవారం గుడిపాల మండలంలో ఎమ్మార్వో కార్యాల ఆవరణలో అంధ్ర ప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ క్రింద జరిగిన పాసు పుస్తకాల పంపిణీకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని పాస్ పుస్తకాలు గురించి రైతులకు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టా పాస్‌బుక్స్ అనేది దశాబ్దాలుగా కొనసాగుతున్న కార్యక్రమమని, ఈ కార్యక్రమం నిర్వహించడానికి ప్రధాన కారణం భూ రికార్డుల వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలేనని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "వ్యక్తులు శాశ్వతం కాదు- రైతులు, భూమి శాశ్వతం" అనే ఆలోచనతో రైతుల మనశ్శాంతి కోసం పట్టా పాస్‌బుక్స్‌ను మళ్లీ అందిస్తున్నారని తెలిపారు. ల్యాండ్ రికార్డ్స్ శాఖ తన పరిధిలో ఉండటంతో, భూమి సర్వే-రీసర్వే ప్రక్రియలో ఆధునిక సాంకేతికతను విస్తృతంగా ఉపయోగిస్తున్నామని చెప్పారు. డ్రోన్లు, రోవర్స్ ద్వారా అత్యంత కచ్చితంగా భూ హద్దులు నిర్ణయించి, రెండు నుంచి మూడు సెంటీమీటర్ల లోపే కొలతలు నమోదు చేస్తున్నామని వివరించారు. రైతులకు మనశ్శాంతి, భూమిపై పూర్తి భరోసా కల్పించడమే ఈ సంస్కరణల ఉద్దేశమని పేర్కొన్నారు.జిల్లా లోని అన్ని మండలాలు కలిపి 59701 రాజా ముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చాయని, వీటిని 298 గ్రామాలలో పంపిణీ చేయడం జరుగుతుందని. తహసిల్దార్లు వారి వారి మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధుల తో కలిసి పంపిణీ చేస్తారు అని తెలిపారు. ముందుగా పట్టాదార్ పాస్ పుస్తకాలలో ముద్రించిన పేరు, ఫోటో, నెంబరు తదితరు వివరాలు సక్రమంగా ఉన్నది, లేనిది క్షుణ్ణంగా పరిశీలించి అన్ని సక్రమంగా ఉన్నవి మాత్రమే రైతులకు పంపిణీ చేస్తారు అని వెల్లడించారు. పట్టాదారు పాసుపుస్తకంపై వివరాలు తప్పుగాముద్రితమైతే వాటిని పంపిణీ చేయరు అన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ షెడ్యూల్ తహసిల్దార్లు ముందుగా ప్రజాప్రతినిధులకు తెలియజేసి. గ్రామ సభలు ఏర్పాటు చేసి మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతితులను సాదరంగా ఆహ్వానించి వారి చేతుల మీదుగా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నాం అని తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీపై తహసిల్దార్లు ప్రత్యేక చర్యలు చేపట్టి ఎటువంటి లోటుపట్లకు తావు ఇవ్వకుండా జాగ్రత్తగా నిర్వహిస్తారని తెలిపారు. గుడిపాల మండలంలో 13 గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి 4734 పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. అనంతరం రైతులకు ఎమ్మార్వో చేతుల మీదుగా పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుడిపాల మండల తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ శిరీష, మండల కన్వీనర్ బాలాజీ నాయుడు, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

## పెన్షన్ డబ్బులతో పంచాయతీ కార్యదర్శి పరార్

### నా ఫోన్ కూడా తీయడం లేదు అంటున్న ఎంపీడీవో

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు



తిరుపతి జిల్లా చిట్టమూరు మండల పరిధిలోని కోగిలి పంచాయతీ కార్యదర్శి పంచాయతీ ప్రజలకు ఇవ్వవలసిన పెన్షన్ డబ్బులు ఇవ్వకూడా ఎటుపోయాడో తెలియదు అని



శచివాలయ సిబ్బంది ఫోన్ చేసిన ఎంపిడిఓ ఫోన్ చేసిన తీయడం లేదనీ పెన్షన్ దారులు సచివాలయం ఎదుట పడిగాపులు కాస్తున్నారు. ఉన్నత అధికారులు చొరవ తీసుకుని పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకొని పంచాయతీ ప్రజలకు పెన్షన్ ఇప్పించవలసిందిగా పంచాయతీ ప్రజలు కోరుతున్నారు...

## స్విమ్స్ - మైక్రోబయాలజీ విభాగంకు పీఎం, ఏబిహెచ్ఐఎం పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధుల మంజూరు



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి

శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ పీఎం, ఏబిహెచ్ఐఎం ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకం క్రింద మైక్రోబయాలజీ విభాగం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ద్వారా ఐఆర్డీఎల్ ల్యాబ్ నిమిత్తం నిధులు మంజూరు చేయడం జరిగిందని మెడికల్ సూపరిటెండెంట్ డా.రామ్ తెలియచేశారు. మైక్రోబయాలజీ విభాగాధిపతి డా. వెంకటరమణ మాట్లాడుతూ.. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఆరోగ్య పరిశోధన విభాగం ఐ.సి.ఎం.ఆర్. ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ద్వారా స్విమ్స్ మైక్రోబయాలజీ విభాగానికి పరిశోధన పథకానికి ప్రథమ సంవత్సర కాలపు గ్రాంట్ రూ. 8,55,622,170/- ఎనిమిది కోట్ల యాబళై ఐదు లక్షల అరవై రెండు వేల నూట డెభళ్ళై రూపాయలు మాత్రమే బడ్జెట్‌ను కౌన్సిల్ లడెరెక్టర్ జనరల్ ద్వారా నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ..ఈ పథకం ద్వారా కేటాయించిన నిధులు అంటు వ్యాధి నిర్ధారణ మరియు పరిశోధన కోసం ఐ.ఆర్.డి.ఎల్. ల్యాబ్ మరింత బలోపేతం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలోనే పీఎం, ఏపీ హెచ్ఐఎం. పథకం ద్వారా స్విమ్స్, తిరుపతి మరియు బి.ఎం.సి., బెంగళూరు వారికి నిధులు కేటాయించడం సంతోషదాయకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైక్రోబయాలజీ వైద్యులు ప్రొఫెసర్ డా.జయప్రద, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. రామక్రిష్ణ పాల్గొన్నారు...


## ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల సేవాభావంతో వ్యవహరించాలి-ఓపి శాతం పెరగాలి

### ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### విధులలో అలసత్యం వహిస్తే ఉపేక్షించం

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు



ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల సేవాభావంతో వ్యవహరించాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వైద్య సిబ్బందిని హెచ్చరించారు. శుక్రవారం స్థానిక గుడిపాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు పీహెచ్సీలోని అన్ని విభాగాలను ఆయన పరిశీలించారు. ముఖ్యంగా సంజీవని కార్యక్రమంపై ఓపీ, కంప్యూటరైజ్డ్ డేటాను పరిశీలించారు. నిరోగులకు ఇచ్చే మందులు వివరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారులాగిన్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని వైద్య సిబ్బందిని హెచ్చరించారు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు, ఈ ఆసుపత్రి కావలసిన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు వైద్య సిబ్బందినివిధులలో అలసత్యం వహిస్తే ఉపేక్షించం జిల్లా కలెక్టర్ హెచ్చరించారునిఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, సిహెచ్ఓ సూర్యనారాయణ, విజయ్, వెంకటేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సంక్రాంతి కానుకగా నిరుపేద విద్యార్థులకు నూతన వస్త్రల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రి




తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని వెస్ట్ వరత్తూరు ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిరుపేద విద్యార్థులకు నూతన వస్త్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ.మునిసుబ్రమణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు స్వయంగా కొత్త దుస్తులను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు చక్కగా చదివి భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకుని సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించే స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. హేమంత్ కుమార్ ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...

## ఏపీ సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలపైన సమీ సమావేశం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్

ఏపీ సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి శుక్రవారం సాయంత్రం సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ఆలయాల్లో సౌకర్యాలు, ఆర్ ఓ ఆర్ సర్వే, వ్యవసాయం (యూరియా సరఫరా), దాన్య సేకరణ, వాహన పోర్టల్, వాహనాల టాక్స్ వసూళ్లు, సారథి పోర్టల్, అగ్నిమాపక అనుమతులు తదితర అంశాలపై అన్ని జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించగా తిరుపతి జిల్లా నుండి ఆన్లైన్ ద్వారా జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్ పాల్గొన్నారు.నిఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, వ్యవసాయ శాఖ జె.డి. ప్రసాద్, డిసి హెచ్ఎస్ ఆనంద మూర్తి, డి. ఎం. అండ్ హెచ్ ఓ. బాలకృష్ణ నాయక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన భవన నిర్మాణ భూమి పూజా కార్యక్రమంలో కూరపాటి శంకర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం





తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం చిలమత్తూరు పంచాయతీలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమం కు విచ్చేసిన కూరపాటి శంకర్ రెడ్డికి బత్తలవల్లం చెక్ పోస్ట్ వద్ద మండల అధ్యక్షులు యుగంధర్ రెడ్డి, ఆధ్వర్యంలో క్లస్టర్ ఇంచార్జిలు నిర్మల్, నిరంజన్ రెడ్డి, ఆధ్వర్యంలో మరియు టీడీపీ మండల నాయకులు అందరూ పూలమాలలు వేసి శాలువాతో సత్కారించి బాణాసంచా కాలుస్తూ పూలవర్షాల నడుమ ఆయనకు గణ స్వాగతం పలికారు. ఈ నూతన భవన నిర్మాణకార్యక్రమం శుక్రవారం నాడు వరదయ్యపాలెం టీడీపీ మండల అధ్యక్షులు యుగంధర్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు కృష్ణమూర్తి రెడ్డి, రామలింగారెడ్డి, చిలమత్తూరు సర్పంచ్ ఎల్లా.కిషోర్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా విచ్చేసిన సత్యవేడు నియోజకవర్గం ప్రోగ్రామ్ కో - ఆర్డినేటర్ శంకర్ రెడ్డి, పురోహితుల వేదమంత్రాల నడుమ భూమి పూజ కార్యక్రమనికి ఎంతో ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## చైల్డ్ ట్యాగ్ విధానం ద్వారా తప్పిపోయిన బాలుడు గుర్తింపు



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుమల

జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్. ఆదేశాల మేరకు తిరుమలలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న చైల్డ్ ట్యాగ్ భద్రతా చర్యల్లో భాగంగా..తిరుమల దర్శనార్థం వచ్చిన వారణాసి, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సత్రం సింగ్ కుమారుడు సౌభాగ్య సింగ్ వయస్సు 7 సంవత్సరాలు, గుర్తించడం జరిగింది. తిరుమలలోని పాచి కాలువ గేట్ సమీపంలో బాలుడు తన తల్లిదండ్రుల నుండి దారి తప్పాడు. వెంటనే బాలుడి తల్లిదండ్రులు పోలీసులను సంప్రదించగా.. అప్రమత్తమైన పోలీసులు చైల్డ్ ట్యాగ్ విధానం ద్వారా బాలుడి వివరాలను గుర్తించారు. తదనంతరం అదనపు ఎస్పీ శ్రీనివాసులు సమక్షంలో బాలుడిని సురక్షితంగా అతని తల్లిదండ్రులకు కమాడ్ కంట్రోల్లో అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖ తరఫున తిరుమలకు వచ్చే భక్తులు తమ పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని చైల్డ్ ట్యాగ్ విధానాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేసారు...

## పాదిరి కుప్పం సమీప కంకర క్వారీ లారీలను నిలిపివేసిన గ్రామస్తులు

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం



ప్రతిరోజు కంకర లారీల వల్ల దుమ్ము భరించ లేకున్నాం. ఆగ్రహించిన గ్రామస్తులు పాదిరి కుప్పం సమీపంలో క్వారీ లారీలు నిలిపివేత బారులు తీరిన క్వారీ లారీలు. చమర్త కండ్రిగ నుండి రోజువారీ వచ్చే వందల లారీలు తాకిడికి రోడ్డు సమీపంలో ఉన్న గ్రామాలు దుమ్ము కొట్టుకుపోతున్నాయని స్థానిక గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు ఏకంగా వరదయ్యపాలెం మండలం పాదిరీకుప్పం సమీపంలో గల అరుంధతివాడ వద్ద కంకర లారీలను శుక్రవారం ఉదయం నిలిపి వేశారు. దీంతో క్వారీల నుండి లోడింగ్ తో వచ్చే లారీలు లోడింగ్ కోసం వెళ్తున్న టిప్పర్ లారీలు రోడ్డు వెంబడి పదుల సంఖ్యలో బారులు తీరివున్నాయి. దీంతో లారీల తాకిడికి వచ్చే దుమ్ము నుండి విముక్తి కల్పించే వరకు ఈ నిరసన కొనసాగిస్తామని గ్రామస్తులు తేల్చి చెబుతున్నారు...

## రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర ఎస్టీయూ డైరీ, క్యాలెండర్లు ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం



రాష్ట్రో ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ వరదయ్య పాలెం మండల శాఖ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను మండల విద్యాశాఖ అధికారులు సరస్వతి, గున్నయ్య లచే స్థానిక ఎమ్మార్సీ ఆవరణలో శుక్రవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు సమన్వయంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య మాట్లాడుతూ..సంఘాలు బలోపేతానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములై మన సమస్యల పరిష్కరించుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు పూడి.శ్రీనివాస్ యాదవ్, పామంజి.సూరిబాబు జిల్లా నాయకులు వెంపళ్ల చిన్నయ్య, చెంగయ్య, శ్యాంసుందర్, ముజీబ్ , గోకుల కృష్ణ, సుబ్బరామయ్య, శివ, రవిబాబు, మోహన్ రావు, శ్రీనివాసరావు, అప్పారావు, సుగుణ, సురేఖ, వెంకట నాయుడు నాగరాజు, దుర్గారావు, ద్రాయని, తదితరులు పాల్గొన్నారు...

## శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహాన్ని ధ్వంసం చేసిన వైస్సార్సీపీ నాయకుల పై కఠిన చర్యలు తీసుకోవాలి



ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

మాజీ మంత్రి చీర్ల జగ్గిరెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం ఆర్పీఎఫ్ సంస్థ అధ్యక్షులు, రెడ్డి శేఖర్ ఆదేశాల మేరకు ఆర్.పి.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పసుపులేటి విజయ్ కుమార్, ఆర్.పి.ఎఫ్ మండల అధ్యక్షులు, పెమినేటి.వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో గత నెల 31వ తేదీ కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం నందు శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహాన్ని నిర్మించేందుకు పెట్టిన శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహాన్ని వైఎస్ఆర్సీపి మాజీ మంత్రి చిర్ల జగ్గారెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసి కాళ్లతో తన్ని కృష్ణదేవరాయలు వంశాన్ని మరియు కాపు బలిజ నాయకుల మనోభావాలు దెబ్బ తినే విధంగా వ్యవహరించేటువంటి చీరల జగ్గారెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని వరదయ్యపాలెం పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ సాయిబాబా కి ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం ఆర్పీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపులేటి.విజయ్ కుమార్ మాట్లాడుతూ..శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని వైఎస్ఆర్సీపి పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలి. మరియు కూటమి ప్రభుత్వం నాయకులు కూడా దీని పైన స్పందించి ఇలాంటి దుస్థితి మళ్ళీ రాకుండా వాళ్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా హెచ్చరిస్తూ శ్రీకృష్ణదేవరాయలు అంటేనే ఒక చరిత్ర అయినా ఎన్నో రాయల్ చెరువులను ఎన్నో గుడిలను శ్రీకృష్ణదేవరాయలు అనే వ్యక్తి విజయం తప్ప ఓటమి ఎరిగిన వ్యక్తి అనే విషయం కూడా గుర్తుంచుకోవాలని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దిలీప్ రాయల్, మోహన్ రాయల్. లోకనాథ్, రమేష్, కుమార్, శేఖర్, మణికంఠ, నరేష్, తదితరులు పాల్గొన్నారు...

## కిలో రూ.20 తో సబ్సిడీ కింద గోధుమ పిండి పంపిణీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### - తిరుపతి అర్బన్ గిరిపురం నందు గోధుమ పిండి పంపిణీ చేసిన జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:



రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ కింద ఎఫ్ పి షాపుల ద్వారా కిలో రూ.20 తో గోధుమ పిండి పంపిణీ చేస్తున్నదని జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ మరియు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ నారప రెడ్డి మౌర్య పేర్కొన్నారు. శుక్రవారం తిరుపతి పట్టణం




గిరిపురంకు చెందిన ఎఫ్ పి షాపు నెం 09 నందు సబ్సిడీ గోధుమ పిండిని జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ మరియు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ శ్రీనివాస రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గల 26 జిల్లాల్లో సబ్సిడీ కింద కిలో రూ.20తో గోధుమ పిండి పంపిణీ చేయడానికి నిర్ణయించిందని తెలిపారు. ఇందులో భాగంగా తిరుపతి పట్టణానికి 50 టన్నుల గోధుమ పిండి సరఫరా చేసిందని తెలిపారు. తిరుపతి పట్టణంలో గల 102 ఎఫ్ పి షాపుల పరిధిలో ఉన్న 62 వేల రేషన్ కార్డుదారులకు ఈ గోధుమ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ కు రూ.10 లక్షలు, బాలాజీ ఆరోగ్య వరప్రసాది

### స్కీంకు రూ.10 లక్షలు విరాళం

ప్రజభూమిప్రతినిధి - తిరుమనిని టిటిడి ఆధ్వర్యంలోని శ్రీ ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ కు రూ.10 లక్షలు, శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీంకు రూ.10 లక్షలు చొప్పున విరాళం శుక్రవారం అందింది. హైదరాబాద్ కు చెందిన రైడాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో వంగల హర్షవర్ధన్ రూ.10,00,000 శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ కు, గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ జాయింట్ డైరెక్టర్ నేలబొట్ల శుభ సౌజన్య రూ. 10,00,000లు శ్రీ బాలాజీ ఆరోగ్యం వరప్రసాదిని స్కీం కు డీడీలను అందజేశారు. ఈ మేరకు రూ. 20 లక్షల డిడిలను టిటిడి ఛైర్మన్ బీ.ఆర్. నాయుడుకు శుక్రవారం ఆ సంస్థల ప్రతినిధుల తరుపున తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ అందజేశారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిపై అచంచలమైన భక్తితో టీటీడీ ట్రస్టులకు భక్తులు విరాళాలు అందించడం పట్ల ఛైర్మన్ బీ ఆర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.



# పారదర్శకంగా అనుమతులు మంజూరు చేయండి

## - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు

:పారదర్శకంగా అనుమతులు మంజూరు చేయండి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాది అవకాశాల పెంపులో భాగంగా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పరిశ్రమల శాఖ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన నిమిత్తం వారికి అవసరమైన నైపుణ్యాల పెంపునకు చర్యలు చేపట్టడంలో భాగంగా జిల్లాలో గల పరిశ్రమలకు అవసరమైన శిక్షణ కలిగిన సిబ్బంది నిమిత్తం సంబందిత పరిశ్రమలతో సమన్వయం చేసుకుని, డిఆర్డిఏ, పశుసంవర్ధక శాఖ, మెప్మా, అధికారుల సమన్వయంతో మండల/ డివిజన్ స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూ కేటాయింపులు త్వరితగతిన మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ (పిఎంఈజిపి) పథకాల దరఖాస్తులను తక్షణం పరిష్కరించి రుణాలు మంజూరు చేయాలని చెబుతూ, అదేవిధంగా యూనిట్లు కూడా గ్రౌండ్ అయ్యేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కుప్పం, పలమనేరు, వీకోట, ఇతర మండలాలలో పాడి పరిశ్రమ, గ్రానైట్ పరిశ్రమపై ప్రజలు జీవన ప్రమాణాలు పెంచాలని తెలిపారు, నగిరి పవర్లూమ్స్ ఎక్కువగా ఉన్నాయని అక్కడ ప్రజలు అనుసరించి పరిశ్రమల నెలకొల్పడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు, పూతలపట్టు నందు ధనరాజు పల్లి నందు పరిశ్రమలు విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు

**1. పి.ఎం.ఇ.జి.పి. పథకం:** పి.ఎం.ఇ.జి.పి. పథకం సమీక్ష సందరరేగా, నెలకు 150 యూనిట్లను గ్రౌండింగ్ చేయుటకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ గారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా, ప్రతి మండలానికి 5 యూనిట్ల చొప్పున పి.ఎం.ఇ.జి.పి. యూనిట్ల గ్రౌండింగ్ లక్ష్యాన్ని పి.ఎం.ఇ.జి.పి.కు చెందిన ప్రతి పి.ఎం.ఇ.జి.పి. కు కేటాయించబడింది.

**2. పార్ట్నర్షిప్ సమ్మిట్-2025 - ఎం.ఓ.యు.యూనిట్లు:** పార్ట్నర్షిప్ సమ్మిట్-2025 లో కుదిరిన యూనిట్ల సమీక్షలో, సంబంధిత యూనిట్ హోల్డర్లు వివరమైన ప్రాజెక్ట్ నివేదిక ను సమర్పించి, రెండు వారాల లోపు ప్రాజెక్ట్ స్థలాన్ని ఖరారు చేయాలని తదుపరి చర్యల కోసం జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

**3. ఎం.ఓ.యు. యూనిట్ల సమస్యల పరిష్కారం:** ఎం.ఓ.యు.యూనిట్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, ప్రాజెక్టుల అమలును వేగవంతం చేయుటకు ఎం.ఓ.యు.జనరల్ మేనేజర్ మరియు ఎం.ఓ.యు. జోనల్ మేనేజర్ లు యూనిట్ హోల్డర్లతో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు.

**4. అనుమతులు /లైసెన్సుల మంజూరు:** ఎం.ఓ.యు. యూనిట్లకు సంబంధించి అన్ని అనుమతులు / అనుమోదనలు / లైసెన్సులు నిర్దేశిత కాలపరిమితిలో ఆలస్యం లేకుండా మంజూరు చేయాలని అన్ని లైన్ డిపార్ట్మెంట్లను ఆదేశించారు.

**5. హ్యాండ్ హోల్డింగ్ సహకారం:** యూనిట్ల అమలులో హ్యాండ్ హోల్డింగ్ సేవలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు , తిరుపతి ఛాప్టర్ కమిటీకి ప్రతినిధి తెలిపారు

**6. విద్యుత్ సరఫరా సమస్యలు:** జిల్లాలోని 10 పరిశ్రమల క్లస్టర్లను సందర్శించి, విద్యుత్ అంతరాయ సమస్యలపై పరిశీలన చేసి, తదుపరి సమావేశంలో నివేదిక సమర్పించాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

**7. డీజిల్ మరియు పెట్రోల్ ధరల వ్యత్యాసం అంశం:** డీజిల్ మరియు పెట్రోల్ ధరల వ్యత్యాసంపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించేందుకు జోనల్ మేనేజర్ ను ఆదేశించారు.

**8. ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ ఏర్పాటు:** మధు చేసిన విజ్ఞప్తి మేరకు, ఒక నెలలోపు ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీలను ఏర్పాటు చేయాలని జోనల్ మేనేజర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమం లో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సూరిబాబు, జెడ్ ఎం సుబ్బారావు, ఎల్ డి ఎం హరీష్, ఎస్పీడీసీఎల్ ఎస్సీ ఈ ఇస్మాయిల్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి గుణ భూషణ్ రెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీదేవి, గ్రౌండ్ వాటర్ అధికారి గోవర్ధన్ రెడ్డి, డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, మార్కెటింగ్ ఏడి పరమేశ్వరన్, ప్రతినిధి దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లాలో క్ష్మ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఏ. సూర్యకుమారి. ఐ.ఏ.ఎస్. పర్యటన: అంగన్‌వాడీ సేవలపై కీలక సమీక్ష



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ క్ష్మ, శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల శాఖ కార్యదర్శి గారు ఈరోజు తిరుపతి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ సాధికారత అధికారి, సి.డి.పి.ఓలు సూపర్‌వైజర్లతో కలిసి కీలక పనితీరు సూచికలపై సమీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కార్యదర్శి గారు జిల్లాలోని చిన్నారులు మరియు గర్భిణీ క్ష్మల ఆరోగ్య స్థితిగతులపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా ఈ క్రింది అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలో పిల్లల్లో ఎదుగుదల లోపం, వయస్సుకు తగ్గ బరువు లేకపోవడం, తక్కువ బరువు ఉన్న చిన్నారుల శాతాన్ని తగ్గించడానికి



తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. గ్రేడ్-1, గ్రేడ్-2 లో ఉన్న పిల్లలకు ప్రత్యేక పోషకాహారం అందేలా చూడాలని ఆదేశించారు. కౌమార దశ గర్భధారణలు జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టాలని, కౌమార దశ గర్భధారణల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. పూర్వ ప్రాథమిక విద్య అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య నాణ్యతను పెంచాలని, చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యాబోధన అందాలని స్పష్టం చేశారు. డిజిటల్ బోధనా పద్ధతులను అలవర్చుకోవాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని కార్యదర్శి హెచ్చరించారు. ప్రతి సూపర్‌వైజర్ మరియు సి.డి.పి.ఓ తమ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను నిరంతరం సందర్శించి, పంపిణీ అవుతున్న ఆహార నాణ్యతను తనిఖీ చేయాలి. పోషణ్ ట్రాకర్‌లో ఎప్పటికప్పుడు ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలి. వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకుని రక్తహీనత బాధితులకు తగిన చికిత్స అందేలా చూడాలి. ఈ సమావేశంలో జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ సాధికారత అధికారిణి ఎస్.వసంత బాయి, జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల సి.డి.పి.ఓలు, సూపర్‌వైజర్లు మరియు ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమం అంటేనే కూటమి ప్రభుత్వంనినిప్రజా దర్బార్ లో

## మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగుణ



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి

ఏపీజీ, బిసి చైర్మన్ తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు.సుగుణమ్మ నివాసం వద్ద జరిగిన ప్రజా వేదిక కార్యక్రమానికి తిరుపతిలో ప్రజలు భారీగా తరలివచ్చి వారి సమస్య లు అర్జీ రూపంలో తెలపడం జరిగినది. ఈ సందర్భంగా సుగుణమ్మ





మాట్లాడుతూ..మొత్తం 31 అర్జీలు రాగ అధికారులకు ఫోన్ చేసి కొన్ని సమస్యలు పరిష్కరించారు. మరియు ఇంటి స్థలాల కొరకు 08 అర్జీలు, పెన్షన్ కొరకు 10, రేషన్ కార్డ్స్ కొరకు 2 అర్జీలు, జాబ్ కొరకు 1, ట్రాఫిక్ సమస్యలు కొరకు 1, టిపిఒ సమస్య కొరకు 1, అర్జీలు శ్మశానం సమస్య 01 మరియు కార్యక్రమానికి తిరుపతి జిల్లా పార్లమెంట్ అధ్యక్షురాలు పనాబాక లక్ష్మి, నగర పార్టీ ప్రెసిడెంట్ చినబాబు, రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ, సూరా.సుధాకర్దం రెడ్డి, మన్యం శ్రీనివాసులు, కరాటే చంద్ర, తులసి, మునిశేఖర్ రాయల్, ఆర్పీ శ్రీనివాసులు, బిజీ కృష్ణ యాదవ్, మూర్తీ రాయల్, విశ్వనాథం, రాజారం, రేవతి, హేమావతి, సూర్య కుమారి, అనిత, సుజాత మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# కృష్ణ యాదవ్ చేతుల మీదుగా రైతులకు రాజముద్ర పాస్ పుస్తకాలు

### శ్రీకాళహస్తి మండలంలోనే మొట్ట మొదట పంపిణీ గ్రామం - వీఆర్వో పూర్ణిమకు అభినందనలు

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి రూరల్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూములకు ప్రభుత్వ రాజముద్ర కలిగిన కొత్త పాస్‌పుస్తకాలను జారీ చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఈ కార్యక్రమం అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి మండలంలో మొట్టమొదటిసారిగా ముచ్చివోలు సచివాలయ పరిధిలోని బోడావారిపల్లి గ్రామ రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల టిడిపి అధ్యక్షులు అక్షింతల.కృష్ణ యాదవ్ పాల్గొని రైతులకు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి యొక్క ఆదేశాలతో త్వరితగిన శ్రీకాళహస్తి నియోజకవర్గం రైతులకువారి భూములకు భరోసా లభిస్తోందని తెలియజేసారు. అదేవిధంగా



గత వైయస్ఆర్సీపీ పాలనలో రీసర్వే పేరుతో రైతుల భూములపై అనిశ్చితి నెలకొందని అప్పట్లో జగన్మోహన్ రెడ్డి ఫోటోలు ముద్రించిన పాస్ పుస్తకాలు ఇవ్వడం వల్ల భూముల భద్రత పై రైతుల్లో భయం ఏర్పడిందని అన్నారు. ఆ భయమే రైతులను ఆలోచింపజేసి ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఓడించడానికి కారణమైందని వ్యాఖ్యానించారు. అదే సమయంలో ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు రైతులకు భరోసా ఇచ్చారని అధికారంలోకి వచ్చిన వెంటనే నిష్పక్షపాత సర్వే నిర్వహించి ఏ నాయకుడి ఫోటో లేకుండా కేవలం ప్రభుత్వ రాజ ముద్రతో పాస్ పుస్తకాలు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇచ్చిన హామీ ప్రకారమే రాష్ట్ర వ్యాప్తంగా ఈ పంపిణీ కార్యక్రమం జరుగుతూ ఉండగా..శ్రీకాళహస్తి మండలంలోనే మొట్ట మొదటగా ముచ్చువోలు సచివాలయ పరిధిలోని బోడా వారి పల్లి రైతులకు కొత్త పాస్ పుస్తకాలు అందజేస్తున్నామని తెలిపారు. రైతులు ప్రస్తుతం ఉన్న పాత పాస్ పుస్తకాలను రెవెన్యూ అధికారులకు సమర్పించి, వాటి స్థానంలో ప్రభుత్వ రాజ ముద్రతో జారీ చేసిన కొత్త పాస్ పుస్తకాలను స్వీకరించాలని ఆయన సూచించారు. కొత్త పాస్ పుస్తకాలలో ఏవైనా పొరపాట్లు ఉంటే సంబంధిత సచివాలయం ద్వారా దరఖాస్తు చేసుకొని సవరణ చేసుకునే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ముఖ్య పాత్ర పోషించిన వీఆర్ఓ పూర్ణిమను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రైతుల హక్కులను కాపాడే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం అని ఇవి రైతులకు దీర్ఘకాలిక భద్రతను కల్పిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జిలు నరసయ్య, చరణ్.చెలికం శ్రీకాంత్ రెడ్డి, బూత్ ఇన్చార్జిలు మురళి మోహన్ రెడ్డి. మల్లికార్జున్, పవన్ రాయల్, సుబ్బు రాయల్, రెవెన్యూ అధికారులు. స్థానిక రైతులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# తహసీల్దార్ ఆధ్వర్యంలో పేదలకు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

నూతన సంవత్సరీర సందర్భంగా బిఈపిసి ఫౌండేషన్ తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం గోపాల్ రావు గిరిజన కాలనీలోని 25 మంది వృద్ధులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక తాసిల్దార్ సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున వృద్ధుల కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు రియాజ్ ను ఆయన అభినందించారు. స్థానికంగా ఉన్న యువత ఇటువంటి కార్యక్రమాల్లో భాగస్వాములు అయి మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన కోరారు. అనంతరం వరదయ్యపాలెం పంచాయతీ సెక్రటరీ బసిరెడ్డి మాట్లాడుతూగత పది సంవత్సరాలుగా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బిఈపిసి ఫౌండేషన్ ను ఆయన అభినందించారు. రియాజ్ మాట్లాడుతూ..ఈ కార్యక్రమానికి సహకారం అందించిన దాతలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి, విఆర్ఓ కిరణ్, బిఈపిసి సభ్యులు అబ్దుల్లా, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు...



# మత్తేరిమిట్ట బాబు రెడ్డికి నివాళులు అర్పించిన - కూరపాటి శంకర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం, మతేరిమిట్ట గ్రామానికి చెందిన టీడీపీ గ్రామ అధ్యక్షులు బాబు రెడ్డి, రాదా రెడ్డి, ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కూరపాటి శంకర్ రెడ్డి, నేడు మెతేరిమిట్టలోని బాబు రెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ముందుగా మరణించిన రాధ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం బాబు రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కూరపాటి శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. కుటుంబ పెద్దను కోల్పోవడం తీరని లోటని ఆ స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుఖః సమయంలో బాబు రెడ్డి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో శంకర్ తో పాటు మండల పార్టీ అధ్యక్షులు పిన్నమరెడ్డి యుగంధర్ రెడ్డి కుమార్ రెడ్డి, ఉమాపతి, క్లస్టర్ ఇంచార్జులు నిర్మల్ కుమార్, నాగరాజు, నాయకులు కువ్వకొల్లి ప్రసాద్ రెడ్డి, కడూరు.రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# పదవులు పొందిన నాయకులకు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని సరోజినీదేవి కళ్యాణ మండపంలో వివిధ పదవులు పొందిన నాయకులకు ముదిరాజ్ సంఘం తరపున గురుమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. తిరుపతి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రమణయ్య, ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి పిల్లారి.బత్తినయ్య, తంగేళ్ళపాలెం సింగిల్ విండో చైర్మన్ భీమాల.భాస్కర్, తొట్టంబేడు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి చిల్లకూరు.బాలసుబ్రమణ్యం, కట్ట.పుట్టాలమ్మ చైర్మన్ పాడి.రాజేంద్ర, రాష్ట్ర ముదిరాజ్ సంఘం కార్యదర్శి అల్లిపూడి.వెంకటేశ్వర్లు, శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు సామ.అంకయ్య, డిసిసి బ్యాంక్ డైరెక్టర్ కూనాటి.నాగరాజు, అఖిల భారతీయ కూలీ ముదిరాజ్ తిరుపతి చైర్మన్ కుర్రకాల్వ.వేణు, వడమాలపేట మండల వీఆర్వోల సంఘం ప్రెసిడెంట్ పి.చంద్రబాబు, ఏపీ మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు స్టేట్ డైరెక్టర్ తేరని.జయరాం రెడ్డి, రేణిగుంట మండల టీఎన్టియుసి అధ్యక్షులు కుర్రపాక.శీను, మొదలైన నాయకులకు ముదిరాజ్ సంఘం తరపున పూలమాలాలు వేసి దుశ్యాలవులతో జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని అదేవిధంగా ముదిరాజులను రాజకీయంగా ఆర్థికంగా విద్యాపరంగా మన వంతు సహాయ సహకారాలు అందిస్తూ అభివృద్ధిలోకి తీసుకురావాలని తెలియజేశారు...

# ఎస్టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి

రా(ష్టోపాధ్యాయ సంఘం ఎస్టీయూ శ్రీకాళహస్తి శాఖ సభ్యులు మండల విద్యాశాఖ అధికారులు భువనేశ్వరీ, ఏ.బాలయ్యను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారుల చేత ఎస్టీయూ 2026 డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుణశేఖర్, నిమధు మాట్లాడుతూ.. మండలంలోని ఉపాధ్యాయులకు ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని విద్యాశాఖ అధికారులను కోరడం జరిగినది. విద్యాశాఖ అధికారులు సానుకూలంగా స్పందిస్తూ మండల ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు లేకుండా ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి.సుధాకర్ యాదవ్, జిల్లా అసోషియాట్ అద్యక్షులు శ్రీనివాసులు, అదనపు ప్రధాన కార్యదర్శి గుమ్మడి.మురళి, జిల్లా ఉపాధ్యక్షులు తొండు కృష్ణయ్య, ధన కిషోర్, జిల్లా కార్యదర్శి రమణయ్య, ఆర్గనైజ్ సెక్రెటరీ శ్రీహరి, మునిబాబు ఎంఆర్పి మాధవయ్య తదితరులు పాల్గొన్నారు...

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శనివారం 03 జనవరి 2025


# నేడు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పర్యటన వివరాలు

**ఉదయం దొరవారిసత్రం మండలంలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ**

**మధ్యాహ్నం నాయుడుపేటలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మానం**

ప్రజభూమిప్రతినిధి – సూళ్లూరుపేటటౌన్



సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ నేడు నియోజకవర్గంలో నిర్వహించబోయే వివిధ ప్రభుత్వ, సామాజిక కార్యక్రమాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. దొరవారిసత్రం మండలం మానేరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను సుమారు 185 మంది రైతులకు ఎమ్మెల్యే స్వయంగా పంపిణీ చేయనున్నారు. మధ్యాహ్నం 03:00 గంటలకు నాయుడుపేట ఎంపీడీఓ కార్యాలయంలో భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొంటారు. ఈ సందర్భంగా విద్యా రంగంలో విశేష సేవలు అందిస్తున్న నాయుడుపేట మండలానికి చెందిన మహిళా ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానం మరియు ఘన సన్మానం నిర్వహించబడుతుంది. పైన పేర్కొన్న కార్యక్రమాలకు నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందరూ హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

# సామాన్య భక్తులకు జనవరి 2 నుండి 8వ తేదీ వరకు పూర్తిస్థాయిలో సర్వదర్శనం

**టిటిడి లోని అన్ని విభాగాల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు**

**భక్తులు సంయమనంతో శ్రీవారిని దర్శించుకోవాలి : టీటీడీ అదనపు ఈవో**

ప్రజభూమిప్రతినిధి – తిరుమల



తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనానికి భక్తులను జనవరి 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు పూర్తి స్థాయిలో సర్వదర్శనంలో అనుమతిస్తున్నట్లు టిటిడి అదనపు సిహెచ్ వెంకయ్య చౌదరి చెప్పారు. తిరుమలలోని క్యూలైన్లు, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లను శుక్రవారం ఉదయం అదనపు ఈవో అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆదనపు ఈవో మాట్లాడుతూ, వైకుంఠ ద్వార దర్శనానికి విచ్చేసే భక్తులకు నాలుగో రోజైన శుక్రవారం నుండి 8వ తేదీ వరకు పూర్తిగా సర్వదర్శనానికి కేటాయించినట్లు తెలిపారు. జనవరి 1వ తేదీ సాయంత్రం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తిరుమలకు వస్తున్నారని, జనవరి 1వ తేదీ రాత్రి నుండి సర్వదర్శనం భక్తులను వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతించినట్లు చెప్పారు. శ్రీవారి ఆలయంలో అన్ని ఆర్జిత సేవలు, బ్రేక్ దర్శనాలు, ప్రత్యేక దర్శనాలను టీటీడీ రద్దు చేసిందని తెలియజేశారు. టిటిడిలోని అన్ని విభాగాలు పూర్తిస్థాయిలో భక్తులకు సేవలందిస్తున్నారన్నారు. క్యూ లైన్ లలో వేచి ఉండే భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు శ్రీవారి సేవకుల ద్వారా నిరంతరాయంగా అందిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎప్పటికప్పుడు దర్శన సమయం, భక్తులు క్యూ క్యూలైన్లలోనికి నిర్దేశించిన ప్రవేశ మార్గాలను, పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా తెలియజేయస్తున్నట్లు చెప్పారు. అప్పటివరకు భక్తులు, యాత్రికల వసతి సముదాయాలలో విశ్రాంతి తీసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. అధిక రద్దీ దృష్ట్యా భక్తులు అధికారుల సూచనలను గమనిస్తూ స్వామి వారి వైకుంఠ ద్వార దర్శనాన్ని సంయమనం పాటిస్తూ చేసుకోవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. అదనపు ఈవో వెంట వివిధ విభాగాల అధికారులు ఉన్నారు.

# వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంనినిఇప్పుడు అభివృద్ధికి అడుగడుగునా ఆటంకాలు

**- అల్లం సుమతి టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు**

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని కైలాసగిరి కాలనీలో ఉన్న మునిసిపల్ ప్రాథమిక పాఠశాల గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. విద్యార్థులకు కనీస మౌలిక వసతులు లేకుండా పాఠశాల దుస్థితిలో కొనసాగింది. నాడు – నేడు అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేసినా ఆ పథకం ఈ పాఠశాలకు మాత్రం కాగితాలకే పరిమితమైంది. గత వైసీపీ ప్రభుత్వం సమయంలో పాఠశాల అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేశారు. ఆ నిధులను పక్కదారి మళ్లించి వాటిని సరైన విధంగా వినియోగించకపోవడం, పనులను మధ్యలోనే ఆపేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ సమయంలో పాఠశాలలో కేవలం 65 మంది విద్యార్థులే ఉండగా.. తగిన మౌలిక వసతుల లేమి కారణంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ఇతర పాఠశాలలకు తరలించాల్సిన పరిస్థితి నెలకొంది.నిప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పరిస్థితి పూర్తిగా మారింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అర్థాంతరంగా ఆగిపోయిన పనులను తిరిగి ప్రారంభించి పాఠశాల అభివృద్ధిని వేగవంతం చేస్తున్నారు. విద్యార్థులకు అవసరమైన బాత్రూమ్స్, తాగునీరు, అధ్వానంగా ఉన్న పాఠశాల ముందర భాగంలో గ్రావెల్ మట్టితో సుందరంగా తీర్చిద్ది రోడ్డు వసతి కల్పించారు ఇతర మౌలిక సదుపాయాలు అందేలా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసి, పనులు వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.నిశ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని పాఠశాల అభివృద్ధికి కృషి చేయడంతో ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య వందకు పైగా పెరిగింది. ఇది ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధికి ప్రత్యక్ష నిదర్శనంగా కనిపిస్తోంది. కానీ ఇప్పుడు పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక, వైసీపీ నాయకులు నిందలు వేస్తూ పనులకు ఆటంకాలు కలిగించే ప్రయత్నాలుచేస్తున్నారు. గతంలో తామే ఆపేసినపనులపై నోరువిప్పని వైసీపీ, ఇప్పుడు అభివృద్ధిని అడ్డుకునేలా వ్యవహరించడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు...

# పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ ఎం.వి రావు ఫౌండేషన్ సేవలు చిరస్మరణీయం

ప్రజాభూమి ప్రతినిధి – కోట



నెల్లూరు జిల్లా కోట మండలం చెందోడు గ్రామ పంచాయతీ పరిధిలో పచ్చదనం పరిశుభ్రత క్రింద విద్యానగర్, చెందోడు గ్రామాలలో వీధులను శుభ్రపరచుట, మురుగు కాలువలను శుభ్రపరిచే పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం చందోడు గ్రామానికి చెందిన ఎం.వి రావు ఫౌండేషన్ నిర్వాహకులు గుడ్డలు పంపిణీ చేశారు. స్వర్గీయ, విద్యాప్రదాత, ముప్పవరపు. వెంకటేశ్వరరావు, ముప్పవరపు. ఆదిలక్ష్మి, జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఎం.వి.రావు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చందోడు గ్రామ టీడీపీ నాయకులు బి.రఘునాథ్, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ లు పాల్గొని వారి చేతుల మీదగా చందోడు పంచాయతీలో పని చేసే పంచాయతీ కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ముందుగా వెంకటేశ్వరరావు ఆదిలక్ష్మి చిత్రపటాలకు పూలమాల వేసి జ్యోతి ప్రజలవన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎం.వి.రావు. ఫౌండేషన్ నెల్లూరు జిల్లా వ్యాప్తంగా వేలాది కార్యక్రమాల నిర్వహించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొనటమే కాక వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మిను ప్రజల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచేలా లీలా మోహన్ కృషి చేస్తున్నారని కొనియాడారు. జనవరి 4 ఆదివారం ఎం.వి.రావు.ఫౌండేషన్. ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారని పంచాయతీ మహిళలందరూ ఈ పోటీలలో పాల్గొని ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలని ముప్పవరపు లీలా.మోహన్ కృష్ణ కోరారు. తదుపరి చెందోడు పంచాయితీలో పంచాయతీ కార్మికులుగా పని చేస్తున్న వారికి అవసరమైన దుస్తులను ఎంవి రావు ఫౌండేషన్ నిర్వాహకులు అందజేయగా వాటిని కార్మికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.వి రావు. ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు.లీలా.మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం.విజయలక్ష్మి, రైతు భరోసా కేంద్రం ఇంచార్జ్ జి.మృదుల, గూడలి తెలుగుదేశం పార్టీ నాయకులు బూచి.సుబ్రమణ్యం, ఏ.రాంబాబు, కే.ధనుంజయ పారిశుద్ధ్య కార్మికులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు...

# ఘనంగా ఎస్టీయు క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాభూమి ప్రతినిధి – వెంకటగిరి టౌన్

తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నందు వెంకటగిరి మండల విద్యాశాఖాధికారులు నారా.కొండయ్య నాయుడు మరియు చింతకాని.బాబయ్య చే నూతన సంవత్సరం సందర్భంగా ఎస్టీయు తిరుపతి జిల్లా శాఖ ముద్రించిన సరస్వతి క్యాలెండర్ మరియు స్టిక్కర్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ..వంద రోజుల ప్రణాళికను చక్కగా అమలు చేసి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని మరియు ప్రాథమిక స్థాయిలో అమలుపరుస్తున్న జిఎఫ్ఎల్ ఎన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తద్వారా జిల్లాలో వెంకటగిరి మండలాన్ని ప్రథమ స్థానంలో ఉంచాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ తాళ్ళూరు.శ్రీనివాసులు నాయుడు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, డివిజన్ కన్వీనర్ చెంచు రత్నయ్య, మండల అధ్యక్షులు బుచ్చి.పోతులూరు, మండల ప్రధాన కార్యదర్శి వజ్రాల.సురేష్, గయాజుద్దీన్, చీమల కృష్ణయ్య, వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు, కృష్ణయ్య, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు...

# ఉచిత కంటి వైద్య శిబిరంలో 65 మందికి వైద్య పరీక్షలు

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం



రామచంద్రపురం మండలంలోని కుప్పం బాదూరు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 65 మంది బ్యాంకు ఖాతాదారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. శుక్రవారం కుప్పం బాదూరు లో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, డాక్టర్ అగర్వాల్ కంటి వైద్యశాల సంయుక్తంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ కే శ్రీనివాసులు మాట్లాడుతూ ఖాతాదారుల ఆరోగ్య సంరక్షణకే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించామని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో అగర్వాల్ కంటి వైద్యులుని వైద్య పరీక్షలు నిర్వహించి, కంటి చూపు మెరుగుపడేందుకు ఐ డ్రాప్స్ ను ఉచితంగా పంపిణీ చేశారు. తదుపరి వైద్య సేవల కోసం డాక్టర్ అగర్వాల్ కంటి వైద్యశాలకు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, వైద్య సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు

# రైతులు భూ రీ సర్వే తో భూ సమస్యలను పరిష్కరించుకోండి

**భూ సర్వే ను త్వరితగతిన పూర్తి చేయండి –తాహసిల్దార్ మధుసూదన్ రావు**

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో రైతుల భూ సమస్యలను ప్రవేశపెట్టిన భూ రీ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తహశీల్దార్ యు మధుసూదన్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని



రావిళ్లవారిపల్లి గ్రామంలో భూ సర్వే ను గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ రీ సర్వే నిర్వహించేముందు సంబంధిత రైతులకు నోటీసులు ఇచ్చి నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. భూ రీ సర్వే నిర్వహించిన అనంతరం సంబంధిత రైతులకు ఎల్పీఎం నెంబర్ కేటాయించాలన్నారు. అనంతరం వివాదాస్పదమైన భూములకు సంబంధించిన రెవిన్యూ రికార్డులను పరిశీలించి పరిష్కరించారు. భూ రీ సర్వే ను త్వరితగతిన పూర్తిచేయాలని సర్వే సిబ్బందిని ఆదేశించారు. భూ రీ సర్వేలో ప్రభుత్వ భూములు, కుంటలు, వాగులు, చెరువులను గుర్తించాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణ గురై ఉంటే సంబంధిత ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి ప్రభుత్వ భూమి నుండి ఖాళీ చేయించాలన్నారు. రీ సర్వే కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అమృత, వీఆర్వోలు , నరసింహులు, రైతులు పాల్గొన్నారు.

# కూరపాటి శంకర్ రెడ్డి కి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన బత్తులవల్లం దిలీప్

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం



తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం బత్తలవల్లం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ తడ ప్రభుదాస్ కుమారుడు డీపీ సొల్యూషన్స్ అధినేత తడ దిలీప్ కుమార్ 2026 నూతన సంవత్సరం సందర్భంగా సత్యవేడు నియోజకవర్గం ప్రోగ్రామ్ కో – ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకముగా కలసి శాలువాతో సత్కారించి 2026 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. సత్యవేడు నియోజకవర్గంలో టీడీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న కూరపాటి శంకర్ రెడ్డి, ఉన్నత స్థాయికి వెళ్లాలని మీరు మీ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు...

# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం..!

ప్రజా భూమి ప్రతినిధి, చందగిరి



జాతీయ రహదారి భద్రతా మాసం 2026 లో భాగంగా వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ జి ఎస్ హై స్కూల్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్ అతికా నాజ్ , మెడికల్ ఆఫీసర్ పూజావాణి, పోలీస్ సిబ్బందితో కలిసి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, హెల్మెట్లు ధరించాలని, మోటార్ కార్లు, ట్యాక్సీ డ్రైవర్లు సీటు బెల్టులు ధరించాలని వాహనదారులకు సలహాలు ఇచ్చారు. అవగాహన కల్పించారు. ప్రమాదాలకు కారణమయ్యే ట్రిపుల్ రైడింగ్‌పై రహదారి వినియోగదారులకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలను వాహనాలు నడపడానికి అనుమతించవద్దని సూచించారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడపడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ నడపడం, వాటి ప్రభావం మానవ జీవితంపై పడుతుందని, డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనాలు నడుపుతూ హెల్మెట్ ధరించి వెళ్లే వాహనదారులకు, కార్లలో సీటు బెల్టులు ధరించి వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పైడి అంకయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. చంద్రయ్య మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# భూపట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఎమ్మార్వో

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలం జువ్వినట్టు పంచాయతీలోని ఇసుకనట్టు, నాగులమ్రి, బిట్ వన్ గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ కూటమి ప్రభుత్వ పరిపాలన భాగంలో శుక్రవారం నాడు ఎమ్మార్వో సయ్యద్ ఇక్బాల్




ఆధ్వర్యంలో రైతులకు భూ పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల టిడిపి అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి విచ్చేశారు. జువ్వినట్టు పంచాయతీలోని గ్రామాలకు మొత్తం కొత్తగా 55 పాసుపుస్తకాలు మంజూరు కాగా కొంతమంది రైతుల అభ్యర్థన మేరకు కొన్ని పాస్ పుస్తకాలను సరి చేసుకొనుటకు నిర్ధారించి మిగతా వాటిని పంపిణీ చేయడం జరిగింది. భూ పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి సాగునీటి సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి, టిడిపి నాయకుడు ద్వారకనాథరెడ్డి, జనసేన నాయకుడు చంద్రయ్య, వీఆర్వోఓ హరిబాబు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

# వాకాడు మండలాన్ని విజిట్ చేసిన ఆర్డిఓ

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు



జిల్లాల పునర్విభజన భాగంగా వాకాడు, చిట్టమూరు మండలాలను సూళ్లూరుపేట సబ్ డివిజనల్ ఆఫీసర్ అండ్ డివిజనల్ మెజిస్ట్రేట్ ఈ.కిరణ్మై మొదటి సారిగా వాకాడు మండలాన్ని విచ్చేసి తాసిల్దార్ కార్యాలయాన్ని మరియు మండల ప్రజా



పరిషత్ కార్యాలయాన్ని విజిట్ చేశారు. తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సయ్యద్ ఇక్బాల్ సహకారంతో కార్యాలయ పరిస్థితులను మరియు సిబ్బంది పని చేసే వివరాలను ఆరా తీశారు. మండల డిప్యూటీ తాసిల్దార్ సయ్యద్. రఫీ ద్వారా కార్యాలయ భవన రూములను మరియు రికార్డు రూములలో పొందుపరిచిన ఫైల్స్ ను తనిఖీ చేసి వివరాలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సాయి ప్రసాదును వాకాడు మండల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ విధానాలు నేరుగా ప్రజలకు చేర వేసే బాధ్యతను మీరు తీసుకోవాలని పేద వారికి సహాయం చేయాలని పనిచేస్తున్న సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఆర్డీవో ఈ కిరణ్మై విచ్చేసిన సందర్భంగా ఎంఈఓలు ఆనంద్ బాబు, నసీం ఆలీ, పంచాయతీరాజ్ ఏఈ కిరణ్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, వీఆర్వోఓ శ్రీనివాసులు, కార్యాలయాల సిబ్బంది పాల్గొని ఆర్డీవోకు కృతజ్ఞతలు తెలిపారు...

# అంకితభావంతో పనిచేసే కార్యకర్తలే పార్టీకి శ్రీరామరక్ష

## సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ, మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం





ప్రజాభూమిప్రతినిధి నాయుడుపేటరూరల్

తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి, వారి గుర్తింపునకు పెద్దపీట వేస్తుందని సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. సోమవారం నాయుడుపేట పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో నిర్వహించిన సుపరిపాలన – కార్యకర్తల అభినందన సభలో ఎమ్మెల్యే విజయశ్రీ, మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిలు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గవ్యాప్తంగా సుపరిపాలన తొలి అడుగులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 32 మంది కార్యకర్తలను ఎమ్మెల్యే శాలువా కప్పి, ప్రశంసాపత్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ, మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటేనే కార్యకర్తల పార్టీ. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నంటి ఉండి, ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం కృషి చేస్తున్న ప్రతి కార్యకర్త అభినందనీయుడు. సుపరిపాలన అందించడంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకం. అంకితభావంతో పనిచేసే ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో తగిన గుర్తింపు మరియు ప్రోత్సాహం ఉంటుంది. కార్యకర్తల కష్టాన్ని గుర్తించి గౌరవించుకోవడం మన బాధ్యతః అని స్పష్టం చేశారు. అనంతరం, నియోజకవర్గ అభివృద్ధిలో కార్యకర్తలు భాగస్వాములు కావాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్లను అరికట్టండి : గాలి మురళి నాయుడు






ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం, దిగువ కొనతనేరి గ్రామానికి చెందిన కోవి శశిధర్ ఎండేపల్లి, జగదీష్ లు ఇద్దరు స్నేహితులు పనులు నిమిత్తం డిసెంబర్ 31 వ తారీఖున సాయంత్రంగా శ్రీకాళహస్తికి వెళుతుండగా శ్రీకాళహస్తి నుంచి కనపర్తి వైపు ఇసుక కోసం వస్తూ శేషమ నాయుడు కండ్రిగ, అరుంధతి వాడనందు మద్యం సేవించిన ట్రాక్టర్ డ్రైవర్ వారిద్దరిని అదుపుతప్పి వాహనాన్ని కంట్రోల్ చేయకపోవడంతో వారిద్దరు యువకులు ఎగిరి మల్లె తోటలో పడడంతో చుట్టు పక్కల ఉన్న గ్రామ ప్రజలు కాపాడి అంబులెన్స్ కు ఫోన్ చేయడంతో కనపర్తి రోడ్డు అంతా ట్రాఫిక్ జామ్ అవడంతో వారిని కొనతనేరి గ్రామానికి చెందిన వారు విషయం తెలుసుకొని ఏరియా హాస్పిటల్ నందు చేర్చి పోలీసు యంత్రాంగానికి సమాచారం అందజేయడంతో సీఐ తిమ్మయ్య వెంటనే స్పందించి ట్రాక్టర్ తొట్టంబేడు పోలీస్ స్టేషన్ కు తీసుకుపోవడం జరిగింది. మొదలే కనపర్తి రోడ్డు సింగిల్ రోడ్డు కావడంతో నిరంతరం స్కూలుకు వెళ్లే విద్యార్థులు, ద్విచక్ర వాహనదారులు, ఆటోవాళ్లు, ఇటుక రాయి ట్రాక్టర్లు, మెటల్ లారీలు వెళ్లడంతో ట్రాఫిక్ సమస్య తయారైందని ప్రజలు ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని పోవాల్సిన పరిస్థితి దాపురించిందని శేషమ నాయుడు కండ్రిగ, పూడి, ఇలగనూరు, గుర్రప్ప నాయుడు కండ్రిగ, దిగువ కొనతినేరి, ఎగువ కొనత నేరి, కొన్నలి, పిల్లమేడు, కాసరం, వెంకటగిరి వరకు ఈ రోడ్డు గుండా ప్రయాణించడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని శ్రీకాళహస్తి శాసనసభ్యులు వెంకట సుధీర్ రెడ్డి చొరవ చేసుకుని రోడ్డును ఆధునీకరించాలని మద్యం సేవించి వాహనాలను నడిపే వారిని అరికట్టాలని కోరారు. తిరుపతిలోని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఇద్దరి యువకులను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడు పరామర్శించి వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ద్వారా సహాయం అందజేస్తామని భరోసా కల్పించారు...

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

### నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

### పాల్గొన్న ఆర్డీఓ భాను ప్రకాష్, జడ్పీటీసీ సభ్యులు కోనేటి సుమన్



ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శుక్రవారం ఉదయం నారాయణవనం తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో అన్నదాతలకు ప్రభుత్వం అందించే నూతన పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రీ సర్వే ద్వారా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో భూములను సర్వే చేసి రైతులకు శాశ్వత పట్టాదారు పాసుపుస్తకాలను అందిస్తుందన్నారు. అలాగే సబ్సిడీ విత్తనాలు, గిట్టుబాటు ధరలకు రైతుల నాయకులు నుండి పంట కొనుగోలు, అన్నదాత సుఖీభవ వంటి సంక్షేమ పథకాలతో రైతులను ఆదుకుంటుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగానే రాజముద్రలతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ భాను ప్రకాష్, జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్, నారాయణవనం మండల తహసిల్దార్ రోజా రాణి, ఎంపీడీవో అరుణ ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు,కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నాయుడుపేట మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే విజయశ్రీ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్

## 48 అర్జీల స్వీకరణ




ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేటటౌన్

ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించి, పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా నాయుడుపేట మున్సిపల్ కార్యాలయంలో ప్రజా దర్బార్ (పీజీఆర్ఎస్) కార్యక్రమం శుక్రవారం నాయుడుపేట మున్సిపల్ కార్యాలంలో ఘనంగా నిర్వహించారు. సూళ్ళూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ ఈ కార్యక్రమంలో పాల్గొని, స్వయంగా ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ ప్రజా దర్బార్‌కు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మొత్తం 48 అర్జీలు దాఖలు కాగా, వాటిని విభాగాల వారీగా ఎమ్మెల్యే సమీక్షించారు. మున్సిపల్ కమిషనర్ విభాగం 28 అర్జీలు (పారిశుధ్యం, డ్రైనేజీ, త్రాగునీరు మరియు ఇతర పట్టణ సమస్యలు), రెవెన్యూ (ఎమ్మెర్వో) విభాగం: 18 అర్జీలు (భూ సమస్యలు, రేషన్ కార్డులు, మరియు సర్టిఫికేట్లు) వైద్య ఆరోగ్య శాఖ: 02 అర్జీలు అర్జిదాలలో నుండి ఎమ్మెల్యే స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ప్రతి వినతిని ఆన్లైన్‌లో నమోదు చేసి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించడమైనది. ప్రజలు తమ సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా, నేరుగా మమ్మల్ని కలిసి విన్నవించుకునేందుకే ఈ ప్రజా దర్బార్‌ను నిర్వహిస్తున్నాం అని పేర్కొన్నారు. అర్జీలు సమర్పించిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పర్యవేక్షిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# బ్రహ్మం చౌదరి నాయకత్వం స్ఫూర్తిదాయకం!

## డా.యం.ఉమేష్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తెలుగుదేశం పార్టీ చేసే ప్రజాహిత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ.. ప్రతిపల అనైతిక చర్యలకు ఎప్పటికప్పుడు సరైన పద్ధతిలో సమాధానం చెప్పే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం చౌదరి నాయకత్వం స్ఫూర్తిదాయకమని బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయబోతున్న బ్రహ్మం చౌదరికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి చిత్రపటాన్ని అందిస్తూ దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీ తనకు అప్పగించిన ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడానికి అంకితభావంతో పనిచేసే క్రమశిక్షణ కలిగిన తెలుగుదేశం పార్టీ సైనికుడు బ్రహ్మం చౌదరి అని చంద్రబాబు నాయుడు,మరియు లోకేష్ ఆలోచనా సరళికి అనుగుణంగా.. చిత్తశుద్ధితో పని చేయడం బ్రహ్మం చౌదరికి ఉన్న గొప్ప లక్షణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తెలుగు యువత రాష్ట్ర నాయకుడు రాగల ఆనంద్ గౌడ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, కృష్ణమూర్తి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు...

# పదహారు సంవత్సరాల లోపు పిల్లలు మోటార్ సైకిల్ నడుపడం చట్టరీత్యా నేరం




ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

పదహారు సంవత్సరాల లోపు పిల్లలు మోటార్ సైకిల్ నడుపడం చట్టరీత్యా నేరమని మోటార్ వాహనాల తనిఖీ అధికారి, తిరుపతి కె. అతిక నాజ్ పేర్కొన్నారు. శుక్రవారం 37 వ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా స్థానిక ఎస్ జి ఎస్ మరియు ఎస్ వి ఓరియంటల్ తిరుమల తిరుపతి దేవస్థానం హై స్కూల్ లోని 9 మరియు 10 వ తరగతి విద్యార్థులకు మోటార్ వాహనాల తనిఖీ అధికారి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వాహనాల తనిఖీ అధికారి మాట్లాడుతూ పదహారు సంవత్సరాల లోపు పిల్లలు గేర్ లేని ద్విచక్ర వాహనాలు సైతం నడుపడం చట్టరీత్యా నేరమని, శిరస్త్రణం యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. రహదారి భద్రత ట్రాఫిక్ సిగ్నల్స్, హెచ్చరిక సంకేతాల గురించి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. రహదారి భద్రత వైద్యురాలు డాక్టర్.పూజ వాణి ఉపాధ్యాయ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు, మానవ ప్రాణ రక్షణ విలువలను తెలియచేసారు. ఈ కార్యక్రమం లో స్కూల్ యాజమాన్యం చంద్రయ్య , మరియు సిబ్బంది, వే ఫౌండేషన్ అంకయ్య. తదితరులు పాల్గొన్నారు.

# కిషోర్ నాయుడు కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎంజిఎన్ఆర్ఇ సిబ్బంది



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

చిట్టమూరు మండలం లో టిడిపి పార్టీ కార్యాలయంలో కిషోర్ నాయుడు కి ఫీల్డ్ అసిస్టెంట్ బల్లి ఉదయ్ ఆధ్వర్యంలో ఎంజిఎన్ఆర్ఇ సిబ్బందితో కలసి శాలువా కప్పి, పూల బుక్ అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. కిషోర్ నాయుడు మాట్లాడుతూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ ఆరోగ్యంగా ఉండాలని, కొత్త సంవత్సరం ప్రజలకు ఎటువంటి లోటు పాట్లు లేకుండా చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉదయ్, గున్నయ్య, శరత్ ఎంజిఎన్ఆర్ఇ సిబ్బంది పాల్గొన్నారు...

# శ్రీసంకల్ప భవన నిర్మాణ కార్మిక సంఘం ఎస్సైకి వినతి పత్రం అందజేశారు



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

1వ పట్టణ సిఐ ఎస్ఐకి శ్రీకాళహస్తిలో ఉన్న భవన నిర్మాణ కార్మికులను బ్రిడ్జి కూడలి నుంచి ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసు వారి ఆదేశాల మేరకు బ్రిడ్జి అవతల గ్రంథాలయ శాఖ వద్దకు తరలించడం కోసం వినతి పత్రం ఇవ్వడానికి శ్రీ సంకల్ప భవన నిర్మాణ కార్మిక సంఘం వైస్ ప్రెసిడెంట్ దివాకర్ సలహా కమిటీ అధ్యక్షులు బాలాజీ సోషల్ మీడియా కన్వీనర్ మరియు ట్రెజరర్ రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

# నేషనల్ ఆర్.టి.ఐ ప్రొటెక్షన్ ఫోర్స్ మరియు నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ నుండి ముగ్గురు సభ్యులు తొలగింపు



ప్రజాభూమి ప్రతినిధి – చిల్లకూరు

నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలంలో శుక్రవారం నేషనల్ ఆర్.టి.ఐ ప్రొటెక్షన్ ఫోర్స్ మరియు నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ నేషనల్ చైర్మన్ డాక్టర్ ఎస్ కే జిలాని భాష పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మన సంస్థలో పని చేస్తూ క్రమశిక్షణ రాహిత్యం కింద సంస్థకు చెడ్డ పేరు తెస్తున్నటువంటి ముగ్గురు సభ్యులను శాశ్వతంగా తొలగిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వీరిలో ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మురారి.మధు, ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె అబ్దుల్లా మరియు ఏపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ మస్తాన్ లను శాశ్వతంగా తొలగించడం అయినది. ఇక మీదట పై ముగ్గురు వ్యక్తులు ప్రభుత్వ కార్యాలయాల్లోకి వెళ్లి సంస్థ పేరు చెప్పిన గుర్తింపు కార్డు వాడిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇక మీదట పై ముగ్గురు వ్యక్తులకు మా సంస్థకు సంబంధాలు లేవు ప్రభుత్వ అధికారులు ప్రజలు దీనిని గమనించగలరు..

# అభివృద్ధిని చూసి టీడీపీలో భారీ చేరికలు

## వైకాపా నుంచి ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ సమక్షంలో చేరిన 50 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు టిడిపిలోకి





ప్రజభూమిప్రతినిధి – నాయుడుపేటటౌన్

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సూళ్లూరుపేట నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై ఇతర పార్టీల నుండి భారీగా తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నారని శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. నాయుడుపేట పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, వైఎస్సార్సీపీకి చెందిన 50 మందికి పైగా కీలక నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రముఖులు నాయుడుపేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు మరియు ప్రస్తుత నాయకులు. పెళ్లకూరు మండలం రోషనూరు చెందిన మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు. నాయుడుపేట బీడీ కాలనీ మరియు ఎల్.ఏ. సాగరం గ్రామానికి చెందిన భారీ సంఖ్యలో యువత. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సుపరిపాలన, సంక్షేమ ఫలాలను చూసి ప్రజలు టీడీపీ వైపు నిలబడుతున్నారు. కార్యకర్తల కష్టాన్ని గుర్తించే పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం మాత్రమే. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తాం. నియోజకవర్గ అభివృద్ధిలో కొత్తగా చేరిన వారందరూ భాగస్వాములు కావాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, కందల కృష్ణారెడ్డి, దార్ల రాజేంద్ర, కట్ట వెంకటరమణారెడ్డి, తదితర టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# భూపట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం డిప్యూటీ ఎమ్మార్వో

## ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

చిట్టమూరు మండలం కొగిలి పంచాయతీ లోని సోమసముద్రం గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ కూటమి ప్రభుత్వ పరిపాలన భాగంలో శుక్రవారం నాడు డిప్యూటీ ఎమ్మార్వో నిరంజన్ ఆధ్వర్యంలో రైతులకు భూ పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమానికి× ముఖ్య అతిథులుగా మండల టిడిపి అధ్యక్షుడు గణపర్తి కిషోర్ నాయుడు పాల్గొన్నారు. నిరంజన్ మాట్లాడుతూ కొగిలి పంచాయతీలోని గ్రామాలకు మొత్తం కొత్తగా 27 పాసుపుస్తకాలు మంజూరు కాగా కొంతమంది రైతుల×అభ్యర్థన మేరకు కొన్ని పాస్ పుస్తకాలను సరి చేసుకొనుటకు నిర్ధారించి, మిగతా వాటిని పంపిణీ చేయడం జరిగింది. భూ పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి పాక్స్ చైర్మన్ కస్తూరయ్య,మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రషీద్, నీటి సంఘం అధ్యక్షులు గణపర్తి వెంకటసుబ్రహ్మణ్యం,బూత్ కన్వీనర్ ఈదురు మురళి మరియు మండల రెవిన్యూ సిబ్బంది, ఆర్ ఐ,వి ర్ ఓ,లు పాల్గున్నారు.

ప్రజాభూమి
జనరల్
శనివారం, జనవరి 03, 2026
12





# గుండ్లపల్లిలో పట్టాదారు పాసుబుక్కుల పంపిణీ

**కార్యక్రమంలో మంత్రి కేశవ్, ఎంపీ అంబిక, కలెక్టర్ ఓ.ఆనంద్**

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

బెలుగుప్ప మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో ఉన్న మంజునాథ కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో రీసర్వే పూర్తయిన గ్రామా ల యందు పట్టాదారు పాసుబుక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబి క లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనం ద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు అందించి రైతుల్లో కూటమి ప్రభుత్వం భరోసా నింపిందన్నారు. తాను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి కారణం ప్రజల ఆశీస్సులేనని, దానిని ఎప్పటికీ మర్చిపోనని పేర్కొన్నారు. రాష్ట్రానికి మంత్రి అయినా, ఈ నియోజకవర్గానికి తాను బిడ్డనేనని, జిల్లాకు ఒక కూలీగా పనిచేస్తానని ఉద్ఘాటించారు. తనకు ఎప్పుడూ అహంకారం రాకూడదని భగవంతుడిని కోరుకుంటానని, ఎందుకంటే అహంకారం పతనానికి మొదటి మెట్టు అని తాను నమ్ముతానని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో కేవలం 100 రోజుల్లోనే హంద్రీనీవా ప్రధాన కాలువను వెడల్పు చేశామని తెలిపారు. సుమారు 300 నుంచి 400 కిలోమీటర్ల మేర లైనింగ్ పనులు పూర్తి చేసి, 3,800 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఉన్న నాయకులు ఐదేళ్లలో కనీసం ఒక మీటర్ కాలువ కూడా తవ్వలేకపోయారని, వారు అసమర్థులని విమర్శించారు. ఉరవకొండ, రాయదుర్గం, కళ్యాణదుర్గం వంటి ప్రాంతాలకు నీటి సమస్య లేకుండా చేశామని చెప్పారు. పెనుగొండ మండలంలో సగం తవ్వి వదిలేసిన కాలువలను ఈ రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారు. కోనాపురం పైపులైన్ పనులకు సంబంధించి మనిషి నడిచేంత పరిమాణంలో ఉన్న (6 అడుగుల) పైపులను కిలోమీటరు మేర వేశామని, పంప్ హౌస్ మరియు ఎలక్ట్రికల్ లైన్ల పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం పట్టించుకోని బూదిగుమ్మ బ్రిడ్జి కోసం 100 కోట్ల రూపాయలు కేటాయించామని, నీటిలో పనులు చేయాల్సి ఉన్నందున ప్రత్యేక నిపుణులతో టెస్టింగ్ చేయిస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనుల వల్ల భూముల ధరలు పెరిగాయని, తద్వారా ప్రజల ఆస్తుల విలువ పెరిగిందని పేర్కొన్నారు. కేవలం డబ్బులు పంచడం కంటే, ప్రజల ఆస్తులకు విలువ పెరిగేలా చేసి సంపద సృష్టించడమే నిజమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా కూడా పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరగబోతుందన్నారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నియోజకవర్గంలోని గుండ్లపల్లిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి.. ఈ రోజు రైతులందరికీ కూడా దాదాపు 544 మంది రైతులకు వాళ్ళ పట్టాదారు పాసు పుస్తకాల్ని సగర్వంగా ఎవరి భూమి వారి పేరు మీద ఉందో, ఎవరైతే పట్టాదారులు ఉన్నారో వారికి రాజముద్రను వేయించి 'ఇది మీ హక్కు, ఈ భూమి మీదే' అని సర్వే చేసి మీకు ఇచ్చేటటువంటి కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభించడం జరుగుతోందన్నారు. ఈ రోజు అందరికీ ఆమోదయోగ్యమైనటువంటి మీ పట్టాదారు పాసు పుస్తకాన్ని ప్రభుత్వం చేత జారీ చేయబడి మీ అందరికీ కూడా సగర్వంగా 'ఇది మాది, మా భూమి, మా హక్కు, మా పేరుతో ఉంది' అనేటటువంటి ఒక ఆలోచనతో మీరు ముందుకు వెళ్ళాలి అనేటటువంటి ఒక సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకువచ్చారన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నా సరే, అన్ని రాష్ట్రాలతో పాటు ఆంధ్ర రాష్ట్రం కూడా అగ్రగామిగా ఉండాలనేటటువంటి ఆలోచనతో అటు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అదేవిధంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నడుస్తూ ఈ రోజు రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నటువంటి పరిస్థితి మనం చూస్తూ ఉన్నామన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా, దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ఇచ్చినటువంటి పెన్షన్ కార్యక్రమాన్ని ఎంతో బృహత్తరంగా చేపడుతూ ఇప్పటిదాకా దాదాపు 50 వేల కోట్ల రూపాయలను మన పెన్షన్ రూపంలో ప్రతి ఒక్క వృద్ధులకు గానీ, వికలాంగులకు గానీ ఇచ్చామంటే దాన్ని గర్వకారణంగా మనం చెప్పుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎందుకంటే ఏ రాష్ట్రంలో కూడా ఇప్పటికీ కనీసం 1200 రూపాయలు ఇచ్చేటటువంటి కార్యక్రమం లేదని, మనం 4,000 రూపాయల నుంచి 15,000 రూపాయల దాకా వివిధ రూపాల్లో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టామని, మన రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షేమ కార్యక్రమాలను గుర్తు పెట్టుకోవాల్సిందిగా కోరుతున్నామన్నారు. అదేవిధంగా ఈ రోజు ఉచితంగా మహిళలకి స్త్రీ శక్తి కింద వాళ్ళకి ఉచిత ప్రయాణం ఏర్పాటు చేసిన తర్వాత దాదాపు 1200 కోట్ల రూపాయలు ఈ రోజు మహిళలు ఉచితంగా ప్రయాణం చేసే కోసమే ప్రభుత్వం ఖర్చు పెట్టిందని, అదేవిధంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమం తీసుకోవాలి, ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి ఇచ్చేటటువంటి 15 వేల రూపాయల డబ్బుల గురించి, అదేవిధంగా మత్స్యకారులకు ఇచ్చే డబ్బుల గురించి కావచ్చు, మహిళలందరికీ కూడా దీపం-2 పథకం కింద ప్రతి ఒక్కరికి మూడు సిలిండర్లు ఇచ్చే కార్యక్రమం, తల్లికి వందనం కార్యక్రమం అమలు, రాష్ట్రంలో ఉన్నటువంటి యువత అందరికీ కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టడం, ఇలా అనేక రకాలుగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తోందని, దీనిని అందరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. వైజాగ్ లో మనందరికీ తెలుసు ఈ రోజు గూగుల్ యొక్క కంపెనీ తీసుకురాబోతున్నామంటే దాని ద్వారా ఈ రోజు దేశ చిత్రపటంలో ఆంధ్రప్రదేశ్ ని ఒక ప్రముఖ స్థానానికి తీసుకు వచ్చేటటువంటి ప్రయత్నం కూడా జరుగుతా ఉందన్నారు. అదేవిధంగా దేశంలో ఉన్నటువంటి ప్రముఖ స్కీమ్స్ ఏవైతే ఉన్నాయో అవన్నీ కూడా మొట్టమొదటిసారిగా మన జిల్లా నుంచి ప్రారంభించే కార్యక్రమాన్ని కూడా మంత్రి పయ్యావుల కేశవ్ తీసుకురాబోతున్నారని తెలియజేసుకుంటున్నానన్నారు. ఎందుకంటే ఏ పథకం వచ్చినా అనంతపురం జిల్లా ఖచ్చితంగా అందులో పేరు ఉండేటట్టుగా వారు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ 42 గ్రామాల్లో ఇప్పుడు రీ-సర్వే వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని, ఇప్పటికే పూర్తి అయిన గ్రామాల్లో 64 వేల పట్టాదారు పాసుపుస్తకాలు ప్రింట్ చేసుకొని, దానిలో కరెక్ట్ గా ఉంది అని తెలిసినవన్నీ కూడా రాబోయే ఎనిమిది రోజుల్లో అందరికీ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడైతే ఆయా మండలాల్లో రెండు మూడు గ్రామాల్లో రీ-సర్వే జరుగుతున్నాయో రైతులందరూ కూడా రెవెన్యూ సిబ్బందికి సహకారం అందించాలన్నారు. చాలా నిదానంగా సమయం తీసుకొని ప్రతి ఒక్కరికి నోటీసు ఇచ్చి, ఏదైతే అబ్జెక్షన్స్ ఉన్నాయో అవన్నీ తీసుకున్న తర్వాతే దాని మీద ఒక డెసిషన్ తీసుకొని రీ-సర్వే ముందుకు జరుపుతున్నామన్నారు. రెవెన్యూ సిబ్బందికి ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఏదైనా తప్పులు ఉన్నట్లయితే మీ ఆధ్వర్యంలోనే డెప్యూటీ తహసీల్దార్ ను పెట్టడం జరిగిందని, డిప్యూటీ తహసీల్దార్ ఒక ఆర్డర్ పాస్ చేసుకొని అక్కడికక్కడే ఉన్న విషయాలు తేల్చడం జరుగుతుందని, ఆ ప్రొసీజర్ కూడా రీ-సర్వేలోనే అమలు చేస్తున్నామన్నారు. దయచేసి అన్నీ వాడిన తర్వాత ఖచ్చితంగా మీ దగ్గర ఉన్న ల్యాండ్స్ అన్నీ కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా రీ-సర్వే పూర్తి చేయాలని కోరుతున్నామన్నారు. ఈరోజు ఈ ఒక్క గ్రామానికి సుమారుగా 550 పైన పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వడం జరిగిందని, ప్రతి ఒక్కరు కూడా ఆ బయోమెట్రిక్ అథెంటికేషన్ తో ఈ పట్టాదారు పాసుపుస్తకం తీసుకోవాలన్నారు. పట్టాదారు పాసుపుస్తకం అనేది ఖచ్చితంగా ఆ వ్యక్తికే హ్యాండోవర్ చేయాలి కాబట్టి దయచేసి అందరూ బయోమెట్రిక్స్ తో తీసుకోవాలని, దీనికి కూడా ఏదైనా ఇష్యూ ఉన్నట్లయితే పరిష్కారం చేయడానికి సిద్ధంగానే ఉన్నామన్నారు.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గతవారం నుంచి మనం రెవెన్యూ క్లినిక్ కూడా మొదలుపెట్టడం జరిగిందని, ఒకవేళ ఏదైనా అర్జీ వచ్చినట్లయితే పి.జి.ఆర్.ఎస్ పద్ధతిలో, అక్కడికక్కడే విషయం తెలుసుకొని ఆర్డర్ అక్కడికక్కడే పాస్ చేసినట్టు రెవెన్యూ క్లినిక్ కూడా రాబోయే కాలంలో జిల్లాలో నడుపుతామన్నారు.

అనంతరం పలువురు రైతులకు మంత్రి, ఎంపీ, జిల్లా కలెక్టర్ పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, తహసీల్దార్ అనిల్ కుమార్, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గురుబ్రహ్మ పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ముదిగుబ్బలో రెవెన్యూ వ్యవస్థ పనితీరుపై సంయుక్త కలెక్టర్ సమీక్ష

-రీ సర్వేతో రైతులకు స్పష్టమైన భూ హక్కులు
-జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్





ప్రజాభూమి, ముదిగుబ్బ

జిల్లాలో రెవెన్యూ శాఖ పనితీరును మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవో మహేష్ గురువారం ముదిగుబ్బ తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి రెవెన్యూ శాఖ కార్యకలాపాలను సమీక్షించారు. భూ సంబంధిత సేవలు రైతులకు వేగవంతంగా, పారదర్శకంగా అందేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రీ సర్వే పూర్తైన మర్తాడు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జాయింట్ కలెక్టర్, ఆర్డీవో పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ కుల్లాయి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను సంయుక్త కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. పాస్‌పుస్తకాలు అందుకున్న రైతులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామసభలో భూ రికార్డుల నవీకరణ, రీ సర్వే అమలు, మ్యుటేషన్, వారసత్వ దరఖాస్తులు, భూ ఫిర్యాదుల పరిష్కార పురోగతి వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. భూ వివాదాలకు ఆస్కారం లేకుండా ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. ఇటీవల కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదుల వివరాలను సంయుక్త కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ..."రీ సర్వే ద్వారా భూముల సరిహద్దులు, విస్తీర్ణాలపై స్పష్టత ఏర్పడుతుంది. రైతులకు ఖచ్చితమైన, నమ్మదగిన భూ రికార్డులు అందుతాయి. భవిష్యత్తులో వివాదాలకు అవకాశం లేకుండా రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నారాయణ స్వామి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర రెడ్డి, సర్వే సిబ్బంది, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సుబ్బరాయ సాగర్ కు సాగు నీరు అందించండి

ఆంధ్రప్రదేశ్ జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున

ప్రజాభూమి, పుట్లూరు



పుట్లూరు మండలం లోని సుబ్బ రాయ సాగర్ ప్రాజెక్టు సాగునీరు అందించాలిని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ గారిని కోరడం జరిగింది.శుక్రవారం అనంతపురం జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ శివనా రాయణశర్మ గారిని కలసి విన్నతిపత్రం ఇవ్వడం జరిగినదిఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిరుతల మల్లీకార్జున, మరియు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి. నారాయణ స్వామి లు మాట్లాడుతూ పుట్లూరు మండలంలో రైతులకు ప్రస్తుతం తీవ్రసాగునీటి కొరకతో ఇబ్బందులు పడుతున్నారని పుట్లూరు మండలంలోని పుట్లూరు, కోమటికుంట్ల, గరుగు చింత ప ల్లి గ్రామాలలోని చెరువులతో పాటు



య ల్లనూరు మ ండ ల ంలోని బొప్పేపల్లి చెరువులకు సుబ్బరాయ సాగర్ ప్రాజెక్టు ద్వారా తగినంత సాగు, త్రాగునీటిని విడుదల చేయకపోవడం వల్ల ఆయ కట్టు భూములుఎండిపోయి పంటలు దెబ్బ తినే పరిస్థితి నెలకొంది ఈ ప్రాంతంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు చేరక రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత రబీ ఖరీఫ్ సాగు కాలంలో తక్షణమే సుబ్బరాయ సాగర్ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసి సంబంధిత చెరువులు నింపి చివరి ఆయకట్టు వరకు సమానంగా సాగునీరు అందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము తద్వారా రైతులు పంటలను కాపాడుకొని జీవనాధారాన్ని కొనసాగించగలుగుతారు అందువల్ల పై విషయాన్ని గమనించి రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించి తక్షణమే తగిన ఆదేశాలు జారీ చేసి రైతులను ఆదుకోవాలని కోరగా స్పందించినటువంటి జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ తొందర్లోనే పుట్లూరు మండలానికి సుబ్బరాయ సాగర్ ప్రాజెక్టుకు సాగునీరు త్రాగునీరు అందించే విషయంలో చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి.టి రామాంజనేయులు గారు కార్యదర్శి నీలపాల రామకృష్ణ రైతు సంఘం పుట్లూరు మండలం అధ్యక్షుడు ఎన్ గోపాలకృష్ణ నాయకులు పూలరంగడు సంజీవ రాయుడు రామంజి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలతో అనర్థాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

చిన్న వయసులోని అమ్మాయిలకు వివాహాలు చేయడం వల్ల తీవ్ర అనర్థాలు చోటు చేసుకుంటాయని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఓరియంటల్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో లోక్ అదాలత్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెన్నోబులం మాట్లాడుతూ, చట్ట ప్రకారం బాల్యవివాహాలు చేయడం నిషేధమన్నారు. చిన్న వయసులోనే అమ్మాయిలకు వివాహాలు చేయడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఏ విషయంలోనైనా చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు. అనంతరం న్యాయవాదులు మురళి, జగదీష్ లు విద్యాహక్కు చట్టం, ఫోక్స, ప్రాథమిక హక్కులు, విధులు తదితర చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు మాళప్ప, చంద్రకాంత్, లోక్ అదాలత్ సిబ్బంది రాజా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వర దేవస్థానం ఈవోగా సుభాష్



ప్రజాభూమి, వేంపల్లె

గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న కే. సుభాష్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్ 1గా కమిషనర్ దేవదాయశాఖ విజయవాడ వారు ఉత్తర్వులు ఇచ్చినందున, సదరు ఉత్తర్వుల మేరకు కే. సుభాష్ శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గా సుభాష్ భాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన కార్యనిర్వాహణాధికారి హనుమంతరావు నంద్యాల జిల్లా గ్రూప్ దేవస్థానం లకు గ్రేడ్ 1 కార్యనిర్వహణ అధికారి గా ప్రమోషన్ పైన వెళ్లడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పివి.రమణ, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగులకు ఎస్‌బీఐ ఇన్సూరెన్స్ ఆసరా

-ప్రమాద బాధిత కుటుంబానికి రూ.కోటి చెక్కు పంపిణీ
– రీజినల్ మేనేజర్ డి. శశిధర్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వ ఉద్యోగులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఇన్సూరెన్స్ అండగా నిలుస్తోందని, కార్పొరేట్ శాలరీ ప్యాకేజ్ కింద ప్రమాదవశాత్తు మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలకు భారీ ఆర్థిక భద్రత కల్పిస్తున్నామని ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ డి. శశిధర్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బాధితురాలికి కోటి రూపాయల బీమా మొత్తాన్ని అందజేశారు. ఆయన మాట్లా డుతూ, సోమందేపల్లి మండలానికి చెందిన విద్యుత్ శాఖ లైన్‌మ్యాన్ బి. రామచంద్రారెడ్డి గత 2025 మార్చి 19న విధి నిర్వహణలో భాగంగా విద్యుదాఘాతానికి గురై మృతి చెంది నట్లు తెలి పా రు. మృతుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఖాతా కలిగి ఉండి, అదే ఖాతా ద్వారా జీతం పొం దుతూ కార్పొరేట్ శాలరీ ప్యాకేజ్‌కు అనుబంధంగా ఉన్న ప్రమాద బీమా పథకంలో భాగ స్వామిగా ఉన్నట్లు తెలిపారు. ఈ పథకం కింద మృతుడి కుటుంబానికి రూ.1 కోటి ప్రమాద బీమా మంజూరైనట్లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం హిందూపురం ఎస్‌బీఐ శాఖలో నిర్వ హించిన కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ డి. శశిధర్ కుమార్ ఆధ్వర్యంలో మృతుడి భార్య నారా య ణమ్మకు కోటి రూపాయల మెగా చెక్కును అందజేశారు. తన భర్త మృతి చెందిన తర్వాత ఆర్థి క ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ కుటుంబానికి బ్యాంక్ అధికారులు బీమా మొత్తాన్ని అంద జేయడం పట్ల నారాయణమ్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ రాంప్ర సాద్, స్థానిక బ్యాంక్ మేనేజర్ ఆర్. నాగేష్, విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగ న్న, ఏఈలు జబీవుల్లా, మహేష్, లక్ష్మీకాంత్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు నగరంలో బీజేపీకి బలమైన మద్దతు

గూడూరు నగర అధ్యక్షులు కే. దయాకర్ ఆధ్వర్యంలో భారీగా చేరికలు

ప్రజాభూమిప్రతినిధి -గూడూరు టౌన్



గూడూరు పట్టణంలోని నరసింహారావు పేట బీసీ కాలనీ నుంచి 30 మంది మహిళలు భారతీయ జనతా పార్టీలో చేరారు. గూడూరు నగర అధ్యక్షులు కే. దయాకర్ వారికి పార్టీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశ ప్రజలను ఆకర్షిస్తున్నాయని, ప్రతి ఇంటికి వాటిని చేరవేయడం పార్టీ కార్యకర్తల బాధ్యత అని తెలిపారు. నరేంద్ర మోడీ దేశ భద్రత, అభివృద్ధి, దౌత్యరంగాల్లో భారత్‌కు విశ్వ గుర్తింపు తెచ్చిన మహా నాయకుడని, 370 ఆర్టికల్ రద్దు, ఉగ్రవాదంపై కఠిన చర్యలు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు.అలాగే, మాజీ ప్రధాని భారతరత్న అటల్ బీహార్ వాజ్పేయి గారి సేవలను స్మరిస్తూ, ఆయన సంస్కార రాజకీయాలు, దేశభక్తి, దూరదృష్టి నేటి నాయకులకు ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, నూతనంగా చేరిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గూడూరులో బీజేపీ బలోపేతానికి ఇది మరో కీలక అడుగు అని నాయకులు అభిప్రాయపడ్డారు.



## ఎమ్మెల్యే కార్యాలయంలో "ప్రజాభూమి" కాలమానిని ఆవిష్కరణ

-హాజరైన వ్యక్తిగత కార్యదర్శులు, మాజీ మున్సిపల్ చైర్మన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రజాభూమి నూతన సంవత్సర కాలమానిని శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ, మాజీ మున్సిపల్ చైర్మన్ జేవీ అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాభూమి కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పాలకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రజాభూమి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సంస్థ మరింత అభివృద్ధి చెంది ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కీలకంగా వ్యవహరించాలని ఆకాంక్షించారు. అటు అధికారులను ఇటు పాలకులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసేది ఒక్క పత్రికలేనని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రమోహన్ యాదవ్, చిన్నారెడ్డి, వెంకటేష్, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

రీ-సర్వే అనంతరం రాజముద్రతో ముద్రితమైన

## కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ



ప్రజా భూమి ప్రతినిధి–పెదపాడు

పెదపాడు మండలం పాతముప్పర్రు గ్రామ పంచాయతీ వద్ద శుక్రవారం ఈదులగుంట గ్రామానికి సంబంధించిన రీ-సర్వే అనంతరం రాజముద్రతో ముద్రితమైన కొత్త 95 పట్టాదారు పాసు పుస్తకాలను జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ రీ-సర్వే అనంతరం రాజముద్రతో ముద్రితమైన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో మొదటివిడతగా 1256 పాసు పుస్తకాలు వచ్చాయని, ఈదులగుంట గ్రామానికి ఈ రోజు 95 పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులు భూహక్కులను మరింత భద్రపరిచే సమగ్రమైన సంస్కరణాత్మక తొలి అడుగని జిల్లా జాయింటు కలెక్టరు అభివర్ణించారు. రాజముద్ర పాసు పుస్తకాలు ద్వారా ప్రతి రైతు భూమి వివరాలు స్పష్టంగా తప్పుల్లేకుండా, భవిషత్తు తరాలకు కూడా విశ్వసనీయమైన శాశ్వత రికార్డులుగా అందుబాటులో ఉండేలా చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రీ -సర్వే ద్వారా గ్రామాలు వారీగా భూసర్వే, భూమి సరిహద్దులు పునఃస్థాపన, రికార్డులు సరిదిద్దడం పూర్తి చేసి, ఇప్పుడు అందిస్తున్న కొత్త పాసు పుస్తకాలు ప్రత్యక్ష వెబ్ల్యాండు డేటా ఆధారంగా తప్పుల్లేకుండా ముద్రించబడ్డాయన్నారు. ఈ రికార్డులు స్పష్టంగా ఉండడం వల్ల భూవివాదాలు తగ్గి, వారసత్వ బదిలీలు, మ్యూటేషన్లు, రిజిస్ట్రేషన్లు సులభంగా, పారదర్శకంగా జరగడానికి అవకాశాలు మెరుగు పడతాయని తెలిపారు. ప్రస్తుతం అందిస్తున్న కొత్త పాసు పుస్తకాలుపై రాష్ట్ర రాజముద్ర ముద్రించబడడం ద్వారా ఇవి ప్రభుత్వానికి అధికృత భూహక్కులు పత్రాలుగా మరింత ప్రామాణికత పొందాయని అన్నారు. ప్రతి పాసు పుస్తకంలో క్యూఆర్ కోడ్ కల్పించడం ద్వారా రైతు భూమి వివరాలు ఆన్లైన్లో తక్షణమే ధృవీకరించుకునే సౌకర్యం కల్పించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఏ.కృష్ణజ్యోతి, రీ- సర్వే డిప్యూటీ తహశీల్దారు వి.రామారావు, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, సన్న, చిన్నకారు రైతులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### “కోట” ఎంపిడిఓగా కృష్ణప్రసాద్ కు అదనపు బాధ్యతలు

జంగారెడ్డిగూడెం ఎంపిడిఓగా పని చేస్తున్న కృష్ణప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి–కామవరపుకోట

జంగారెడ్డిగూడెం ఎంపిడిఓగా పని చేస్తున్న కెఆర్ఎస్.కృష్ణప్రసాద్ పూర్తి అదనపు బాధ్యతలతో కామ వరపుకోట ఎంపిడిఓగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎంపిడిఓగా పని చేసిన బి.శ్రీనివాసులు గతనెల31వ తేదీన పదవీవిరమణ చేశారు. తనకు త్వరలోనే పదోన్నతి లభించనున్నదని తాను ఇక్కడ పనిచేసేది కొద్దికాలమేనని నూతన ఎంపిడిఓ కృష్ణప్రసాద్ తెలిపారు. ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన కృష్ణప్రసాదుకు కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం...



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పాలకొల్లు పట్టణ పరిధిలో గల జీవీఎస్వీఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత గుత్తుల నందినీ నీ జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మద్దాల గణేష్ మాట్లాడుతూ ఆ రోజుల్లో సమాజంలో మహిళా విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలో తొలి భారతీయ మహిళ ఉపాధ్యాయులుగా ఎదిగిన గొప్ప మహిళ సావిత్రిబాయి పూలే. ఈమె జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటున్నామనీ . ఈమె గొప్ప సంఘసంస్కర్త. హరిజన విద్యకు కృషి చేసిన జ్యోతిరావు పూలే యొక్క సతీమణి, ఆయన ఆదర్శంగా తీసుకుని మహిళలకు పురుషులతో సమానంగా విద్యా అవకాశాలు కల్పించడానికి కృషి చేశారని, మొట్టమొదటిగా స్త్రీల కోసం ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేశారని, ఈమె కృషి కేవలం స్త్రీ విద్యకే పరిమితం కాలేదు. అనారోగ్యంతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు సేవ చేసిన గొప్ప మహిళ. భయంకరమైన పేగు వ్యాధితో బాధపడుతున్న వారికి సేవ చేస్తూనే మరణించిందని. సావిత్రిబాయి పూలే జీవితం సమాజ సేవలో ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తుచేసే ఆదర్శమని విద్యార్థులు వివరించారు. అనంతరం జ్ఞాపికతో పాఠశాలలో పనిచేయుచున్న నందిని నీ సత్కరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు లు రాయపూడి భవానీ ప్రసాద్. పాలకొల్లు పట్టణ మహిళా అధ్యక్షురా లు నాగులకొండ మంగాదేవి. జిల్లా కార్మిక విభాగ అధ్యక్షులు శిడగం రవి శేఖర్. నియో జకవర్గ అధ్యక్షులు పొన్నమండ ముత్యాల రావు. ఉపాధ్యాయులు జి వెంకటేశ్వర్లు. మధుసూదన్ రెడ్డి. లీల కుమారి పాల్గొన్నారు

### ఉప్పలగుప్తంలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం మండలం టి.చల్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలో న్యూ 11 కెవి ఆర్డిఎస్ఎస్ ఫీడర్ వర్క్ జరుగుతుంది. ఉప్పలగుప్తం మండలంలోని టి.చల్లపల్లి, ఎస్.యానం, వాసాలతిప్ప, నక్కరామేశ్వరం, గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటలు వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని విద్యుత్ అంతరా యానికి వినియోగదారు లు సహకరించవలసిందిగా అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు పత్రిక ప్రకటనలో తెలిపారు.

## రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

కాజులూరు మండల పరిదిలో రీసర్వే పూరయిన గ్రామాల్లో రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈమేరకు శుక్రవారం ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జగన్నాధగిరి, పెనుమళ్ల, ఆండ్రంగి గ్రామాల్లో నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మండల టి. డి. పి అధ్యక్షులు చవ్వకుల నారాయణ మూర్తి, జగన్నాధగిరి ఎంపిటిసి కొప్పన లక్ష్మి,, కూటమి నాయకులు యాళ్ల సత్తిబాబు, నల్లా వసంత హరిణి, కొటికలపూడి లక్ష్మి నారాయణ, పెనుమల్ల డిసి అధ్యక్షులు పేపకాయల బాబ్జి, వనుం వీరబ్రహ్మం, రెడ్డి శేషారావు హాజరుకాగా కాజులూరు తహసీల్దార్ ఠాగూర్ ఆధ్వర్యంలో ఈ పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, శ్రీనివాస్ వేగేశ్వరరావు , విఆర్వోలు ఎం.ఈశ్వరరావు,బి.పట్టాభి, ఆయా గ్రామాల రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శనివారం రాజమండ్రికి ఏపీ మహిళా కమిషన్ చైర్పర్సన్



ప్రజాభూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ జనవరి 3వ తేదీ (శనివారం) న తూర్పు గోదావరి జిల్లాకు పర్యటించనున్నట్లు అధికారులు తెలిపారు. పర్యటన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ఉదయం 8.30 గంటలకు గుంటూరు జిల్లా తాడేపల్లి నుంచి రోడ్డుమార్గం ద్వారా బయలుదేరి ఉదయం 11 గంటలకు రాజమండ్రి చేరుకుంటారు. రాజమండ్రి లోని ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ సెమినార్ హాల్లో “మహిళా విద్యావేత్తల సాధికారత – వృత్తి వ్యక్తిగత సమతుల్యత అంశంపై నిర్వహించనున్న ఒకరోజు జాతీయ సింపోజియం కార్యక్రమంలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు రాజమండ్రి లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు చేరుకుని, అక్కడ పాత్రికేయుల సమావేశంలో పాల్గొంటారు. అక్కడ నుంచి మ.1.30 గంటలకు బయలుదేరి కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామానికి మ. 2.30 గంటలకు అక్కడకు చేరుకుంటారు. కార్యక్రమాలు ముగించుకుని మధ్యాహ్నం 3.10 గంటలకు తాడేపల్లి కి తిరుగు ప్రయాణం అవుతారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం అర్బన్‌లో

## రూ.20కే కేజీ గోధుమపిండి పంపిణీ ప్రారంభం

### జేసి వై మేఘా స్వరూప్



ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్ )ద్వారా లబ్ధిదారులకు పోషకాహార భద్రతను మరింత బలోపేతం చేయడం, ఆహార వైవిధ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా రాజమహేంద్రవరం అర్బన్ ప్రాంతంలో జనవరి 2026 మాసం నుంచి ప్రతి రైస్ కార్డుకు 1 కేజీ గోధుమపిండి ప్యాకెట్‌ను కేవలం రూ.20 కే పంపిణీ చేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ కలెక్టర్ (పౌర సరఫరాలు) వై. మేఘా స్వరూప్ తెలిపారు. శుక్రవారం 23వ వార్డు పరిధిలోని చందా సత్రం సచివాలయం వద్ద ఉన్న ఎఫ్‌పీ షాప్ నెం. 0481013 లో నిర్వహించిన గోధుమపిండి పంపిణీ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పాల్గొని, వినియోగదారు కొనుగోలు చేసిన గోధుమ పిండి అందచేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో చౌక ధరల దుకాణం ద్వారా నిత్యవసర సరుకులు కొనుగోలు చేసే వినియోగదారులకు గోధుమ పిండి పథకంలో భాగంగా రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలోని అన్ని చౌక ధరల దుకాణాల ద్వారా గోధుమపిండి పంపిణీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి గాను రాజమహేంద్రవరం అర్బన్ ప్రాంతంలోని 105 చౌక ధరల దుకాణాల పరిధిలో ఉన్న 83,482 రైస్ కార్డుదారులకు మొత్తం 62.400 మెట్రిక్ టన్నుల గోధుమపిండి కేటాయించబడినట్లు ఆయన తెలిపారు. ఈ నెల నుంచి సంబంధిత రైస్ కార్డుదారు లందరూ ప్రస్తుతం అందజేస్తున్న రేషన్ సరుకులతో పాటు రూ.20 చెల్లించి 1 కేజీ గోధుమపిండి ప్యాకెట్‌ను పొందవలసిందిగా తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వి. పార్వతి, రాజమహేంద్రవరం అర్బన్ తహసీల్దార్ పాపారావు , రేషన్ షాప్ డీలర్ రాగోలు సూరిబాబు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆనందరావు క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి–అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం 03-01-2026 శనివారం ఉదయం 10 గంటల నుండి 1 గంటల వరకు హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఎమ్మెల్యే ఆనందరావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు, ప్రజలు సద్వినియోగం చేసుకోండి..! అర్జీలు సమర్పించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొబైల్ నెంబర్ మరియు ఆధార్ కార్డు జిరాక్స్ తో హాజరుకావాలని కోరుచున్నారు.

### అగ్నిబాధిత ఆదివాసీ కుటుంబానికి జె.కె.సి చైర్మెన్ జమాల్ ఖాన్ ఇంటి నిర్మాణ సామాగ్రి వితరణ.




ప్రజా భూమి ప్రతినిధి–చింతూరు

చింతూరు మండలంలోని పెదశీతనపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో కొండపల్లి గ్రామానికి చెందిన వంజం బద్రయ్య అనే ఆదివాసీ గిరిజనుడి ఇల్లు గత శుక్రవారం నాడు ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురై కాలిపోయింది. కుటుంబ సభ్యులు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్ళగా ప్రమాదం సంభవించటంతో ఇంట్లే ఉన్న విలువైన సామాన్లతో పాటుగా అన్ని వస్తువులు కాలిబూడిదైనాయి. కట్టు బట్టలతో వంజం బద్రయ్య కుటుంబం రోడ్డుప పడింది. గ్రామ పెద్దలు ఈ విషయాన్ని జెకేసి ట్రస్ట్ చైర్మెన్ మహ్మద్ జమాల్ ఖాన్ కు తెలియచేసినారు. సంఘటన జరిగి రోజు ఘటనా జరిగిన బాధిత కుటుంబాన్ని ఆయన సందర్శించి 50 కేజీల బియ్యం రగ్గులు అందజేసి ఇంటి నిర్మాణానికి కావలసిన సామాగ్రి ఇనుప పైపులు సిమెంట్ రేకులు స్థంబాలు అందజేస్తానని ధైర్యం చెప్పి హామి మేరకు శుక్రవారం నాడు బాధితులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో మర్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సాల్మన్ రాజు. యండి రియాజ్. బొక్కిలి రాంబాబు. పొడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఏపీ బర్ధన్ వర్ధంతి వేడుకలు




ప్రజా భూమి ప్రతినిధి–కుకునూరు

నిస్వార్థ కమ్యూనిస్టు సిపిఐ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి ఏబీ బర్ధన్ 10వ వర్ధంతి వేడుకలను సిపిఐ కుక్కునూరు మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు ఈ సందర్భంగా కుక్కునూరు సిపిఐ మండల కార్యదర్శి కొన్నే లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన పోరాటాలే పార్టీలో తిరుగులేని నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసి కార్మిక చట్టాలు రూపకల్పన చేయడంలో బర్ధన్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు ఆయన పోరాటాల ఉద్యమాల సూర్తేని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని బర్ధన్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు ఐతా సురేష్ బాబు కూరాకుల బాబురావు ఎస్ నాగేష్ రమేష్ ఒంగ మారయ్య తదితరులు పాల్గొన్నారు.

### దెందులూరులో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టరు.




ప్రజాభూమి ప్రతినిధి–దెందులూరు

రీ-సర్వే ప్రాజెక్ట్‌లో భాగముగా దెందులూరు మండలము, గుడిగుంట గ్రామ శివారు జోగన్నపాలెం గ్రామ సచివాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకముల పంపిణి చేశారు. సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాజముద్ర, క్యూ ఆర్ కోడ్ ముద్రించిన పట్టాదార్ పాస్ బుక్స్ ను రైతులకు అందించడం జరుగుతుందన్నారు. గుడిగుంట గ్రామములోని భూమి గల రైతులకు రెవెన్యూ డివిజినల్ అధికారి, ఏలూరు మరియు గ్రామ సర్పంచ్ వారి చేతుల మీదుగా కొత్త పట్టాదారు పాస్ పుస్తకములు అందజేశారు. అక్కడకు వచ్చిన రైతులను వారి సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమములో డిప్యూటీ తహశీల్దార్ ఎ.శ్రీనివాసరావు, రి-సర్వే డిప్యూటీ తహశీల్దార్, ఆర్.రవిచంద్ర, ఆర్ఐ వి.ఎస్ ఆదిత్య, జోగన్నపాలెం సర్పంచ్ పి.రాజేశ్వరి, కో-అపరేటివ్ బ్యాంకు చైర్మన్ పి.మధు, గ్రామ సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొనియున్నారు.

### డిఎస్పి కె ప్రసాద్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సమస్య గురించి అవగాహన



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం డిఎస్పి టి ఎస్ ఆర్ కె ప్రసాద్ విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అమలాపురం హైస్కూల్ సెంటర్ నుంచి గోకులసెంటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి షాపుల యజమానులకు అమలాపురం పట్టణంలో ఉన్న ట్రాఫిక్ సమస్య గురించి వివరిస్తూ ట్రాఫిక్కు అంతరాయం కలిగించే ఆక్రమణలను తొలగించవలసిందిగా , షాపు యజమానులు వాలంటరీగా ఆక్రమణలను తీసివేసి అంతరాయం లేని ట్రాఫిక్కు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది అలా చేయని యెడల ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడమైనది. దీనిలో అమలాపురం పట్టణ సీఐ పీ వీరబాబు, ఎస్ఐలు జోషి ,ఏసుబాబు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 14

శనివారం 3, జనవరి 2026

## నైపుణ్యం పోర్టల్‌తో జీవనోపాధి మెరుగుదల

### నిరుద్యోగ యువత, తక్కువ వేతన ఉద్యోగులకు రిజ్యూమ్ బిల్డింగ్ అవకాశం

వి.జి.డి. మురళి



ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

నిరుద్యోగ యువతతో పాటు వివిధ సంస్థల్లో సరైన నైపుణ్య ధ్రువపత్రాలు లేక తక్కువ వేతనాల తో పనిచేస్తున్న ఉద్యోగుల జీవనోపాధి మెరుగుదల లక్ష్యంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్య పోర్టల్‌లో రిజ్యూమ్ బిల్డింగ్ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివ ృద్ధి అధికారి వి.జి.డి. మురళి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా అభ్యర్థులు తమ వ ృత్తి అనుభవం, నైపుణ్యాలు, శిక్షణ వివరాలను నైపుణ్యం పోర్టల్‌లో నమోదు చేసుకోవడం ద్వారా ఉద్యోగావకాశాలు మరియు మెరుగైన వేతనాలకు అనుగుణంగా ప్రామాణిక రిజ్యూమ్‌ను సిద్ధం చేసుకునే అవకాశం కలుగుతుందని ఆయన తెలిపారు.పనిచేస్తున్నప్పటికీ తగిన నైపుణ్య ధ్రువపత్రాలు లేక తక్కువ వేతనాలు పొందుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, అప్‌స్కిల్లింగ్, స్కిల్ సర్టిఫికేషన్, ఉద్యోగ మేళా లు మరియు ప్లేస్‌మెంట్ డ్రైవ్స్ ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని పేర్కొన్నారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా రూపొందిన రిజ్యూమ్‌లు కంపెనీలకు సులభంగా అందుబాటులో ఉండటంతో ఉద్యోగ నియామక ప్రక్రియ వేగవంతమవుతుందని, తద్వారా అభ్యర్థుల ఆదాయం మరియు జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని జిల్లా నైపుణ్యాభివ ృద్ధి అధికారి తెలిపారు

## ఎపికి కాంగ్రెస్ శ్రేణులు సోనియా గాంధి, ఖర్గే రాహుల్ రాక.

-సిడబ్ల్యుసి మెంబర్ గిదుగు రుద్ర రాజు

ప్రజా భూమి ప్రతినిధి-అమలాపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కేంద్ర ప్రభుత్వం మోడి నాయ కత్వంలో ఉపాధి హామీ పథకం పేరు మార్పు చేయ డాన్ని నిరశిస్తు కాంగ్రెస్ పార్టీ ఈ నెల 5 వ తేదీనుండి దేశవ్యాప్తంగా ఆందోళన చేపడు తుందని అందులో భాగంగా ఫిబ్ర వరి 2వ తేదీన ఎపి రాష్ట్రానికి సోనియా గాంధి, మల్లికార్జున ఖర్గే రాహుల్ గాంధీ విచ్చేస్తారని సి డబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్ర రాజు తెలిపారు. అమలాపురం లో శుక్రవారం విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధి పథకాన్ని 2006 ఫిబ్రవరి 2 వతేదీన చట్టం చేయబడి మన రాష్ట్రం లో అనంతపురం జిల్లా శింగన మండలంలో బండ్లపల్లె లో అప్పటి ముఖ్యమంత్రి వై యస్ రాజ శేఖర్ రెడ్డి నాయ కత్వం లో రఘువీరా రెడ్డి మంత్రిగా ఉండగా సోనియా గాంధి మన్మోహన్ సింగ్ లాంఛనంగా ప్రారంభించాన్నారు. ఏ రాష్ట్రంలో ప్రారంభించారో అదే రాష్ట్రంలో నిరసన ప్రారంభించాలని పార్టీ నిర?యించిందన్నారు. రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి నాయకత్వంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిరచవహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి కాంగ్రెస్ పార్టీ అదికార ప్రతినిధి జంగా గౌతమ్ ఎ ఐ సి సి సభ్యుడు యార్లగడ్డ రవీంద్ర పిసిసి వైస్ ప్రశిడెంట్ కొత్తూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అంధ విభిన్న ప్రతిభావంతులకు జిల్లా స్థాయి ఆటల పోటీలు..



ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

ఈ నెల 4తేది న ప్రపంచ బ్రెయిలీ డే సందర్భంగా 217వ లూయిస్ బ్రెయిలీ జన్మ దిన వేడుకలు పురస్కరించుకొని అంధ విభిన్న ప్రతిభావంతులకు జిల్లా స్థాయి ఆటల పోటీలు శుక్రవారం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్ ఎన్ ఎఫ్సీఎల్ రోడ్, కాకినాడ నందు ఉదయం 10 గంటల నుండి నిర్వహింస్తున్నట్లు ప్రభుత్వ అధికారులు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కర్రి పద్మ శ్రీ, ట్రైనీ కలెక్టర్ మనీషా స్పెషల్ బ్రాంచ్ అడిషనల్ ఎస్.పి సత్యనారాయణ, కాకినాడ మునిసిపల్ కమీషనర్ సత్యనారాయణ, జిల్లా ఖజానా శాఖాధికారి గణేష్, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఏవీ శ్రీనివాస్, ఈగల్ టీం, వివిధ అంధ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు, సుమారు 150 మంది అంధ విద్యార్థిని విద్యార్థులు, సుమారు 50 మంది అంధ ఉద్యోగులు కాకినాడ, తూర్పు గోదావరి మరియు డా.బి.ఆర్. అంబెడ్కర్ కోనసీమ జిల్లాల నుండి పాల్గొనడం జరిగింది.రన్నింగ్ 100, 50 మీటర్స్, తగ్గ అఫ్ వార్, చెస్, క్రికెట్, గెలుపొందిన వారికి జనవరి 4 తేది న లూయీ బ్రెయిలీ జన్మదినోత్సవ కార్యక్రమంలో బహుమతులు గౌరవ అతిథులచే అందజేయడం జరుగుతుంది.

## ఎమ్మెల్యే ఆనందరావు కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కూనవరం నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

నూతన సంవత్సరం సందర్భంగా అమలాపురం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ని కూనవరం సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి సత్యనారాయణ దంపతులు మరియు మాజీ సర్పంచ్ పందు వెంకటేశ్వర రావు కూటమి నాయకులు ఆకుల బుజ్జి , ,ఆకుల సత్యనారాయణమూర్తి ,సాక రాంబాబు ,రాజా తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నియోజక వర్గంలోని అనేక మంది కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, అభిమానులు మరియు ప్రజలు ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నూతన సంవత్సరం ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతి తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత కృషి చేస్తానని తెలిపారు.

## రహదారి భద్రతపై అవగాహన సదస్సు





ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ జనవరి 1 తేది నుండి 31 జనవరి 2026 వరకు ఈ సంవత్సరం రహదారి మాసోత్సవములు శిక్షణతో భద్రత 'మరియు సాంకేతికత ద్వారా పరివర్తన అనే లక్ష్యములో నిర్వహించాలని నిర్ణయించడం జరిగినది. ఇందులో భాగంగా శుక్రవారం ఉప రవాణా అధికారి వారి కార్యలయం కాకినాడ నందు రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో డ్రైవర్లు మరియు పిలియన్ రైడర్ ఇద్దరూ హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలి అని , అలాగే మద్యం సేవించి వాహనం నడపరాదు అని , అతిగా జరుగుతున్న ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించడం మరియు రోడ్ల గుర్తులు గుర్తించడం వంటి వాటిపై అవగాహన సదస్సు నిర్వహించినారు . రోడ్డు ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించడానికి మరియు ప్రాణాలు కాపాడడానికి , అన్నిటికీ సురక్షితమైన రోడ్డు వాతావరణాన్ని సృష్టించడానికి ఈ చొరవ ఒక ముఖ్యమైన దశగా పనిచేస్తుంది అని , క్యాష్ లెస్ ట్రీట్మెంట్ మరియు హిట్ అండ్ రన్ కేసుల పై అవగాహన కలిగి ఉండాలని కాకినాడ మోటారు వెహికిల్ ఇన్స్పెక్టరు డి శ్రీకాంత్ బాబు సూచించారు.ఈ కార్యక్రమములో , కాకినాడ మోటారు వెహికిల్ ఇన్స్పెక్టరు యం హరినాథ్ రెడ్డి , డి శ్రీకాంత్ బాబు , యన్ సబితా మరియు అసిస్టెంట్ మోటారు వెహికిల్ ఇన్స్పెక్టరు ఎస్ గౌరి శంకర్ , డి . బాబీ ఎక్స్ లారీ ఓనర్ డెవర్స్ అసోసియేషన్ తూర్పు గోదావరి జిల్లా , డ్రైవింగ్ స్కూల్స్ సిబ్బంది హాజరయ్యారు.

## శివలింగం ధ్వంసం హేయమైన చర్య.

### మాజీ ఎంపి భరత్ రామ్



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

ద్రాక్షారామంలో శివలింగాన్ని ధ్వంసం చేసిన ఘటన హేయమైన చర్య అని రాజమండ్రి మాజి ఎం పి మార్గాని భారత్ రామ్ ఖండించారు.ఈమేరకు శుక్రవారం ద్రాక్షారామ గ్రామంలో ఉన్న పంచారామక్షేత్రాలలో ఒకటైన శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయ కపిలేశ్వర ఘట్టంలో చోటుచేసుకున్న శివలింగ ధ్వంసం ఘటనపై స్పందిస్తూ, వైఎస్ఆర్సిపి మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ , రామచంద్రపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ తో కలిసి ఆలయానికి చేరుకొని ముందుగా భీమేశ్వర స్వామిని దర్శించుకుని, అనంతరం మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వేల సంవత్సరాల చరిత్ర, హిందువుల విశ్వాసం, ఆత్మగౌరవంతో ముడిపడి ఉన్న కపిలేశ్వర స్వామి శివలింగాన్ని ధ్వంసం చేయడం అత్యంత ఘోరమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. కనీసం ఒక చిన్న పురాతన ఇటుకను కదిలిస్తేనే ఆర్కియాలజీ శాఖ పెద్ద నేరంగా పరిగణించే పరిస్థితిలో, వేల సంవత్సరాల చరిత్ర కలిగిన శివలింగం ధ్వంసం అయినా ఆర్కియాలజీ శాఖ ఏమాత్రం స్పందించకపోవడం దారుణమని ప్రశ్నించారు.శివలింగం ధ్వంసం జరిగిన తరువాత, ఆగమశాస్త్ర నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించి, సాయంత్రంలో గానే మరో శివలింగాన్ని తెచ్చి, పగుళ్లను సిమెంటుతో కప్పి యథావిధిగా పూజలు కొనసాగిస్తున్నామని చెప్పడం అనేది హిందువుల నమ్మకాలను అవమాన పరచడమేనని మండిపడ్డారు. ఇది నిజాన్ని దాచిపెట్టే ప్రయత్నం తప్ప మరొకటి కాదని ఘాటుగా వ్యాఖ్యానించారు.ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. ఎండోమెంట్స్ శాఖ మంత్రి స్వయంగా ఘటన స్థలానికి వచ్చి, జరిగిన విషయాలను పరిశీలించి, ఈ ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని భారత్ రామ్ కోరారు. ఈ ఘటనతో హిందువుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఈసందర్భంగా స్పష్టం చేశారు.

## రాజముద్రలతో రైతుల హక్కుల పరిరక్షణ

- రైతాంగ సమస్యలకు సంపూర్ణ సహకారం అందిస్తాం
- మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలు రూరల్ మండలం సురాపురంలో 166 మంది రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి కందుల దుర్గేష్, ఏపీఎస్ఎస్ డీసీ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు లినిడదవోలు నియోజకవర్గంలో రీసర్వే చేసి 13,477 పట్టాదారు పాస్ పుస్తకాలు క్రమపద్ధతిలో రైతులకు అందించే బాధ్యత తమదని హామీపాస్ బుక్ లు రాని రైతులు ఆందోళన చెందవద్దని, రీసర్వే అనంతరం అందిరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తామని భరోసా



ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి వారి హక్కులను పరిరక్షించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికే దక్కుతుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శుక్రవారం నిడదవోలు రూరల్ మండలం సురాపురంలో మంత్రి కందుల దుర్గేష్, ఏపీఎస్ఎస్ డీసీ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు లు 166 మంది రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందరరేగా కొత్త పట్టదారు పాస్ పుస్తకాన్ని వేదికపై నిలబడి రైతాంగానికి చూపించారు.కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి (జనవరి 2 నుండి) వారం రోజుల పాటు నిర్వహించనున్నామన్నారు. అందులో భాగంగా నిడదవోలు మండలంలో 6900కు పైగా, ఉండ్రాజవరం మండలంలో 3వేల పైచిలుకు, పెరవలి మండలంలో 2000కు పైగా మొత్తంగా నిడదవోలు నియోజకవర్గం వ్యాప్తంగా రీసర్వే చేసి 13,477 పట్టాదారు పాస్ పుస్తకాలు క్రమపద్ధతిలో రైతులకు అందిస్తామన్నారు. ప్రజల మధ్య ఉండి రెవెన్యూ సమస్యలతో పాటు ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, స్వామిత్వ, గ్రామసభలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ వల్ల రైతన్నలకు తమ భూములపై పూర్తి హక్కులు వస్తాయన్నారు. పాస్ బుక్ లో పొలానికి సంబంధించిన సర్వే నంబర్లు, సరిహద్దులు, విస్తీర్ణం సరిగా ఉన్నాయో లేదో రైతులు గమనించాలని సూచించారు. ఎవరికైనా తమ పాస్ పుస్తకంలో హెచ్చు తగ్గులు, లోపాలేమైనా ఉంటే సత్వరమే అధికారులతో చర్చించి సమస్య పరిష్కరించుకోవాలన్నారు. అధికారులు సైతం త్వరితగతిన పరిష్కారం చూపించాలని ఈ సందరరేగా మంత్రి దుర్గేష్ ఆదేశించారు. అలా జరగని పక్షంలో రైతులకు అండగా నిలబడి న్యాయం చేసేందుకు తాముంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. మన నాన్న, తాతలు సంపాదించిన ఆస్తిపై ఎవరి ఫోటోలు ఉంటే ఎలా అని అది మన కర్మ అని మండిపడ్డారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో అధికారికంగా ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తోందన్నారు. తద్వారా ప్రభుత్వ అనుమతికి నిదర్శనంగా పాస్ పుస్తకాలు ఉండనున్నాయన్నారు. సంబంధిత భూమిలో ఏదైనా కార్యక్రమం చేసుకోవాలన్నా, అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టాలన్నా, లోన్ పొందాలనుకున్నా పట్టాదారు పాస్ పుస్తకం అనేది రైతుకు తప్పనిసరి అన్నారు. ఇదొక రాజపత్రం అని పేర్కొన్నారు.

తాత నుండి వారసత్వపు ఆస్తిగా తన చిన్నాన్నకు, తనకు జంగారెడ్డి గూడెంలో భూమి వచ్చిందన్నారు. అందులో తన వాటాగా 5 ఎకరాల పొలం వచ్చిందన్నారు. తమ చిన్నాన్నకు ఆన్ లైన్ లో వివరాలు అన్ని పరిష్కరించబడి సంబంధిత బుక్ కూడా వచ్చిందన్నారు. తన పొలానికి వచ్చే సరికి వారసత్వంగా వచ్చిన ఆస్తితో పాటు భూమి, అన్ని రకాల అర్హతలు ఉన్నప్పటికీ ఆన్ లైన్ అవ్వడం లేదని వివరించారు. సాంకేతిక కారణాలు చూపించి అవ్వడం లేదన్నారు. టెక్నికల్ అంశాలు సరిదిద్ది రీసర్వే చేశాకనే పట్టాదారు పాస్ పుస్తకం ఇస్తామని గత రెండేళ్లుగా అధికారులు చెబుతున్నారని మంత్రి దుర్గేష్ రెవెన్యూ సమస్యలను ఉదహరించారు. ఇలాంటి అంశాలను సరిదిద్దాల్సిన అవసరముందని అధికారులకు చెప్పారు. ఇలాంటి సమస్యలను క్రమబద్ధీకరించడానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. దీంతో పాటు స్వామిత్వ అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ కంఠంలోని ఇళ్లు, భూములు అన్యాక్రాంతం ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 22ఏ క్రింద రిజిస్టర్ అయిన భూములు క్రయవిక్రయాలు జరగకుండా ఇబ్బందులు తలెత్తున్న నేపథ్యంలో దీనిపై సీఎం చంద్రబాబునాయుడు కేబినెట్ లో 22ఏ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే సంబంధిత సమస్యను పరిష్కరించి న్యాయబద్ధంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారన్నారు. ఇప్పటికే ఈ అంశంపై మంత్రి నాదెండ్ల మనోహర్ ఏలూరులో సమావేశం నిర్వహించి ఒకే రోజులో వందలాది సమస్యలకు పరిష్కారం చూపారని గుర్తుచేశారు.రాష్ట్రంలో అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అదుతేంగా నిర్వహిస్తున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. బ్రిటీష్ కాలం నాటి రెవెన్యూ రికార్డులు, తదనంతరం వచ్చిన ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు తదితర కారణాల వల్ల రెవెన్యూలో సమస్యలు పేరుకుపోయి ఇబ్బందులు తలెత్తాయన్నారు. నేటికీ భూములకు సంబంధించిన సమస్యలు కొనసాగుతున్న నేపథ్యంలో వీటన్నింటికి చెక్ పెట్టి సమస్యలు పరిష్కరించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ నేపథ్యంలోనే రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. రైతులకు న్యాయబద్ధంగా వచ్చిన పొలాలు వారికి దఖలు పరిచేలా పూర్తిస్థాయిలో కృషి చేయాలని ప్రతి కేబినెట్ లో సీఎం చంద్రబాబునాయుడు తమకు సూచించినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు.

పంటికింద రాయిలా, కంటికింద నలుసులా రెవెన్యూ సమస్యలు వస్తున్నాయని వాటన్నింటికి త్వరితగతిన పరిష్కారం చూపిస్తామన్నారు. రైతులు ఏ రకమైన ప్రలోభాలకు లోనవ్వద్దని మంత్రి దుర్గేష్ సూచించారు. నియోజకవర్గంలో దాదాపు 95 శాతం చిన్నకారు రైతులే ఉన్నారని, వీరికున్న కమతాలు తక్కువేనని ఈ క్రమంలో కచ్చితత్వంతో కూడిన పత్రాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే తనతో పాటు బూరుగుపల్లి శేషారావు రైతులకు అండదండలుగా ఉంటామని హామీ ఇచ్చారు. సురాపురం గ్రామంలో ఇంకా ఎవరికైనా పాస్ పుస్తకాలు రాకపోతే ఆందోళన చెందవద్దని, అందరికీ అందించే ఏర్పాటు చేస్తామని భరోసానిచ్చారు. న్యాయబద్ధంగానే ముందుకు వెళ్ళి సమస్యల పరిష్కారానికి చొరవ చూపించాలని ఈ క్రమంలో మంత్రిగా తన ఒత్తిడి ఎవరిపై ఉండదని సంపూర? సహకారం అందిస్తానని అధికారులకు చెప్పారు. రైతాంగాన్ని కాపాడాల్సిన బ ృహత్తర బాధ్యత అందరిపై ఉందని మంత్రి దుర్గేష్ అన్నారు.

2025 కన్నా 2026న ప్రజా ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చే ప్రజల సంఖ్య భారీగా పెరిగిందన్నారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా కూడా సూపర్ సిక్స్ కార్యక్రమాలు విజయవంతం కావడం, ప్రజల్లో సంత ృప్త స్థాయి పెరగడమే ఇందుకు కారణమన్నారు. ఈ సందరరేగా సూపర్ సిక్స్ పథకాల అమలు తీరును, లబ్ధిదారులకు అందుతున్న లబ్ధిని మంత్రి దుర్గేష్ వివరించారు.ఈ సందరరేగా నేరుగా లబ్ధిదారుల అభిప్రాయాన్ని సభాముఖంగా అడిగారు. అందుకు లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి వెళ్లిందని, చిల్లిగవ్వ కూడా మిగల్చేదని మంత్రి దుర్గేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినప్పటికీ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీశక్తి, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదితర సాహసోపేత పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వానికి ఎన్ని కష్టాలున్నా సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, సహచర మంత్రులు అందరం కలిసి రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలతో పోలిస్తే నిడదవోలు నియోజకవర్గానికి అత్యధికంగా రూ.28 కోట్ల నిధులు గ్రామీణ రహదారులకు కేటాయించడం గర్వించే విషయమన్నారు. ఇందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అధికారంలోకి వచ్చిన వెంటనే తొలుత రూ.11 కోట్లు, ఎంపీ ల్యాడ్స్ నుండి రూ.1 కోటి, పల్లె పండుగ 2లో రూ.7 కోట్లు తెచ్చామన్నారు. ప్రస్తుతం రూ.28 కోట్లతో అంచనా తయారు చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల సమస్య లేకుండా లింక్ రోడ్ల నిర్మాణాలు సైతం చేపడుతామన్నారు. గత ప్రభుత్వం గ్రామీణ రోడ్లను,ఆర్ అండ్ బీ రోడ్లను, జెడ్పీ రోడ్లను పట్టించుకోకపోగా గుప్పెడు మట్టి కూడా వేయలేదని విమర్శించారు. వారికి రోడ్ల విషయంలో విమర్శించే అర్హతే లేదన్నారు. రూ.27 కోట్లతో ప్రత్యేకంగా ఆర్ అండ్ బీ రోడ్లు వేయించేందుకు చర్యలు చేపట్టామన్నారు. అందులో భాగంగా చివటం-ఉసులుమర్రు,కానూరు-ఉసులుమర్రు, డి ముప్పవరం - కానూరు వెళ్లే రహదారులను నిర్మిస్తున్నామన్నారు. ప్రతిపాదనలు పెట్టండి ఆర్థికశాఖతో మాట్లాడి నిధులు తెచ్చే బాధ్యత తనదని అధికారులకు చెప్పానన్నారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ అలసత్వం వల్ల అధ్వాన్నస్థితికి చేరిన డి ముప్పవరం నుండి పెరవలి రోడ్డుకు బాగుచేయించే బాధ్యత తనదన్నారు. అదే విధంగా రూ.30 కోట్లతో నియోజకవర్గంలో రహదారులు బాగు చేయిస్తామన్నారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతానన్నారు. ఇటీవల రుడా నుండి రూ.86 లక్షలు తీసుకువచ్చి నిడదవోలు పట్టణాభివృద్ధికి చర్యలు చేపట్టామన్నారు. దాదాపు రూ.400 కోట్లతో నిడదవోలు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, స్థానిక సర్పంచ్, ఎమ్మార్వో, ఎండీవో, కూటమి నాయకులు, నియోజకవర్గ మండలాల అధ్యక్షులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.